కొమ్ము శ్రీనివాస్ 9666 023180, 8096 660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం






సంపుటి :03, సంచిక :22 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం మే 05, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## భారత్-పాకిస్థాన్

### - ఎయిర్ చీఫ్ మార్షల్‌తో ప్రధాని భేటీ

# ఉద్రిక్తతలు..



**న్యూఢిల్లీ,04(తెలుగు - వెలుగు):** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ సైనికాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్‌తో ప్రధాని భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే శనివారం భారత నౌకాదళాధిపతి, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానితో సమావేశమయ్యారు. ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కూడా రెండుసార్లు సమావేశమైంది. తొలి భేటీలో భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు సింధూ జలాల పంపిణీని నిలిపివేయాలని, ఉగ్రదాడికి ప్రతిగా ధీటైన జవాబు చెప్పాలని నిర్ణయించారు. రెండో భేటీలో ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ప్రకటించారు. దాడి చేయాల్సిన లక్ష్యాలు, దాడి సమయం త్రివిధ దళాలే నిర్ణయిస్తాయని తెలిపారు. గత శుక్రవారం యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత వాయుసేన పాకిస్థాన్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫెల్ యుద్ధ విమానాలు, ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఏఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.

# పాకిస్థాన్‌కు నీళ్ల బంద్ అమలు

### - బగ్లీహార్, కిషన్‌గంగా డ్యాం జలాల కుదింపు



**న్యూఢిల్లీ,04(తెలుగు - వెలుగు):** పాకిస్థాన్‌కు నదీ జలాల పంపిణీ నిలిపివేత విషయంలో భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పహల్గాం ఉగ్ర దాడుల తరువాత భారతదేశం సింధు జలాల ఒప్పందం రద్దు చేసుకుంది. ఇందులో భాగంగా ఇప్పుడు బగ్లీహార్ డ్యాంలోకి నీటి మట్టాన్ని తగ్గించింది. చినాబ్ నదీపై ఈ ఆనకట్ట నెలకొని ఉంది. తరువాతి క్రమంలో జీలం నదిపై ఉండే కిషన్‌గంగా డ్యామ్ వద్ద కూడా నీటి మట్టాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటారని అధికారులు ఆదివారం తెలిపారు. బగ్లీహార్ డ్యాం వెంబడి ఉన్న జల విద్యుత్ ప్రాజెక్టులకు నీటి సరఫరా నియంత్రణ అంతా భారత్ చేతిలోనే ఉంటు ంది. ఈ డ్యాం , దీనితో పాటు కిషన్‌గంగా డ్యామ్ హక్కులపై చిరకాలంగా భారత్ పాకిస్థాన్ మధ్య వివాదం రగులుతోంది. గతంలో దీనికి సంబం ధించి పాకిస్థాన్ ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వాన్ని కోరిం ది. ఇక కిషన్ గంగా డ్యామ్ విషయంలో కూడా చట్టపరమైన చిక్కులు తలెత్తాయి. నీలం నది, దీని ఉపనది జీలం ప్రవాహాలపై ఈ డ్యామ్ ప్రభావం చూపు తుంది. చట్టపరమైన , దౌత్యపరమైన స్రూటిని అవసరం అని అంతర్జాతీయ సంస్థలకు పాకిస్థాన్ విజ్ఞప్తి చేసింది.

---

## పార్టీ తప్పిదాలకు

# నాది బాధ్యత

- 1984లో సిక్కులపై దాడుల ఉదంతం
- కాంగ్రెస్ ఎంపి రాహుల్ వెల్లడి
- ఇప్పుడు సిక్కు సమాజంతో సయోధ్య



**న్యూఢిల్లీ,04(తెలుగు - వెలుగు):** గతంలో వివిధ దశల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన చారిత్రక తప్పిదాలతో తనకు సంబంధం లేదని పార్టీ నేత , ఎంపి రాహుల్ గాంధీ చెప్పారు. తప్పులు దొర్లాయి. తాను ఇవి జరిగినప్పుడు ఏ హోదాలోనూ పార్టీలో లేనని, అయితే పార్టీ నేతగా ఇప్పుడు ఈ తప్పిదాలకు తాను బాధ్యత తీసుకుంటానని ఆయన చెప్పారు. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం సిక్కులపై జరిగిన దాడుల గురించి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. అప్పటి ఉదంతం తరువాత కాంగ్రెస్ పార్టీకి సిక్కు సమాజానికి మధ్య సంబంధాలు బెడిసికొట్టాయి. జరిగింది తప్పేనని రాహుల్ దాదాపుగా చెంపలేసుకున్నంత పనిచేశారు. గత నెల చివరిలో అమెరికాలోని బ్రౌన్ యూనివర్శిటీ సంబంధిత వాట్సన్ విభాగం ఆధ్వర్యంలో

వివరాలు 2లో



## ప్రభుత్వాన్ని విద్యార్థులు వేడుకొనే దుస్థితి వచ్చింది: హరీశ్‌రావు

**హైదరాబాద్,04(తెలుగు - వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వ వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ. 800 కోట్ల మేర రీయింబర్స్‌మెట్ బకాయిలు ఉందన్నారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకొనే దుస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో

## మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత

# పనులకు శ్రీకారం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ,04(తెలుగు - వెలుగు):** రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నీటి సామర్థ్యం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని ఆయన వెల్లడించారు. జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారుకోదాడ నియోజకవర్గ కేంద్రంలోనీ స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ క్యాంప్ కార్యాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులతో నేడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్, నీటిపారుదల శాఖా సి.ఇ రమేశ్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్,

వివరాలు 2లో

---



### తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

# కన్నుమూత

**హైదరాబాద్,04(తెలుగు - వెలుగు):** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రియదర్శిని కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. విశాఖపట్నంకు చెందిన గిరిజా ప్రియదర్శిని.. 1995లో

వివరాలు 2లో

## మావోయిస్టులతో మాటల్లేవ్..

# మాట్లాడుకోవడాల్లేవ్

### - బండి సంజయ్



**కరీంనగర్,04(తెలుగు - వెలుగు):** మనుషులను నిర్దాక్షిణ్యంగా చంపే మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా లోని కొత్తపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులతో మాటల్లేవు మాట్లాడుకోవడాలు లేవన్నారు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టు కున్నోళ్లతో చర్చలు ఉండవన్నారు.

వివరాలు 2లో

## ఆర్టీసి కార్మికులతో చర్చలకు

# సిద్ధం: మంత్రి పొన్నం



**హైదరాబాద్,04(తెలుగు - వెలుగు):** ఆర్టీసి కార్మకులు సమ్మెకు పిలుపు నివ్వడంతో వారితో తెలంగాణ ప్రభుత్వం చర్చలకు సిద్ధమైంది. ఈ క్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యంపైనే ఆర్టీసీ నడుస్తోందన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసి కార్మికులు సహకరించాలని కోరారు. 5, 6 తేదీల్లో ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని మంత్రి తెలిపారు. పదేళ్లుగా ఆర్టీసి నిర్వీర్యమైందని.. ఆర్టీసి ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుందన్నారు. ఇలాంటి సమయం లో ఇబ్బందికర పరిస్థితులు తేవొద్దని మంత్రి పొన్నం అర్టీసి

వివరాలు 2లో

## ప్రభుత్వాన్ని విద్యార్థులు వేడుకొనే దుస్థితి వచ్చింది: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

సకాలంలో పరీక్షలు నిర్వహించకపోతే.. పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సిఎం, ఇతర మంత్రులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసి కార్మికులతో చర్చలకు సిద్ధం: మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులను కోరారు.కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. విశాఖ న్యాయస్థానంలో ఏడు సంవత్సరాలు ప్రాక్టీస్ చేశారు. 2008లో జిల్లా అడిషనల్ జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం ఫ్యామిలీ కోర్టులో మూడేళ్లు, విజయనగరం మొదటి అదనపు జడ్జిగా, నంద్యాలలో అదనపు జిల్లా జడ్జిగా పని చేశారు.2017లో ఒంగోలు జిల్లా కోర్టు చీఫ్‌గా పదోన్నతి పొందారు. ఆదిలాబాద్ జిల్లా కోర్టు చీఫ్ జడ్జిగా పని చేసిన ఆమె ఆ తర్వాత కరీంనగర్ జిల్లా కోర్టు చీఫ్ జడ్జిగా, రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగా పని చేశారు. ఆ తర్వాత రాష్ట్ర హై కోర్టు జడ్జిగా నియమితులయ్యారు. గిరిజా ప్రియదర్శిని మృతిపట్ల తోటి జడ్జిలు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి వాతావరణం నెలకొల్పాలి: సీతక్క



**హైదరాబాద్,04(తెలుగు - వెలుగు):** భద్రతాదళాల దాడులతో కర్రెగుట్టల్లోని ఆదివాసీలు బయటకు రావడం లేదని మంత్రి సీతక్క తెలిపారు. ఆపరేషన్ కగార్ పై సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అడవుల్లోకి వెళ్లొద్దని చెప్పడంతో ఆదివాసీలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి వాతావరణం నెలకొల్పాలని సూచించారు. మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక రాజకీయ సమస్యగా పరిగణించాలని సీతక్క పేర్కొన్నారు.

## 16న అమెరికాకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,04(తెలుగు - వెలుగు):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎమ్మెల్సీ కవిత %-% అనిల్ దంపతులు ఈ నెల 16వ తేదీన అమెరికాకు బయలుదేరనున్నారు. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. అయితే, ఈ విదేశీ పర్యటనకు ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతిస్తూ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.



## పార్టీ తప్పిదాలకు నాది బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

సిక్కుసోదరులతో ఆయన ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం సంబంధిత ఇష్టాగోష్టి వీడియో యూట్యూబ్‌లో విడుదల అయింది.పార్టీకి ఘన చరిత్ర ఉంది అయితే జరిగిన తప్పులకు ఇప్పుడు బాధ్యత వహించడం కూడా తనకు సంతోషం కల్గిస్తోందని వివరించారు. కేవలం సారీ చెప్పడం కాదు, ఇకపై ఇటువంటివి జరగకుండా చూడ టం తన కర్తవ్యం అన్నారు. ఇప్పుడు సిక్కు సామా జిక వర్గంతో కాంగ్రెస్ సయోధ్యకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? అని సిక్కు సోదరుడు ఒక్కరు రాహుల్‌ను ఈ సందర్భంగా నిలదీశారు.పార్టీకి సంబంధించి 1984 ఘటనలు మాయని మచ్చలే అని అంగీకరిస్తున్నారా? అని కూడా ప్రశ్నించారు. దీనికి రాహుల్ అవునని వినయంగా బదులిచ్చారు. తలపాగాల విషయం, సిక్కుల ఇతర సమస్యల గురించి కూడా చర్చాగోష్టిలో ప్రస్తావన వచ్చింది. సిక్కులు కానీ ఇతర మతస్థులు కానీ తమ మతాచారాల పాటింపు విషయంలో ఎటువంటి భయాలు పెట్టుకోకుండా ఉండాలి.ఈ విధంగా చేయాల్సిన గురుతర బాధ్యత అధికార యంత్రాంగం , శాసించే పాలక పక్షంపై ఉంటుందని రాహుల్ స్పష్టం చేశారు. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధించిన విషయం. తనకు సంబంధించి తమ పార్టీ ద్వారా అనూహ్య పరిస్థితుల్లో జరిగిన తప్పిదాలపై బాధ్యత తీసుకోవడం, ఇక ముందు ఇటువంటివి జరగకుండా చూడటం అని రాహుల్ బదులిచ్చారు. తాను పలుసార్లు సిక్కుల పవిత్ర మత స్థలి అమృత్‌సర్ స్వర్ణ దేవాలయానికి వెళ్లానని, అక్కడి పెద్దల ఆశీస్సులు తీసుకున్నానని వారితో ఇప్పుడు తనకు పార్టీకి సాదర సహోదర బంధం ఉందని వెల్లడించారు.

## మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్ధ్యం తగ్గి పోయిందన్నారు.ఆరు దశాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారుఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు.కునేరు నుండి పాలేరు రిజర్వాయర్ కు వరద కాలువ ద్వారా పది టి.యం.సి ల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తద్వరా పాలేరు వద్ద ఎత్తిపోతల పధకం నిర్మించి కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.**కళ్యాణాలక్ష్మి/షాధి ముబారక్ చెక్కుల పంపిణీ...**కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు విధిగా భాగస్వామ్యం కావాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.తన జీవితాన్ని ప్రజా జీవితానికి అంకితం చేసి నిబద్ధత, నిజాయితీతో పారదర్శకంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడుతున్నానని ఆయన అన్నారు.హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ/షాధి ముబారక్ పథకంలో భాగంగా రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల చెక్ లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూమహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.మహిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు వీలుగా ఇక్కడ ఐ.టి.ఐ తో పాటు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను నెలకొల్పినట్లు ఆయన వివరించారు.

## మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్ : బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

మావోయి స్టులను నిషేధించిందే కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్ అన్నారు. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులన్నారు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదన్నారు. **కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం..** దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమన్నారు. దీనిపై కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది.. బీసీల జనాభాను తగ్గించి చూపారన్నారు.**కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు..**తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోందన్నారు. దొడ్డి దారిన అసత్యపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రూ.4000 పింఛన్ వెంటనే అమలు చేయాలన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందించాలన్నారు. రైతు భరోసా రూ.15వేలకు పెంచాలి. హామీల అమలు కోసం బీజేపీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు.**పాస్ పోర్టు లేని విదేశీయులను పంపిస్తున్నాం..** పాస్ పోర్టు లేని రోహింగ్యాలను గుర్తించి వెనక్కి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. పాకిస్తానీలు వారి దేశం వెళ్లేందుకు సమయం ఇచ్చామన్నారు.**కాళేశ్వరంపై నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు..** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తప్పిదాలు జరిగాయని నివేదిక వచ్చినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. పరస్పరం సహకారం అందించుకోవడం వారికి అలవాటు. ప్రజల పక్షాన పోరాడేది ఒక్క బీజేపీ మాత్రమేనని బండి సంజయ్ అన్నారు.

## భారత్ పై దాడి చేయాలంటే... వంద సార్లు ఆలోచించేలా చర్యలుండాలి : అసదుద్దీన్

**హైదరాబాద్,04(తెలుగు - వెలుగు):**భారత్‌పై దాడి చేయాలంటే వంద సార్లు ఆలోచించేలా పాకిస్థాన్‌పై చర్యలుండాలని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. బీహార్ పర్యటనలో ఉన్న అసదుద్దీన్ ఆదివారం ఈస్ట్ చంపారన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన అసదుద్దీన్ ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చినందుకు పాక్ పై భారత్ దీటుగా సమాధానం ఇవ్వాలని, ఈ విషయంలో ప్రధాని మోడీ గట్టి చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉగ్రదాడిపై పాక్ సిగ్గులేకుండా ఆధారాలు అడుగుతోందని, గతంలో వైమానిక దళ స్థావరంపై దాడి చేసినప్పుడు ఆధారాలు చూపిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. పాకిస్థాన్ తన దేశం నుంచి ఉగ్రవాదులు వచ్చి భారత ప్రజలను చంపుతారని ఎప్పటికీ అంగీకరించదని, భారత్ ను శాంతియుతంగా జీవించనివ్వదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పహల్గాం ఉగ్రదాడి విషయంలో



రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు.ఉగ్రదాడిలో తన భర్త ప్రాణాలు కోల్పోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ భార్య హిమాన్షి హిందూ-ముస్లిం విషాన్ని వ్యాప్తి చేసేవారికి చక్కని సందేశం ఇచ్చారని తెలిపారు. ఆమె తన భర్తను కోల్పోయానని, కాని ముస్లింలు, కాశ్మీరీలపై హింసను కోరుకోవడం లేదని చెప్పిందని అన్నారు. ఆమె మాటలు భారత ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. దేశాన్ని ఐక్యంగా ఉంచడం కోసం ద్వేషాన్ని కాదు, ప్రేమ, శాంతిని పెంపొందించాలని సూచించారు. భారత్ లో విషాన్ని వ్యాప్తి చేస్తున్న వారు పాకిస్థాన్ ముఖాల్లో చిరునవ్వులు తెస్తున్నారని గుర్తుంచుకోవాలని, ఆ క్రూరమైన వ్యక్తుల ముఖాల్లో చిరునవ్వులు తుడిచేయాలని తాను కోరుకుంటున్నట్లు ఓవైసీ అన్నారు.

## కాలనాగులా కాటేస్తున్న కాంగ్రెస్ : వై సతీష్ రెడ్డి

**హైదరాబాద్,04(తెలుగు - వెలుగు):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి తెలంగాణ రెయిజింగ్ అంటూ పబ్లిసిటీ చేసుకుంటూ రాష్ట్రాన్ని మాత్రం తిరోగమన దిశలో తీసుకెళ్తున్నారు అని రెడ్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగమే దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్యుత్ వినియోగం ఏటా 10 నుంచి 20 శాతం పెరుగుతూ పోతుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో అలాగే పెరుగుతూ పోయింది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. విద్యుత్ వినియోగం నానాటికి తగ్గుతూ పోతోంది. 2024తో పోలిసతే 2025లో భారీగా విద్యుత్ వినియోగం తగ్గింది. 2024 మే 1న 10,879 మెగావాట్ల వినియోగం జరిగితే 2025 మే 1 న 9,811 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. అంటే 1068 మెగావాట్లు తగ్గింది అని సతీష్ రెడ్డి పేర్కొన్నారు.ఇక గతేడాది మే 2 న 10,218 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగితే ఈ ఏడాది అది 9877 మెగావాట్లకు పడిపోయింది. అంటే 341 మెగావాట్లు తగ్గిం. గతేడాది మే 3న 9,290 మెగవాట్ల విద్యుత్ వినియోగించగా.. ఈ సారి అది 8510 మెగవాట్లకు పడిపోయింది. అంటే 780 మెగావాట్లు తగ్గింది. ఇలా రోజు రోజుకు విద్యుత్ వినియోగం తగ్గుతూ పోతోంది. కాంగ్రెస్ విధానాలతో కొత్త పరిశ్రమలు రావడం లేదు. కాంగ్రెస్ కమీషన్ల కక్కుర్తితో ఉన్న కంపెనీలు కూడా మనుగడ సాగించే పరిస్థితి లేకుండా పోయింది. కరెంటు కోతలు మొదలయ్యాయి. నిర్మాణ రంగం పూర్తిగా కుప్పకూలిపోయింది. హైడ్రా దెబ్బకు రియల్ ఎస్టేట్‌తో సహా నిర్మాణ రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయింది. కొత్త ప్రాజెక్టులు మొదలు పెట్టాలంటే రియల్టర్లు వాటిని కొనాలంటే ప్రజలు బయపడే పరిస్థితి తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుసంక్షేమ పథకాలను బందుపెట్టి.. వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసింది. దీంతో మళ్లీ పొలాలు బీడుబారుతున్నాయి సతీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓ వైపు కాంగ్రెస్ నాయకులేమో తెలంగాణ రెయిజింగ్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు మాత్రం తెలంగాణ ఫాలింగ్ అని.. తెలంగాణ కుప్పకూలుతోందని స్పష్టం చేస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రాష్ట్రాన్ని ఇలా తిరోగమన దిశలోకి తీసుకెళుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతూ.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ.. ప్రతీదానికి బీఆర్ఎస్ ను బూచిగా చూపిస్తూ ప్రజల దృష్టి మరల్చేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. కానీ కాంగ్రెస్ తప్పులు లెక్కలతో సహా కనిపిస్తున్నాయి. తెలంగాణ తిరోగమనంలోకి వెళ్లిపోతోందని.. మళ్లీ సమైక్య రాష్ట్రంలో చూసిన చిమ్మచీకటి రోజులు రావడానికి ఎన్నో రోజులు పట్టేలా లేదనేది కూడా అర్థమవుతోంది. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు.. కాంగ్రెస్ అంటేనే కన్నీళ్లు.. కాంగ్రెస్ అంటేనే కష్టాలు అనేది మరోసారి రుజువు అవుతోంది. వీటన్నింటికి ప్రజలు తప్పకుండా సమాధానం చెబుతారు. కాలనాగులా తెలంగాణను కాటేస్తున్నా కాంగ్రెస్ తలమీద కొట్టి పాతాళంలో పాతిపెట్టే రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయని సతీష్ రెడ్డి ధ్వజమెత్తారు.





# నేడు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 4 తెలుగు వెలుగు** :ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశము హాలు లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రేపటి నుండి జరిగే రెవిన్యూ సదస్సు లు కార్యక్రమాలు ఉండడంతో ఈ నెల 5 న జరగాల్సిన ప్రజావాణిని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, కలెక్టరేట్ కార్యాలయానికి ప్రజలు ఎవ్వరు కూడా రాకూడదని కలెక్టర్ కోరారు.

# గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్ పల్లీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ నూతన గృహప్రవేశ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆదివారం పాల్గొన్నారు. మేకల రమేష్ ఆహ్వానం మేరకు పాల్గొని శ్రీ సత్యనారాయణ స్వామి వారి దివ్య దర్శనమును గావించి రమేష్ ని అభినందించారు. సత్యనారాయణ స్వామి వ్రతం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసినందుకు రాజేశ్వరరావుని సన్మానించి రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు.





సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాలలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు మల్లేష్, కృష్ణ, రాజు, గ్రామస్తులు.



# చిన్నమంద చర్చిలో మొక్కుబడి చెల్లించిన ఎమ్మెల్యే




**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** సహజంగా నేను హిందువుని అయినప్పటికీ క్రీస్తు మతం పట్ల కూడా పూర్తి అవగాహన ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం రామచంద్రపురం నియోజకవర్గం కె గంగవరం చిన్న మంద చర్చిలో ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధించడంతో బిక్కవోలు మండలం కాపవరంకు చెందిన కొండేపూడి రవి మొక్కుకున్న మొక్కుబడి ఎమ్మెల్యే నల్లమిల్లి చెల్లించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మూలారెడ్డి వారసునిగా ఆయన తీరులోనే వ్యవహరిస్తూ ప్రతి కార్యకర్తకు అండగా ఉండటమే కాకుండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలను సంరక్షించుకోవడమే ధ్యేయంగా ముందుకు సాగుతానని ప్రభువు సాక్షిగా మరొక్కసారి తెలియజేసుకుంటున్నానని ఎమ్మెల్యే నల్లమిల్లిఅన్నారు.కొండేపూడి రవి, పాస్టర్ సలాది జాకర్య, చిన్న మంద సంఘ సభ్యులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తి దేవదాన రెడ్డి తదితరులు ఉన్నారు.

# కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సామూహిక ఉపనయనాలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కామాక్షి బ్రాహ్మణ సంఘం నిజాంపేట్ ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ సెవెన్ హిల్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సామూహిక ఉపనయనాలను నిర్వహించారు. ఆయా ప్రాంతాలకు చెందిన 9 మంది ఓటుకులకు శాస్త్రవేత్తంగా వేద పండితులు దుర్గా చరణ్ ఉపనయన సంస్కార క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మారేపల్లి భువనేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రముఖ కవి , రచయిత పుట్టమురాజు రామచంద్ర మూర్తి మాట్లాడుతూ హిందూ ధర్మనికి నానాటికి ఎంతో గౌరవం సమాజంలో పెంపొందుతోందన్నారు. సంస్కృతి, ధర్మాన్ని పరిరక్షించడంలో అందరూ సమైక్యంగా ముందుకు తాగాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గరినెపూడి రాధాకృష్ణ మూర్తి ,ప్రముఖ సినీ నటులు సుబ్బరాయ్ శర్మ ,రామా వివేకానంద, డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఘంటసాల సంగీత సాధనాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి గీతాల ఆలపన ఆహుతలను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సుధాకర్ ,నరసింహారావు ,శ్రీనివాస్ , కరుణాకర్, మాణిక్యాలరావు ,శంకర్ ,రామారావు లక్ష్మీనారాయణ ,వెంకటరమణి, కళ్యాణి, పార్వతి, బాల పరమేశ్వరి, పద్మావతి, కళ్యాణి, జయశ్రీ,అనిత, ఛాయాదేవి, గౌరీ, పి ఆర్ కె మూర్తి, కులకర్ణి, రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# వేచరేణిలో దళిత యువకుడిపై దాడిచేసిన ఆర్ఎస్ఎస్ బిజెపి నేతలను తక్షణమే అరెస్ట్ చేయాలి

- కేవీపీస్ దళిత ప్రజా సంఘాల డిమాండ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 4 తెలుగు వెలుగు** :సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన ఊపిరి అజయ్ కుమార్ అనే దళిత యువకుడి పై ఆర్ఎస్ఎస్ బిజెపి వి హెచ్ పి భజరంగ్ దళ్ దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సెంట్రల్ లైబ్రెరీ ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్,కే వి పి స్ అంబేద్కర్ సంఘాల నాయకులు మాట్లాడుతూసభ్య సమాజం తలదించుకునేలా దళిత యువకుడిని విపరీతంగా కర్రలతో కొడుతూ నగ్నంగా ఊరేగిస్తూ తాళ్లతో కాళ్లు చేతులు కట్టేసి గుడి గోడకు నిలబెట్టి విపరీతంగా దాడి చేసిన మతోన్మాదులను తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆ దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు హత్యానేరం క్రింద కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు ఉత్తర భారత దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై మూక దాడులు జరిగినట్లే తెలంగాణా లో కూడా జరుగుచున్నాయని చెప్పారు.సభ్య సమాజం తలదించుకునేలా మతం పేరుతో భారత్ మాతాకీ జై అంటావా లేదా అని దళితుల మీద దాడి చేయడం అమానుషమని చెప్పారు మతిస్థిమితం లేని దళిత యువకుడు గుడిని కాలుతో తన్నాడని ఆరోపిస్తున్న మతోన్మాదులు ఆతనిపై పోలీసులకు పిర్యాదు చేయవచ్చు కానీ చటాన్ని చేతుల్లోకి తీసుకొని దాడి చేయడం దారుణమని చెప్పారు. ఒకపక్క ఆర్ఎస్ఎస్ చీప్ ఒకే కులం ఒకే మతం ఒకే గుడ్ అని స్థాయిలో ప్రచారం చేస్తూన్న కింది స్థాయిలో ఉన్న బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ పరిషత్ నాయకులు ఈ రకంగా దాడి చేయడం దుర్మార్గమని హెచ్చరించారు.తక్షణమే ఆ దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సి ఐ టీ యూ కే వి పి స్ అంబేత్కర్ సంఘాల నాయకులు బార్లా నర్సింలు,శివరాజు రత్నం, జాన్ ,ఆనంద్ ,యాదయ్య బందయ్య శ్రీనివాస్ దశరథ్ యాదయ్య అనంతయ్య యాదయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పనులను పరిశీలించిన శంకర్పల్లి మండలం కురుమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్



**తెలుగు వెలుగు మే 4:** శంకర్పల్లి మండలం పరిధిలోని కొండకల్ గ్రామంలో నూతనంగా బీరప్ప ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఆదివారం ఆలయ నిర్మాణం కొరకు సంఘం ఆధ్వర్యంలో స్లాబు వేయడం జరిగింది. ఆలయ నిర్మాణ పనులను మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటేష్ పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి కంటి ఆస్పత్రిలో అత్యాధునిక వైద్యం







**తెలుగు – వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి) :** అత్యాధునిక కంటి వైద్య టెక్నాలజీ సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ప్రముఖ నేత్ర వైద్యులు తేతలి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక నారాయణరెడ్డి కంటి ఆసుపత్రి అధినేత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కంటిలో మసకబారిన లెన్స్ తీసివేసి ఆ స్థానంలో కృత్రిమ లెన్స్ అమర్చే శస్త్ర చికిత్సను కెటారాక్ట్ సర్జరీ అంటారని అమెరికాలో ప్రథమంగా ఉన్న ఆర్గోస్ ఆప్టికల్ బయోమీటర్ ద్వారా కెటారాక్ట్ శస్త్ర చికిత్సతో అవసరమైన లెన్స్ పవర్ ఖచ్చితంగా లెక్కించవచ్చని ఆయన చెప్పారు. ఆర్గోస్ బయోమీటర్ అత్యాధునిక స్వెప్ట్ సోర్స్ ఓక్ట్ టెక్నాలజీని ఉపయోగిస్తుందని అన్నారు. ఈ మెషీన్ సౌకర్యం ఇప్పటివరకు ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో మాత్రమే ఉందని ఇటువంటి అధునాతన సౌకర్యాన్ని నారాయణరెడ్డి కంటి ఆస్పత్రిలో కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని డాక్టర్ వెంకటరామిరెడ్డి వివరించారు.

# ఆర్యవైశ్య సంఘం మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మాశెట్టి ప్రభాకర్ గుప్తా గారి ఆధ్వర్యంలో వాసవి మాత పూజ

- గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్







**పటాన్చెరువు:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు ఆర్ సి పురం అమీన్పూర్ బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి యొక్క గోశాల వద్ద రామకృష్ణ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రభాకర్ గుప్త మరియు రామకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గోపూజ గరుకు స్థంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం గోవులకు మేత సరఫరా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. ఈరోజు బీరంగూడ శివాలయం గోశాల వద్ద ఆర్యవైశ్య సంఘం రామకృష్ణ నగర్ అధ్యక్షులు దూదిపర్తి నాగమల్లేశ్వరరావువైశ్య సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో గోవు పూజ కార్యక్రమం గొప్పగా జరిపించడం జరిగింది. గో పూజ గరుకు స్తంభం ప్రతిష్ట కార్యక్రమానికిలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ఘనంగా గోమాత పూజ చేసి గురుక స్తంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం గోపూజ చేయడం జరిగింది. ప్రభాకర్ గారిని బెరీ రామచంద్ర యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ముఖ్య విషయం ప్రభాకర్ గుప్తా గారు గోశాలకు డీసీఎం నిండుగారూ.15000 పశుగ్రాసం పచ్చి గడ్డి గోవులకు మేతగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కె నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు మరియు ప్రభాకర్ గుప్తా గారు బేరీ రామచంద్ర యాదవ్ గారికి ఆహ్వానం పలుకుతూ స్వాగతం చెప్పి పూజలో పాల్గొన్నందుకు రామ్ చందర్ గారికి బృందంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. గోమాత పూజ గరుక స్తంభం ప్రతిష్టసందర్భాన్ని%ంష్ట్ర% పురస్కరించుకొని బేరీరామచందర్ యాదవ్ మాట్లాడుతూ మన పెద్దలు తాతల కాలంలో మనుషుల కంటే ఆవులే ఎక్కువగా ఉండేవి నాగలి దున్నటానికి ఎద్దులు పాడి పంటలతో పల్లేలు గ్రామీణ ప్రాంత ప్రజలు జీవనాధారం చేసుకొని బ్రతికే వారు. ట్రాక్టర్లు మరియు మిషనరీస్ వచ్చిన తర్వాత గోవులకు దుక్కి దున్నే ఎద్దులకు నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది దేవాలయాల వద్ద గోశాలలు ఉండడం తప్ప పాడి పరిశ్రమగా జెర్సీ ఆవులు జెర్సీ గేదెలను పెంచడం జరుగుతుంది. కావున భేరి రామచంద్ర యాదవ్ గారు గోశాలలో అయినా గోవులను పెంచాలని మన హిందూ ధర్మం ప్రకారం గోపూజ చేయడం ఎంతో ఆనందకరమైన విషయం ఈరోజు ప్రభాకర్ గుప్తా గారు మరియు కాలనీ అధ్యక్షులు తీసుకున్న నిర్ణయానికి అభినందించారు. గృహప్రవేశాలకు తప్ప గోవులు పెంచడం ఇష్టపడడం లేదు. ఇకముందు కూడా మంచి పనులు చేయాలని ఇలాంటి పూజలు హిందూ ధర్మాన్ని పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు చేయాలని ఆశిస్తూ ప్రభాకర్ గుప్తా గారికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గుప్త తో పాటు ముఖ్యఅతిథి బేరి రామచంద్ర యాదవ్ యూత్ అధ్యక్షులు కుమార్యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఉపాధ్యక్షులు పృథ్వీ గుప్తా దిష్టి కార్గిని సెక్రెటరీ మాసిట్టి ప్రభాకర్ గుప్తా ఆయా డిస్టిక్ మహిళా విభాగం సిల్వర్ రేఖ ఆంజనేయ సెక్రెటరీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు బాదం సాయిబాబా వెంకట గురు ప్రసాద్ కె వి గారు కొత్త రాజు రఘురాం నూకల సుబ్రమణ్యం నాగేశ్వరరావు శివ కుర్తి రాజు అనేకమంది పాల్గొని పూజా కార్యక్రమం సఫలం చేయడం జరిగింది భక్తులందరికీ పాల్గొన్న వారికి గోరక్షక బ్యాడ్జీలతో సత్కారం చేయడం గొప్ప విశేషం అభిమానులు పెద్దలు కాలనీవాసులు అందరూ హాజరై గోమాత పూజా కార్యక్రమం గరుక స్తంభ ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం సంపూర్ణం చేయడం జరిగింది.





ఈరోజు పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు పట్టణం లో మున్నూరు కాపు సంఘం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు, పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు,పటాన్చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు.వారు నూతన మున్నూరు కాపు పాలక వర్గం సభ్యులను సన్మానించి వారు ప్రవేశ పెట్టిన రెండు పథకాలను ప్రారంభించారు.ఆదర్శ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లిళ్లకు మరియు మరణం చెందినప్పుడు మున్నూరు కాపు సంఘం వారు ఆర్థికంగా ఆదుకోవడం చాలా సంతోషం వ్యక్తం చేశారు.

## అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీ పోటీల ముగింపులో నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి, కాకినాడ):** కాకినాడ రూరల్ సూర్యారావు పేట సాగర నదీతీరాన ఎన్టీఆర్ బీచ్ లో నిర్వహించిన 12 వ రాష్ట్ర అంతర జిల్లాల బీచ్ కబడ్డీ పోటీలు రసవత్తరంగా సాగాయి.హెూరాహెూరీగా సాగిన బీచ్ కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (అనపర్తి), పంతం నానాజీ(కాకినాడ రూరల్), అయితాబత్తుల ఆనందరావు(అమలాపురం),వనమాడి వెంకటేశ్వర రావు (కాకినాడ సిటీ), ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం,కుడా చైర్మన్ తుమ్మల బాబు, ఇంకా పలువురు ప్రముఖులు, నేతలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి నియోజకవర్గ టిడిపి పరిశీలకులుగా నిమ్మకాయల ఏడుకొండలు

**గోదావరిఖని: మే 04:** తెలుగుదేశం పార్టీ సంస్తాగత నిర్మాణంలో భాగంగా గ్రామ, వార్డు, మండల, పట్టణ, మరియు డివిజన్ ల కమిటీ ఏర్పాటుకై పెద్దపల్లి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ పరిశీలకుడిగా నిమ్మకాయల ఏడుకొండలు ను నియమించారు.ఆదివారం ఏడు కొండలు మాట్లాడుతూ, తనను నియమించి నందుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కిని నర్సింహులు, పాలిటిబ్యూరో సభ్యులు అరవింద్ గౌడ్, జాతీయ నాయకులు టీటీడి, మెంబెర్ నన్నూరి నర్సిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కంబంపాటి రాంమోహన్ రావు, టీఎన్టీయూసి రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఏంకే, బోస్ కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్ణయా నికి కట్టుబడి రాష్ట్రంలో పార్టీ బలోపే తానికి కృషి చేస్తానని ఏడుకొండలు అన్నారు. కాగా ఏడుకొం డలు నియామకం పట్ల పలువురు టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## డీఎంహెచ్ఓ అధికారికి మద్దతు తెలిపిన టిడిపి జిల్లా అధ్యక్షులు..

**పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా డీఎంహెచ్ఓ కలిసి గోదావరిఖనిలో జరిగిన సంఘటన పైన పూర్తి మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి అధికార పార్టీ నాయకులు చేసిన దౌర్జన్యం పైన సక్రమంగా విచారణ చేసి జిల్లా మంత్రి జిల్లా ఎమ్మెల్యేలు అధికారికి అండగా నిలబడి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు.జిల్లా అధికారుల ఎలాంటి బెదిరింపులకు పాల్పడితే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించాడు డీఎంహెచ్ఓకి సంపూర్ణ మద్దతు ప్రకటించి తెలియజేయడం జరిగింది.

# బోనాలు.. ఆధ్యాత్మిక సంబరాలు..

- సంస్కృతి సంప్రదాయాలకు మన పల్లెలు పట్టుగొమ్మలు...
- కట్టమైసమ్మ దయతో ప్రజలంతా బాగుండాలి: నీలం మధు ముదిరాజ్...







బోనాలు ఆధ్యాత్మిక సంబరాలని, పేద, ధనిక తేడా లేకుండా ఐక్యమత్యంతో పల్లెల్లో ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషకరమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ ఈదులనాగులపల్లి కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలకు హాజరై అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ మన తెలంగాణ పల్లెల్లో గ్రామదేవతలు సంస్కృతి, సంప్రదాయలకు పట్టుగొమ్మలని, పెద్దల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలకు పెద్ద పీట వేస్తూ ఆధ్యాత్మిక ఉత్సవాలైన బోనాలు, జాతరలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక సంబరాలలో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు,మాజీ సర్పంచ్ లింగం, మాజీ ఉప సర్పంచ్ విఠల్, అమర్,యాదగిరి,మల్లేష్, సుదర్శన్,సురేష్, లక్ష్మణ్,భాస్కర్, మధుసూదన్, జాతర నిర్వాహకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో బోడుప్పల్ 15వ డివిజన్

- బాలాజీ నగర్- బొల్లిగూడెం నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభం
- సుమారు 35లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్త దుర్గమ్మ పాండు గౌడ్,కొత్త కిషోర్ గౌడ్

**మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి బోడుప్పల్,మే 04:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ అభివృద్ధిలో దూసుకుపోతుంది.డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ - బొల్లిగూడెం ప్రధాన రహదారి నూతన సిసి రోడ్డు పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 15వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్తదుర్గమ్మ పాండు గౌడ్ మాట్లాడుతూ పదవితో సంబంధం లేకుండా ప్రజల సంక్షేమం,డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని సుమారు 35 లక్షల నిధులతో బాలాజీ నగర్-బొల్లిగూడెం నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని,అతి త్వరలో పనులు పూర్తి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు,మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా జరిగిన నవ్వుల దినోత్సవం

- కామెడీ స్కిట్స్‌తో సందడి చేసిన స్మైల్ ప్లీజ్ సభ్యులు



**గోదావరిఖని: మే 04:** నేటి దైనందిన జీవితంలో మనిషి ఉద్యోగ, వ్యాపార, వ్యవహార విషయంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాడని, అందుమూలంగా వయసుతో నిమిత్తం లేకుండానే బిపి, షుగర్ వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారని, అలాంటి ఒత్తిడి నివారణకు దివ్యమైన ఔషధం నవ్వేనని పలువురు పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ సభ్యులు వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో 'నవ్వుల నజరానా-హాస్యవల్లరి' నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు మేజిక్ రాజా మాట్లాడుతూ, కృత్రిమంగా కాసేపు నవ్వినా.. ఫీల్ గుడ్ హార్మోన్స్ బాడీలో రిలీజ్ అయ్యి.. మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, నవ్వితే హ్యాపీ.. నవ్వకపోతే బీపీ.. అని వైద్యులు సూచిస్తున్నారన్నారు. నవ్వు ప్రయోజనాలను అందరికీ తెలిపేందుకు 1998లో డాక్టర్ మదన్ కటారియా జనవరి 10న మొదటిసారిగా లాఫింగ్ యోగా పేరుతో నవ్వుల దినోత్సవం నిర్వహించారన్నారు. అనంతరం ప్రతిఏటా మే మొదటి ఆదివారం ప్రపంచవ్యాప్తంగా నవ్వుల దినోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజల ఒత్తిడిని దూరం చేసి నవ్వులు పంచడానికి 2007, డిసెంబర్ 16న స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ఏర్పాటు చేశామన్నారు. నాటినుండి స్థానికంగానే కాకుండా పలు జిల్లాలలో, హైదరాబాద్, ఒంగోలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సైతం నిర్వహించిన హాస్యవల్లరి కార్యక్రమాలలో పాల్గొన్నామన్నారు. తమ క్లబ్ ఆధ్వర్యంలో 'సరదాగా కాసేపు నవ్వుకుందాం!' వీడియో సిడిని రూపొందించామని, దూరదర్శన్ లో, పలు సినిమాలలో సైతం తమ సభ్యులు నటించారన్నారు. ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, నా అనేవారులేక.. ఒంటరితనంతో.. నైరాశ్యంలో ఉన్న వృద్ధులలో ఆనందం నింపడానికి స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ తమ కార్యక్రమాన్ని ఈ వృద్ధాశ్రమాన్ని వేదికగా చేసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం క్లబ్ సభ్యులను జరీ కండువాలతో సత్కరించి అభినందించారు. కాగా ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మేజిక్ రాజా, చంద్రపాల్, హరి ప్రదర్శించిన పలు కామెడీ స్కిట్ లు, మేజిక్ రాజా మాట్లాడే బొమ్మ, హరి ఇంద్రజాల ప్రదర్శన వృద్ధులను విశేషంగా ఆకట్టుకుంది. తమ వయస్సును సైతం మర్చిపోయిన వృద్ధులు నవ్వులు, కేరింతలతో చప్పట్లు కొట్టారు. ఆనందంగా గడిపారు. స్పందించిన ఆశ్రమవాసి సకినాల రాజమౌళి సైతం తన జోక్స్ తో అలరించారు. కార్యక్రమ అనంతరం క్లబ్ సభ్యులు వృద్ధులకు మధ్యాహ్న భోజనం అందించడంలో పాలుపంచుకున్నారు. స్మైల్ ప్లీజ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేజిక్ రాజా, చంద్రపాల్, సభ్యులు, పాత్రికేయులు దయానంద్ గాంధీ, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, మేజిక్ హరి, మొగరం గట్టయ్య, వై.లెనిన్, ఆశ్రమ నిర్వాహకులు పీటి స్వామి, గంట సత్తయ్య, జాకా సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస రావు, బట్టల వెంకట్ గౌడ్, సీతారాం రెడ్డి, జై హింద్ పాల్గొన్నారు.

# పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచిపోవాలి

- అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి



**పెద్దపల్లి:** భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కమాన్ చౌరాస్తాలో పాకిస్తానీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది.బిజెపి పట్టణ అధ్యక్షులు పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ..గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది,వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది.ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది.పర్యాటక వీసా, వ్యాపార వీసా,ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది.ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని భారతదేశం ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులను కోరింది.భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది. కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కోరడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, తంగేడా రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్,మేకల శ్రీనివాస్,ఈర్ల శంకర్ రాజాం మహంత కృష్ణ, కలవల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్,పడాల శ్రీధర్,గుడ్ల సతీష్,పడాల శ్రీను,మామిడి ఉమేష్, బొడ్డుపల్లి అంజి,మోడీ, సతీష్,వేణు,మధుకర్, అంజి,శివ సాయి, సురేందర్,మహేష్ కుమార్,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం బిజెపిలో నూతన నియామకాలు







**గోదావరిఖని: మే 04:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రభారీలతో ఆదివారం సంస్థాగత సంరచన %-% జిల్లాస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కోనేటి అంజు కుమార్ రెడ్డి (నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షులు), ఎర్రవెల్లి రఘునాథ్ (జిల్లా సంస్థాగత సంరచన ప్రభారీ), కర్రే సురేందర్ రెడ్డి (పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు), కందుల సంధ్యారాణి (రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్) హాజరై కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. వారు మాట్లాడుతూ, బీజేపీ వ్యూహాత్మకంగా కార్యకర్తల శిక్షణ, సంస్థాగత పరిపక్వత, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఓటర్లతో బంధాన్ని బలపర్చే దిశగా సాగుతున్నదని తెలిపారు. కొత్తగా నియమితులైన మండల అధ్యక్షులు పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాత్ర అమూల్య మని, సమిష్టిగా కృషి చేస్తే వచ్చే ఎన్నికల్లో విజయాన్ని సాధించడం సులభమవుతుందన్నారు. సభ అనంతరం జిల్లాలోని పలు మండలాలకు నూతన మండల అధ్యక్షులను నియమించారు. రామగు ండం జనగామ మండల అధ్యక్షులుగా గుండబోయిన భూమయ్య, పాలకుర్తి మండల అధ్యక్షులుగా మేర్గు నరేష్ గౌడ్, లక్ష్మీనగర్ మండల అధ్యక్షులుగా ఊరగొండ అపర్ణ లని నియమించారు. బీజేపీ పల్లె నుంచి పట్టణం వరకూ మరింత బలపడుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ధనార్ధనే ముఖ్యం.. ప్రజారోగ్యం డోంట్ కేర్..?

- ఖనిలో బేకరీల ఆగడాలు..

**గోదావరిఖని: మే 04:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో బేకరీల ఆగడాలు రోజు రోజుకూ మితిమీరుతున్నాయి. ప్రజల ఆరోగ్యం పై పట్టింపు లేదు వ్యాపారం ధనార్జనే ముఖ్యమనే విధంగా పారిశ్రామిక ప్రాంతంలోని ప్రముఖ బేకరీలు స్వీట్ హౌస్ లో తినుబండారాల షాపుల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. మొన్నటికి మొన్న నగరంలోని ఓ బేకరీలో కాలం చెల్లిన పదార్థాలతో కేకులు, స్వీట్లు తయారు చేస్తుండగా నగర పాలక సంస్థ అధికారుల తనిఖీల్లో బయటపడిన సంఘటన విధితమే. కడప దర్ప అధికారులు తనిఖీలు చేపట్టిన బేకరీలు ప్రజాఆరోగ్యంపై పట్టింపు లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా శనివారం రాత్రి గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఓ బేకరీలో సమోసాలో ఏకంగా బొంత పురుగు ప్రత్యక్షమైంది. తిలక్ నగర్ కు చెందిన పీక భరత్ అనే యువకుడు మార్కండేయ కాలనీలోని ఓక బేకరీకి వెళ్లి సమోసా కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆ సమోసాను తినెందుకు చించగా అందులో బొంత పురుగు రావడంతో బేకరీ యజమానిని అడిగితే అది పక్కన పడేసి మరొకటి తీసుకో అంటూ నిర్లక్ష్యపు సమాధానంతో మరొకటి చేతిలో పెట్టాడని భరత్ పేర్కొన్నాడు. ఏ మాత్రం అజాగ్రత్త వ్యవహరించినా పరిస్థితి ఎలా ఉంటుందని సామాన్యుల పట్ల బేకరీ యాజమాన్యాలు ఇలా వ్యవహరించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజారోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొవాలని ప్రజల ఆరోగ్యాలపై ఇలాంటి నిర్లక్ష్యం యాజమాన్యాలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను కోరారు.



# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చింది ఏం చేసింది...?

## అనే మాటలు మాట్లాడుతున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు మీ కోసం.

**కూకట్‌పల్లి:** 1. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ. 2. ఉచిత విద్యుత్ 200 యూనిట్లు. 3. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం. 4. గ్యాస్ సబ్సిడీ. 5. రైతు భరోసా. 6. BC కమీషన్ ఏర్పాటు. 7. కులగణన పూర్తి. 8. రైతు కమీషన్ ఏర్పాటు. 9. విద్యా కమీషన్ ఏర్పాటు. 10. ఆర్యవైశ్య కార్పొరేషన్. 11. రైతు కూలీలకు రైతు భరోసా. 12. సన్న వడ్లకు 500 బోనస్. 13. సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు. 14. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము. 15. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణతో పాటు ఫలితాల వెల్లడి. 16. SC వర్గీకరణ పూర్తి చేశాము. 17. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము. 18. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. 19. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ. 20. జయ జయహే తెలంగాణ అధికారిక గేయం. 21. తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం. 22. గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన. 23. సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం. 24. సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము. 25. దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం. 26. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం. 27. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము. 28. ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం. 29. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం. 30. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం. 31. RoFR పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. 32. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. 33. అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. 34. ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము. 35. తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లు పదేళ్ళ కంటే ఎక్కువగా పండించాము. 36. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రణాళిక. 37. ప్రభుత్వ హాస్పిటల్స్ లో, ప్రభుత్వ కార్యాలయాలలో మహిళా క్యాంటీన్ లు. 38. ఇందిరమ్మ ఇళ్ళకు ఇసుక ఉచితం. 39. మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు. 40. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ. 41. మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సుల నిర్వహణ. 42. మహిళా సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలు. 43. మహిళా సంఘాలకు ఇటుక బట్టీల తయారీ పరిశ్రమలు. 44. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రుణాలు 6 వేల కోట్లు కేటాయింపు. 45. CMRF ద్వారా 2 లక్షల 49 వేల 830 మందికి సుమారు 1065. 85 కోట్ల రూపాయల సహాయం అందజేత. 46. పదేళ్ళ తరువాత అంగన్వాడీ లలో సుమారు 12 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. 47. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్. 48. ప్రైవేట్ కు ధీటుగా సర్కారు బడులు. 49. తొలి మహిళా కమాండో బృందం టీం శివంగి. 50. దేశంలోనే తెలంగాణ పోలీస్ పనితీరుకు నెం. 1 స్థానం. 51. ప్రపంచ సుందరి పోటీలు తెలంగాణలో నిర్వహణ. 52. రేషన్ షాపుల ద్వారా 1 కోటి 50 లక్షలకు పైగా తెలంగాణ ప్రజలకు 6 కేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ. 53. సింగరేణి చరిత్రలో సువర్ణ అధ్యాయం ఓడిశాలోని నైనీ గనిలో సింగరేణి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం. 54. భూ భారతి ద్వారా అర్హులైన ప్రతి రైతుకు భూమి హక్కు పత్రాలు. 55. స్కిల్ ఇండియా యూనివర్సిటీ. 56. గ్లోబల్ బిజినెస్ హబ్ గా హైదరాబాద్. 57. తెలంగాణ నుండి పిలిప్పీన్స్ కు ఏటా 60 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేస్తున్నాం. 58. మధురై మీనాక్షి ఆలయం నమునాలో భద్రకాళీ దేవాలయం అభివృద్ధి. 59. భద్రాచలం ఆలయ అభివృద్ధి కోసం సుమారు 32 కోట్ల కేటాయింపు. 60. తెలంగాణలో ఆహార ఉత్పత్తుల రంగంలో 16 వేల కోట్ల పెట్టుబడులు. 61. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలుగా మూడు టిమ్స్. అల్వాల్ లో సెంటర్ ఆఫ్ ఎక్షలెన్స్ ఫర్ న్యూరో సైన్సెస్, సనత్ నగర్ లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ సైన్సెస్, కొత్తపేటలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ గ్యాస్ట్రో సైన్సెస్. 62. అమ్మ హస్తం పేరుతో రేషన్ షాపుల ద్వారా 9 రకాల వస్తువులు ఇవ్వబోతున్నాం. 63. వందేండ్ల అవసరాలు తీర్చేలా డ్రైపోర్ట్ రీజినల్ రింగ్ రోడ్ సమీపంలో నిర్మాణం చేయబోతున్నాం. 64. 30 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీ, ఎయిర్ పోర్ట్ టు ఫ్యూచర్ సిటీకి మెట్రో విస్తరణ కు ప్రణాళికలు. 65. వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు తెచ్చినాము. 66. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు తెచ్చినాము. 67. తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల కోసం ఇక క్యూ లైన్ లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ అమలు చేయబోతున్నాం. 68. సిరిసిల్ల నుండి మోడ్రన్ డ్రెసెస్ పెద్దూరు శివారులోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ సిద్ధం 2 వేల మంది మహిళలకు ఉపాధి. 69. తెలంగాణ ఫైబర్ నెట్ తో ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు 424 మండలాలలో 8891 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేయడంతో పాటు మరో 7187 పంచాయితీలకు సేవలు అందించేందుకు సిద్ధం. 70. మహిళలకు భద్రతగా నిలుస్తున్న %ు ఝుటవ% యాప్. 71. నీటి పారుదల శాఖలో 423 మందికి నియామకాలు. 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులు, 224 మంది ఏఈలు. 72. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ. 73. జగిత్యాల అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలకు జయశంకర్ వర్సిటీ గుర్తింపు 75 ఎకరాల స్థలంలో ఏర్పాటుకు ప్రతిపాదనలు. 74. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ లో వసతితో కూడిన నాణ్యమైన విద్య. 75. యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ కోసం 55 నియోజకవర్గాలకు 200 కోట్ల చొప్పున 11 వేల కోట్లు విడుదల. 76. యాసంగి సీజన్ సన్న వడ్లు సేకరణ కోసం 1500 కోట్లు కేటాయింపు. 77. త్వరలో ఆర్టీసీ లో 3 వేలకు పైగా కొలువులు. 78. గ్రామాలలో సుమారు 11 వేల రెవిన్యూ పాలన అధికారుల నియామకాలు చేయబోతున్నాం. 79. గురుకులాలో 6 వ తరగతి నుండి ఇంటర్ వరకు కోడింగ్ కోర్సులు. 2025-26 విద్యా సంవత్సరంలో 238 గురుకులాలో శిక్షణ ఇవ్వబోతున్నాం. 80. సర్కారు యూనివర్సిటీ లలో టీచింగ్ పోస్టులు భర్తీ చేయబోతున్నాం. 81. ప్రభుత్వ హాస్పిటల్స్ లో క్రిటికల్ కేర్ యూనిట్లు ప్రారంభించబోతున్నాం. 82. కాళేశ్వరంలో మే15 నుండి సరస్వతీ పుష్కరాల నిర్వహణ కోసం 35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది. 83. మహిళా సంఘాలకు 21 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది. ఇక మీద ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల చొప్పున వడ్డీ లేని రుణాలు ఇస్తాం. 84. గిగ్ వర్కర్ల భద్రత కోసం మే 1 కల్లా గిగ్ వర్కర్ల చట్టం ఈ చట్టం ద్వారా సుమారు 4 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది. 85. ఏడాదిలో రెండు సార్లు టెట్ పరీక్ష నిర్వహిస్తామని వెల్లడి. 86. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు. 87. తెలంగాణ రైతుల కోసం రైతు మహోత్సవం నిర్వహణ. 88. పామాయిల్ పంటకు రూ. 8500 ధర పెంచిన ఘనత కాంగ్రెస్ సర్కార్ ది ఒక్క ఏడాది లోనే రూ. 35,667 కోట్లు జమ చేశాం. 89. మహిళా సంఘాలకు స్కూల్ లు, హాస్టల్ లలో ఫుడ్ భాధ్యతలు. 90. బిసిల రిజర్వేషన్లు 42% పెంపు కోసం ఢిల్లీ జంతర్ మంతర్ లో బిసి పోరు గర్జన నిర్వహించినాము. 91. తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ నిషేదం. 92. హైదరాబాద్ లో వాన్ గార్డ్ గ్లోబల్ కేపబిలిటి సెంటర్ దేశంలోనే తొలి గ్లోబల్ సెంటర్ హైదరాబాద్ లో ఏర్పాటు. 93. వడదెబ్బ కారణంగా ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి 4 లక్షలు సహాయం చేయనున్న ప్రభుత్వం. 94. గల్ఫ్ మృతులు 66 కుటుంబాలకు 3 కోట్ల 30 లక్షలు విడుదల చేసి 5 లక్షల చొప్పున జమ చేసిన ప్రభుత్వం. 95. కడెం ప్రాజెక్ట్ పూడిక తొలగింపునకు టెండర్ ఖరారు చేసిన ప్రభుత్వం. 96. గోర్ బోలి బంజారా బాష రాజ్యాంగం 8వ షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ లో తీర్మానం. 97. రాష్ట్రంలో తాటి, ఈత కల్లుతో వైన్ అనుబంధ ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటుకు జర్మనీ పారిశ్రామికవేత్త అంగీకారం. 98. అవయవాల అక్రమ రవాణా అక్రమ మార్పిడీ చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకోనున్న ప్రభుత్వం. 99. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆహార శుద్ధి పరిశ్రమలు. 100. జపాన్ పర్యటనలో కూడా తెలంగాణ రాష్ట్రం కోసం పెట్టుబడులు తెస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్.ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కో కొల్లలు ఉన్నాయి.ఏడాదిన్నరలోనే ఇన్ని చేసాం ఇంకా మూడున్నర ఏండ్లు మనకి అధికారం ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏం చేసింది అనే BRS, BJP వలకి చెంప చెల్లు మనేలా ఈ వంద పథకాలు చదివి వినిపించండి. ఇంకా వినే ఓపిక ఉందంటే మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి చెబుతాం అంటూ తగిన బుద్ది చెప్పండి. BRS పదేళ్ళు అధికారంలో ఉండి చేసిన అవినీతి సరిపోలేదు అని కాంగ్రెస్ సర్కార్ ను 18 నెలల లోనే కూలుస్తామనే BRSకి తగిన గుణపాఠం చెబుదాం.



జిట్టా సునీల్ కుమార్ యాదవ్‌రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర సమన్వయకర్త

# దర్జాగా నాలాల కబ్జా....!



- యదేచ్ఛగా అక్రమ వెంచర్ల నిర్మాణం
- నీరు పారే కాలువను కబ్జా చేసి అక్రమణ
- అక్రమంగా వెంచర్ చేపడుతున్న అరక ఇన్ఫ్రా సంస్థ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 4 తెలుగు వెలుగు :** దర్జాగా నాలాల కబ్జా. అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ సంస్థకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. జాగా కనిపిస్తే పాగా వేస్తున్న అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం. వారి స్వలాభాల కోసం నీరు పారే కాలువలను, వర్షం నీరు వచ్చే నాలాలను సైతం వదిలిపెట్టడం లేదు. కాలువలు, నాళాల పక్కన భూమిని కొనుగోలు చేయడం, వాటిని పూడ్చి కబ్జా చేయడం అలవాటుగా మార్చుకున్న అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ. ఇంత జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం సిద్ధలూరు గ్రామంలో సర్వేనెంబర్ 148,162,208 గల సర్వే నెంబర్లలో సుమారు 22.35 ఎకరాల భూమిలో అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నాలాను పూడ్చివేసి అక్రమంగా వెంచర్ నిర్మిస్తున్నారని గ్రామస్తులు



వాపోతున్నారు. అయితే నాలా పారే నీటి కాలువలను అరక ఇన్ఫ్రా సంస్థ అధికారుల అండదండలతో కబ్జా చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలా సమీపాన ఉన్న భూములను కొనుగోలు చేసి నాలాను ఆక్రమిస్తున్నారు. వరద నీరు వెళ్లడానికి చిన్న పైపులైన్ వేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో వర్షపు నీరు పోవడానికి దారి లేక వర్షాకాలం వస్తే రోడ్లపైనే నీరు పాడుతుంది. దీంతో రాకపోకలు కొనసాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతుంటారని గ్రామస్తులంటు న్నారు. కాలువలను కబ్జా చేయడంతో పాటు స్థానిక గ్రామ కార్యదర్శుల, జిల్లా అధికారుల అండదండలతో ఇదేచ్ఛగా అక్రమ వెంచర్లను నిర్మిస్తున్నారు. దీనిపై స్థానిక గ్రామవాసులు గ్రామ పెద్దలు చుట్టుపక్కల భూమి గలవారు అధికారులకు ఫిర్యాదు చేసిన అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి నోటీసులు కూడా జారీ చేయడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వికారాబాద్ మండలంలో ఎక్కడపడితే అక్కడ నాళాలు కబ్జాలకు గురవుతున్న అధికారులు నిద్రమత్తు వీడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పత్రికలలో కబ్జాలపై వార్తలు



ప్రచురితం కాగానే ఇరిగేషన్ అధికారులు, కార్యదర్శిలు, హడావిడి చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లాలో నాళాలు కబ్జాకు గురవుతుంటే భూగర్భ జలాలు అడుగంటి భవిష్యత్ తరాలకు నీరు లేకుండా పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నాళాలు కబ్జా చేసిన అరక ఇన్ఫ్రా ప్రైవేట్ సంస్థ,జిల్లాలో నాలాలను కబ్జా చేసి వెంచర్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా మండల ప్రజలు కోరుతున్నారు.



## నూతన వదువరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బచ్చన్నపేటమే 04:-**మండలంలోని తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహానికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మాజీ పేట రవీందర్ రెడ్డి, మట్టి శ్రీనివాస్,ఇస్మాయిల్, మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజు, కాంగ్రెస్ నాయకులు దొమ్మట మల్లేష్, మేకల రమేష్, గోలకొండ నాగరాజు, దొమ్మాట చందు, హాజరైనూతనవదువరులను నిండు మనుస్సుతో ఆశీర్వదించారు.

## శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### - శ్రీకృష్ణ భగవానుడి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు

**మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి,మే 04:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీలో గల దత్తక్షేత్రంలో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనం గా జరిగింది. ఆలయ ప్రాంగణంలో దత్త భగవానుడు సాయి బాబా విగ్రహాలకు ప్రత్యేక అర్చన అభిషేకాలు హెూమాలు యాగాలు వంటివి నిర్వహించారు ఈ సందర్భంగా తీర్థప్రసా దాలు అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారుమాజీ మేయర్ అమర్ సింగ్ సీనియర్ నాయకులు బండి సతీష్, పప్పుల అంజిరెడ్డి, బండి శ్రీరాములు, ఆలయ కమిటీ చైర్మన్ వేణు ఉత్సవ కమిటీ ప్రతినిధి సాంబిరెడ్డి, రాజా , కాలనీ వాసులు శశిమోహన్ గుప్తా, శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.









# తొర్రూరు బస్టాండ్‌లో అందరికీ ఆకర్షణగా నిలుస్తుంది రాజధాని ఏసీ బస్సులు

**- రాజధాని ఏసీ బస్సు సమయాన్ని మార్చాలని కోరుతున్న ప్రయాణికులు**

**- సాయంత్రం 6:30కు బదులుగా 5.00 గంటలకు మార్చాలని కోరుతున్న ప్రయాణికులు**

**తొర్రూర్ ప్రతినిధి,మే 4:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని టి జి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ నుండి మూడవ తేదీ శనివారం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే రెండు ఏసీ రాజధాని బస్సులను ప్రారంభించారు. తొర్రూర్ బస్టాండ్ కి అందాన్ని చేస్తున్న ఈ రెండు ఏసీ రాజధాని బస్సులు ప్రయాణికులను ఎంతగానో ఆకర్షిస్తుంది. బస్సు సమయానికన్నా అరగంట ముందే రాజధాని ఏసీ బస్సులో ప్రయాణించేందుకు బస్సుల రాక కోసం ఎదురు చూస్తూ ఉండటం విశేషం. తొర్రూర్ నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్ వరకు రాజధాని ఏసీ బస్సు బయలుదేరే సమయం 6.30 నుండి 5.00 గంటలకు మార్చాలని ప్రయాణికులు కోరుతున్నారు. సాయంత్రం 6:30 కు బయలుదేరితే ఉప్పల్ ఎక్స్ రోడ్ వెళ్లేసరికి రాత్రి 10 గంటలు అవుతుందని అక్కడి నుండి వివిధ ప్రాంతాలకు స్వగృహాలకు వెళ్లే వారికి ఆ సమయంలో ఏమీ లేక ఇబ్బందులు పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇలాంటి ఇబ్బందులు పడకుండా ఉండడానికి కోసమే రాత్రి రాజధాని ఏసీ బస్సు సమయాన్ని వేళలు మార్చాలని తొర్రూర్ డి ఎం పద్మావతిని కోరుతున్నారు. ప్రస్తుతం తొర్రూర్ బస్టాండ్ నుండి బయలుదేరుతున్న బస్సుల వేళలు సూపర్ లగ్జరీ బస్సుల సమయాలు ఉదయం 4:20,5:50, 6: 20,7:30, 10:00,10:30, మధ్యాహ్నం12:15,1:30,1:50, సాయంత్రం 3:00,4:40, 5:506:00. సూపర్ డీలక్స్ బస్ సర్వీసుల సమయాలు, ఉదయం4:50, పగలు12:30. రాజధాని ఏసీ బస్ సర్వీసుల సమయాలు. ఉదయం5:20,11:00, మధ్యాహ్నం 1:00, సాయంత్రం 6:30. తొర్రూరు బస్టాండ్ నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్ వరకు నడుస్తున్న బస్సుల సమయాలు.

# భారతమ్మ పార్థివ దేహానికి నివాళు లర్పించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి:మే04:**వనపర్తి పట్టణంలో వనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేజీ మూర్తి సతీమణి కేజీ భారతమ్మ మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి భారతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం. కేజీ మూర్తి కొడుకులు ను ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. భారతమ్మ ను కోల్పోయిన బాధ నుంచి త్వరగా కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. నివాళులర్పించిన పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**వనపర్తి:మే04:** వనపర్తి పట్టణం ఆర్ జి గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన అమర్ నాథ్ గౌడ్ కూతురు చందన వివాహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై నూతనవధూవరులన ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వధూవరుల దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**కోరుట్ల మే04:** అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ నూతనంగా ఎ న్నికైనటువంటి టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ,గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్య క్షులు జంగం విజయ్,సాజిద్ పా షా,కోశాధికారి ఎస్.కె మక్సుద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమి యోద్దీన్ , కార్యవర్గ సభ్యులు, మ హమ్మద్ అఫ్రోజ్ , పోనగాని మహేం దర్, ఆదిల్ పాషా, భాషెట్టి హరీష్, ఎండి సోహెల్, ఎండి హైమద్, ము త్యాల రమేష్, సిద్ధికి హుస్సేన్, సిరి కొండ విజయసాగర్ లను ఘనంగా సన్మానించారు.



# మత్స్యకారుల సంక్షేమానికి సర్కార్ కృషి: మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...



**తిమ్మాపూర్,మే04:** మత్స్యకారుల సంక్షేమం, ముదిరాజుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆదివారం దిగువ మానేరు డ్యామ్ (ఎల్.ఎం.డి) తీర ప్రాంతానికి ఉదయం నడకకు వెళ్లినప్పుడు మత్స్యకారులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల రోజువారీ దినచర్య, చేపలవేట,అమ్మకాలు,కుటుంబ పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలు, చేపలు పడుతున్నప్పుడు తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర విషయాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. చేపల పెంపకం కోసం ప్రభుత్వం జలాశయాలు, చెరువుల్లో చేప పిల్లల్ని వదలడం జరిగిందన్నారు. జల ఆశయాలు చెరువులు కుంటల్లో నీరు ఉండడం వల్ల చేపల సంపద పెరిగిందని ఆయన చెప్పారు. ఆదాయం పెంచుకునే మార్గం మెండుగా ఉన్న చేపల పెంపకంపై మత్స్యకారులు దృష్టి సారించాలని ఆయనకు కోరారు. అలాగే వివిధ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా మత్స్యకారులు లబ్ధి పొందాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆరోపించారు.గత ప్రభుత్వం పథకాల పేరిట రాష్ట్ర ఖజానను కొల్ల గొట్టిందని, గత పాలకులు చేసిన అప్పులు తీర్చేందుకు తిరిగి అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ వారి సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతున్నదని ఎమ్మెల్యే వివరించారు.

# ముస్లింల విద్యాభివృద్ధికి బాటలు వేసిన మహోన్నతుడు మౌలాన

- **మౌలానా గులాం వస్తన్వి మరణం ముస్లిం సమాజానికి తీరని లోటు..**
- **సంతాపం తెలిపిన ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్...**



**కరీంనగర్, మే 04:** ఇస్లామిక్ విద్య కోసం ముస్లింల విద్యాభివృద్ధికి బాటలు వేసిన ఈ తరం మహోన్నతుడు మౌలానా గులాం వస్తన్వి అని, ఆయన మరణం ముస్లిం సమాజానికి తీరని లోటు అని, మజ్లిస్ తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహియోద్దీన్ ఒక ప్రకటనలో ఆదివారం అన్నారు. మహారాష్ట్రలో అక్కల్ కువ అనే పట్టణంలో ఇస్లామిక్ విద్యా వ్యాప్తి కోసం ఉక్కు సంకల్పంతో ఇస్లామిక్ మదర్సాను స్థాపించి ఇస్లామిక్ విద్య తో పాటుగా మెడికల్ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల వృత్తి విద్య కళాశాల బి.ఎడ్ కళాశాల బి.ఎడ్ కళాశాలలు స్థాపించి సుమారు 15 వేల మంది విద్యార్థులకు ఉచిత హాస్టల్ వసతితో కూడిన విద్యను అందించిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలు ఈ భూమి ఆకాశాలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు చిరస్మరణీయంగా చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన సేవలను కొనియాడారు. ఇస్లామిక్ విద్యలో వెనుకబడిన మహారాష్ట్రలో మారుమూల ప్రాంతంలో విద్యా సంస్థలను నెలకొల్పి, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, వ్యయ ప్రయాసలకు ఓర్చి, వేలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను నేర్పి ప్రపంచ శాంతి కోసం, ఇస్లామిక్ విద్యా వ్యాప్తి కోసం వేలాదిమంది ఆలిమే దీన్లను ముఫ్తిలను, హాఫీజే ఖురాన్లను, డాక్టర్లను, ఇంజనీర్లను, టీచర్లను అందించిన ఘనత మౌలానా గులాం వస్తన్వీకే దక్కుతుందన్నారు. మౌలానా గులాం వస్థన్వికి ఏకేశ్వరుడైన అల్లాహ్ స్వర్గలోకం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# గీత కార్మికులతో ప్రపంచ నవ్వుల దినోత్సవం



**ఖమ్మం, మే 4 :** అంతర్జాతీయ నవ్వుల దినోత్సవం ముదిగొండ మండలం బాణాపురం గ్రామం గీత కార్మికులతో జరుపుకున్నారు ఈ నవ్వుల దినోత్సవంలో బోనాలతో నృత్యాలతో మేళతాళాలతో ఆనందతాండవం చేస్తూ వందలాదిగా గీత కార్మికులు ఈ నవ్వుల దినోత్సవం లో పాల్గొని వివిధ రకాల నవ్వులను సాధన చేశారు ఈ నవ్వులు తో ఏ పనినైనా చేసినట్లయితే మంచి ఫలితాలు వస్తాయి శారీరక మానసిక దారుఢ్యం ,ఆరోగ్యము, ఆనందము బలమైన సమాజం అభివృద్ధి సమాజం నిర్మించవచ్చని, నేటి ఒత్తిడి సమాజంలో ఈ నవ్వులను జీవన విధానంలో ఒక భాగంగా చేసుకుని అందరూ దీన్ని ఆచరించాలని ఈ కార్యక్రమాన్ని గీత కార్మికులతో నిర్వహించిన బెంగళూరు లాఫ్టర్ యోగ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ అడ్వకేట్ మరికంటి వెంకట్ ఆయన రచించిన జీవనానంద వాచక వైద్య పద్య ముద్రలను చదివి వినిపించారు , మనస్సు శాంతిగా ఉండాలంటే నవ్వాలని మనశ్శాంతితో ప్రపంచ శాంతిని పొందవచ్చునని ఈ శాంతిలేకే వ్యక్తుల దేశాల మధ్య గ్రామాల ప్రాంతాల మధ్య యుద్ధాలు జరుగుతా ఉన్నాయని, అలాంటి యుద్ధాలు జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్క మనిషి ఈ నవ్వుల సాధనం ద్వారా శాంతిని పొంది యుద్ధ వాతావరణం నివారించ వచ్చునని ,స్నేహ సద్భావ వాతావరణాన్ని పెంచుకోవచ్చని తద్వారా అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు. గ్రామ గీత కార్మిక సొసైటీ అధ్యక్షులు మరికంటి రామలింగం కమిటీ సభ్యులు మరికంటి శ్రీనివాసరావు మరికంటి హనుమంతరావు మరికంటి బుచ్చిబాబు వత్సవాయి ఉపేందర్ వట్టికుట్టి నాగేశ్వరరావు మరికంటి నాగేశ్వరరావు మరికంటి విజయ్ బాబు బెల్లంకొండ నాగేశ్వరరావు మరికంటి శ్రీనివాసరావు బెంది వెంకటేశ్వర్లు సురుగు నరసింహారావు ఇంకా అనేకమంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ఠాపన...

- **వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కవంపల్లి...**



**తిమ్మాపూర్,మే04:** తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని శ్రీ భవాని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు మంత్రోచ్చారణల మధ్య దీవెనలిచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్ తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ మాజీ అధ్యక్షుడు మోరపెల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, సిరిగిరి రంగారావు, కొండల్ రావు, కాసర్ల సంపత్, గంకిడి లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి,పోలు రాము, రమేష్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జిగా బొమ్మ శంకర్ గౌడ్



**చిట్యాల, మే 4 :** బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జీగా చిట్యాల మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బొమ్మ శంకర్ గౌడ్ నియమితులయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ల ఆదేశాల మేరకు బొమ్మ శంకర్ గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా నియామకం చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బొమ్మ శంకర్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 40 దశాబ్దాలుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న అలుపెరుగని పోరాటాల ఫలితమే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టి..విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ..అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి..బిల్లును ఆమోదింపజేసి..దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బీసీల పోరుగర్జనకు హాజరై..కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో దేశవ్యా ప్తంగా చేస్తున్నటువంటి పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి జనగణనలో..కులగణన చేస్తామని ప్రకటించడాన్ని ఆయన హర్షించారు. కులగణన చేసిన తర్వాత బీసీలకు జనాభా ప్రాతిపదికన చట్టసభలలో విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో వాటా కల్పిస్తామని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. తన నియామకానికి సహకరించిన బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అటవీ, పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వలబోజు నరేష్, బత్తిని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్‌ల మహనీయులకు 38వ జ్ఞానమాల



**జవహర్ నగర్, మే 4 :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల మహనీయులకు 38వ జ్ఞానమాల కార్యక్రమం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాదిగ సంక్షేమ సమితి అధ్యక్షులు భైరపాక జేసుదాస్ చక్రవర్తి హాజరై అంబేద్కర్ మహనీయులకు పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కంకనబద్దులు కావాలి మనిషిని మనిషిగా చూడాలని అన్నారు కొందరి స్వార్ధ ప్రయోజనాల కోసం మత విద్వాంశాలు రెచ్చగొట్టేలా చేస్తున్నారు ఆలా జరగకుండా పోలీసు రక్షణ వ్యవస్థ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో స్వేచ్ఛ స్వతంత్రపు హక్కు అందరికి ప్రాథమిక హక్కులు కలిగి ఉన్నాయి ఆర్టికల్ 25 నుండి 28 వరకు మత స్వేచ్ఛ ఎవరి మతాన్ని వారు ప్రచారం చేసుకోవచ్చని భారత రాజ్యాంగం తెలుపుతుంది. భారత రాజ్యాంగంలో సమానత్వం ఉంది కానీ సమాజంలో లేదన్నాడు. కానీ ఇక్కడ కొందరి స్వార్ధ రాజకీయ స్వలాభం కోసం దళితుల నే టార్గెట్ చేస్తూ దళితులపై దాడులు, దళిత క్రైస్తవులకు. రిజర్వేషన్ వర్తించదు అని చట్టాలు తీసుకురావడం అనేది రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. అంతేకాకుండా చట్టం ఎవరికి చుట్టం కాదు కాబట్టి,చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోకుండా చట్టానికి విరుద్ధంగా దౌర్జన్యాలకు పాల్పడుతున్నటువంటి వారికి తెలంగాణ పోలీస్ వ్యవస్థ బాధ్యత వహించాలని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి కోరినారు ఈ కార్యక్రమంలో కళాకారులు గద్దం గిరి, గాదే రమేష్, రామచందర్, పరమేష్, సాయన్న, ఆంజనేయులు, రషీద్ ద్రవిడ పాల్గొన్నారు.



# గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

- సొసైటీ ఎన్నికలు పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే నిర్వహించాలి
- ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ఈ నెల చివరి వారంలో సంఘం జిల్లా మహాసభలు
- GMPS జిల్లా ప్రధాన కార్యదర్శి కాడ బోయిన లింగయ్య



**పరకాల, మే 4 :** గ్రామీణ గొర్ల మేకల పెంపకం దారుల సహకార సంఘాలకు పాత పద్ధతిలోనే పశుసంవర్ధక శాఖ ఆధీనంలో నిర్వహించాలని, ప్రభుత్వం గొల్ల కురుమలకు రూ. 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడుత గొర్రెల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామిని అమలు చేయాలనీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అమర దామం లో గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం మండల కమిటీ సమావేశం జిల్లా బండారి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య హాజరై మాట్లాడుతూ.. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం యాదవ్, కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో యాదవ్, కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు. అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం గొర్రెలివ్వకుండా డి.డి.ల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. పశు వైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదని, రెండేండ్ల నుండి కనీసం నట్టల మందులు కూడా ఇవ్వటంలేదని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు వీధి కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నాయన్నారు. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయని, రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్రేషియో ఇవ్వడంలేదని, రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయని, మహబూబ్ నగర్ లో ఉన్న దక్కని జాతి గొర్రెల పరిశోధన కేంద్రం భూములు ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయిస్తూ దాన్ని మూసివేసే కుట్రలు చేస్తున్నారని, యాదవ్, కురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదని, ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించలేదని, ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరికి కలిసే అవకాశం ఇవ్వటం లేదని, శాఖకు శాశ్వత డైరెక్టర్ ని, ఇతర అధికారులను నియమించడం లేదని, సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్ల కాపరులున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈనెల చివరి వారంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాలుగో మహాసభలు హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగుతాయని అన్నారు. సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించాలని సంఘం జిల్లా కార్యదర్శి కాడ బోయిన లింగయ్య పెంపకం దారులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సొసైటీ జిల్లా డైరెక్టర్ బండారి నారాయణ మాట్లాడుతూ.. గొర్ల మేకలకు సంవత్సరానికి నాలుగు సార్లు మెత్తగా మందులు వేస్తామని ఇప్పటివరకు నతల మందులు వేయకపోవడం సరైనది కాదని అన్నారు. దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ ద్వారా రెండవ విడుత గొర్రెల పంపిణీ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని, సబ్సిడీ మీద జీవాలకు దాణా సరఫరా చేయాలి, తగినన్ని నిధులు కేటాయించి అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ మూడు నెలలకోసారి నట్టల నివారణ మందులు తాగించాలని, అన్ని రకాల మందులు, వాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని, పశువైద్యశాలల పని వేళలు ఉదయం 7గం?లనుండి ప్రారంభించేలా మార్పులు చేయాలని, 50సం.ఎలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5,000/-ల పించన్ ఇవ్వాలని, వివిధ ప్రమాదాలలో చనిపోతున్న గొర్రెల కాపరులకు 10 లక్షల ఎక్స్రేషియో చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వ ఎన్.ఎల్. ఎం. పథకంలో గొల్ల,కురుమ యువతకు 50శాతం రిజర్వేషన్తో గొర్రెల ఫామ్స్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని, పాలమూరు గొర్రెల పరిశోధనా కేంద్రానికి 200 ఎకరాల స్థలం కేటాయించి అభివృద్ధి చేయాని, పాలన సమయం ముగిసిన సొసైటీలకు అన్నింటికి వెంటనే పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే ఎన్నికలు నిర్వహిచాలని, కొత్త జిల్లాల ప్రతిపాదికన జిల్లా యూనియన్లు విడదీసి రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగళ్ల(సంతల)ను గొర్రెల పెంపకందార్ల సొసైటీలకు కేటాయించాలని తదితర డిమాండ్ల పై భవిష్యత్తులో ఉద్యమించనున్నట్లు పేర్కొన్నారు. సంఘం మండల కార్యదర్శి గంద్రకోటి కుమార్ మాట్లాడుతూ.. గొర్ల కాపల సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పగటిపల్లి సాంబయ్య, కంకణాల రవీందర్, భాష బోయిన శ్రీకాంత్, గంద్రకోటి పవన్కుమార్, సమ్మయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరా ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చిట్యాల,మే 4:** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం( ఫస్ట్ ఇయర్ ) చదివేందుకు ఈనెల 5వ తారీఖు నుండి 20 తారీకు వరకు ఆన్లైన్లో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ అన్నారు దరఖాస్తుదారులు http/183.82.97./mstg/1styear admin / అనే వెబ్సైట్ను సంప్రదించాలని అన్నారుగ్రూపులు MPC BIPC CEC గ్రూపులలో 40 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు అడ్మిషన్లు పొందవచ్చు అని తెలిపారు బాలికలకు ప్రత్యేకమైన ఆస్టల్ సౌకర్యం ఉందని అన్నారు అవకాశాన్ని మండలంలోని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థుల యొక్క సర్టిఫికెట్ల పరిశీలన ధ్రువీకరణ ప్రక్రియ ఈనెల 21నుండి 31 వరకు కొనసాగుతుందని విద్యార్థిని విద్యార్థుల ఎంపిక ప్రభుత్వ నియమనిబంధనలు రిజర్వేషన్ మెరిట్ ఆధారంగా ఉంటుందని ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉచిత యూనిఫాం ఉచిత నోట్ బుక్స్ టెక్స్ బుక్స్ మరియు ఈసెట్ నీట్ కోచింగ్ కేరిర్ కౌన్సిలింగ్ స్కాలర్షిప్స్ సౌకర్యాలు ఉంటాయని అన్నారు

## ఐకెపి సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి

**నర్సంపేట, మే 04 :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ అకాల వర్షాలు పడుతున్న సందర్భంగా రైతులు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు ఐకెపి సెంటర్లో వరి ధాన్యం మ్యచర్ కోసం వరి ధాన్యాన్ని అరబెట్టు కోవాలని, రైతులు వర్ష ప్రభావం ఉండటంతో జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి. శ్రీనివాస్ ,సెక్రెటరీ రెడియా మరియు రైతులు పాల్గొన్నారు.



## మేం ఎంతో మాకు అంత.. వచ్చిన నాడే బీసీలకు నిజమైన న్యాయం

- బీసీ రాజ్యాధికార సమితి నాయకులు విద్యం రాజగోపాల్

**హనుమకొండ మే 4:** కులగణన చేస్తాము ,అనగానే మన బీసీ లు సంబరపడి, సంతోషాలు వ్యక్త పరిచి ప్రభుత్వాలను అభినందించడం వరకు సంతోషదాయకమే.. కానీ, అసలు కథ ముందు ఉంది. కులగణన అవ్వగానే మనమెంతో అంత వాట మనకు ఇవ్వడానికి వారంతట వారు (అగ్రవర్ణాలు) అడ్డుపడే అవకాశం ఉందని, ఎందుకంటే వారి అధికారాన్ని మనకు ఇవ్వడానికి వెనుకాడి, సవాలక్ష కారణాలు వెతుకుతూ జాప్యం చేస్తూ పోతారని, అలా కాకుండా కేంద్ర ప్రభుత్వం పక్కాగా గణన చేసి, మేమెంతో మాకు అంత వచ్చిన నాడే నిజమైన న్యాయం బీసీలకు జరుగుతుందని బీసీ రాజ్యాధికార సమితి నాయకులు విద్యం రాజగోపాల్ ఒక ప్రకటనలో అన్నారు. మనం సంఘటితం అయి పోరాడితే మాత్రమే మన లక్ష్యము రాజ్యాధికార సాధన వైపు అడుగులు పడి, ఈ అగ్రవర్ణాలు తప్పని పరిస్తితి కల్పిస్తే, బతుకుతే బల్సాకు తిన్నొచ్చు , లాంటి పరిస్థితుల్లో మాత్రమే, కులగణన తదుపరు చట్ట సభలో మన వాట ఇవ్వడానికి, అగ్రవర్ణాలు అంగీకరిస్తాయే తప్ప చేయరు. ఇప్పటి వరకూ మనకు తెలంగాణలో 119 లో ఎస్సీ 19 ఎస్టి 12 మంది ఎమ్మెల్యే లు పోగా మిగిలిన సీట్లు 88 సుమారు 60మంది బీసీ ఎమ్మెల్యే లు మన జనాభా నిష్పత్తి ప్రకారం రావాలి, మిగిలిన జనరల్ సీట్లో కూడా మన బీసీ లు నిలబడాలని, మిగిలిన 28లో సీట్లలో జనాభా మనదే కావున 88 బిసి ఎమ్మెల్యేలు మన తెలంగాణ అసెంబ్లీ లో ఉండాలని, అప్పుడే మెజారిటీ ప్రజల ప్రభుత్వము, ప్రజా ప్రభుత్వం వస్తుంది. అందుకే బీసీలు ఐకమత్యమై, కుల గణన పూర్తి అయిన వెంటనే, మనమెంతో మనకంతా, వాటప్రకారం, అసెంబ్లీ, పార్లమెంట్ లోకల్ బాడీ, లో చట్ట బద్ద రిజర్వేషన్,సాధించాలంటే, మనము కులగణన కంటే ముందే అనగా ఇప్పటి నుండే చట్టబద్దత పైన పోరాడ వలసిన సమయం ఆసన్నమైంది. బిసి లారా మేల్కొని, సంఘటితం కోవాలి, బావి తరాల కోసం ముందుకు కదలాలి. ఊరు వాడ , గ్రామం, మండల, నియోజక వర్గ, జిల్లాస్థాయి, సభ్యత్వం చేసుకొని, కమిటీ నిర్మాణం చేసుకొని, నాయకత్వ లక్షణాలను, అలవరుచుకొని, రాజకీయ నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది. నాయకులు కావడానికి , వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్స్ లో ప్రతి చోట నిలబడి నాయకులు గా ఎదగాలి. ఎవరి మోచేయి కింది నీళ్లు తాగకుండా, మనము స్వయంగా ,రాజ్యాధికార దిశగా కదలాలి. రాజ్యాధికార చరిత్ర పుటల్లో మనము నిలిచే విధంగా, అంకిత భావంతో,పోట్లాడాలి. జై బీసీ జై జై బీసీ. సంఘటితం మన లక్ష్యం.రాజ్యాధికారం మనది. మనం రాజులం గులాములం కాకూడదని, అగ్రవర్ణాలకు డబ్బు మాత్రమే ఉంది, ఓట్లు లేవు, మన బీసీ ఓట్లు కొని మనల్ని , బానిసలు, చేస్తున్నారని విమర్శించారు. బీసీల ఓట్లు మనవే రాజ్యాధికారం నాదే.. అనే విధంగా బీసీలమందిరం ఐక్యంగా ముందు కదిలినప్పుడే మన రాజ్యాధికారం మనకు దక్కుతుందని రాజగోపాల్ విశ్వాసం వ్యక్తం చేశారు.



## కొత్తూరులో బడిబాట - గ్రామసభ

- ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి





**ఖానాపూర్, మే 04, :** కొత్తూరు పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామ సభ కొత్తూరు గ్రామపంచాయతీ ఆవరణలో జడ్పీఎచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ గ్రామ సభలో కొత్తూరు గ్రామంలోని బడి ఈడు గల వారిని కొత్తూరు పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులు తీర్మానించడం జరిగింది. హై స్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు స్వప్న , ప్రైమరీ స్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు శారద ,ప్రైమర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర స్వామి ఉపాధ్యాయ బృందం,పాఠశాల అభివృద్ధి కమిటీ కన్వీనర్లు మోతిలాల్ సార్, చంద్రమౌళి సార్,గ్రామపంచాయతీ సెక్రటరీ స్రవంతి గారు రాజకీయ ప్రతినిధులు ఆరే సంపత్, కోరే రాము, భాష బోయిన వెంకటే శ్వర్లు, జై భీమ్ యూత్ అధ్యక్షులు వినోద్, జనతా యూత్ సభ్యులు నరేందర్, చేగువేరా యూత్ సభ్య లు, గణపతి సెంటర్ ప్రతినిధులు పోతురాజు కుమార్,అంగన్వాడి టీచర్ సంపూర్ణ, మహిళా సంఘాల వారు గ్రామ యువత గ్రామ పెద్దలు పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఆరోమా ది కేఫ్ యువతకు ఆకర్షణగా నిలుస్తుంది

- అందరి చూపు అరోమా ది కేఫ్ వైపై
- అరోమా కేఫ్‌ను అట్టహాసంగా ప్రారంభించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూరు ప్రతినిధి,మే 4 :** వరంగల్ – ఖమ్మంజాతీయ రహదారి వరంగల్ వైపు డివైడర్ చివరణ తోరూర్ పట్టణంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించబడిన ఆరోమా ది కేఫ్ ను పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కేఫ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ప్రాంతీయ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తున్నారు అని అన్నారు.ఆరోమా ది కేఫ్ వంటి ఆధునిక కేఫ్‌లు గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వినోదానికి, విశ్రాంతికి ఒక మంచి వేదికగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. చిన్న స్థాయి పరిశ్రమలు, వ్యాపారాలు ఎదగాలంటే ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు సామాజిక భాగస్వామ్యంతో ముందుకు సాగాలని తెలిపారు.కేఫ్ యాజమాన్యాన్ని అభినందించిన వారు, ఇలాంటి ఆధునికతను గ్రామీణ స్థాయిలో తీసుకురావడం అభినందనీయమైన విషయం. యువతకి స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. మరిన్ని ఇలాంటి వ్యాపారాలు ప్రారంభమై, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్, పట్టణ, మండల, అధ్యక్షులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, కేఫ్ యాజమాన్యం, యువత, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేఫ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఆకర్షణీయమైన ఆఫర్లు, ప్రత్యేక డిశ్‌లను అందుబాటులో ఉంచినట్లు ఆనందపు సాయి( బబ్బులు). పడాల ప్రవీణ్, ముఖేష్ రెడ్డి అరోమా ది కేఫ్ నిర్వాహకులు తెలిపారు.. అన్ని రకాల తినుబండారాలు ఉండటంతో తొర్రూరు పట్టణంలో ఈ కేకు ఎంతో ఆకర్షణగా నిలుస్తుందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. యువతి యువకులకు ఎంతో ఆకర్షణగా వి శ్రాంతమైన ప్రదేశంలో రం గురంగుల వెలు గుల మధ్య సాయంత్రం వేళ చల్లగాలిలో అరోమాది కేఫ్ అందాలే వేరని అంటున్నారు కొందరు యువత.



ఈ కార్యక్రమంలో తోరూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ రెడ్డి, తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, తోరూర్ మున్సిపల్ కార్యాలయం మాజీ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి తోపాటు స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు,కేఫ్ యాజమాన్యం,యువత, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేతిరెడ్డి ఎంట్రీ.. పోలీసులకు పనే



**అనంతపురం:**ఉమ్మడి అనంతపురం జిల్లా తాడిపత్రి నియో జకవర్గంలో రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. గత ఏడాది ఎన్ని కల అనంతరం.. చోటు చేసుకున్న పరిణామాలు.. మధ్యలో జరి గిన రాజకీయ దుమారం వంటివాటిని దృష్టిలో పెట్టుకుని.. పోలీసులు ఇక్కడ వైసీపీ నాయ కుడు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై నియో జక వర్గం నుంచి బహిష్కరణ వేటు వేశారు. దీంతో దాదాపు 7-8 మాసాలుగా కేతిరెడ్డి హైదరాబాద్ లో ఉంటు న్నారు.ఏదైనా అవసరమై.. ఆయన నియోజకవర్గానికి రావాలని అనుకున్నా ముందుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి ప ర్మిషన్ తీసుకుని అవసరమైన పనులు చక్కబెట్టుకుంటున్నారు. మళ్లీ ఆవెంటనే ఆయన నియోజక వర్గం వీడి వచ్చేస్తున్నారు. గత ఏడాది ఎన్నికల సమయంలో చేసిన సవాళ్లు.. జేసీ బ్రదర్స్‌వర్సెస్ కేతిరెడ్డికి మధ్య ఉన్న పొలిటికల్ వైరల్ కారణంగా.. అనేక సందర్భాల్లో నియోజకవర్గంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. దీంతో పోలీసులు ఆయనను బయటకు పంపించారు.అయితే.. తాజాగా హైకోర్టును ఆశ్రయించిన పెద్దారెడ్డి.. కోర్టు నుంచి తనకు అనుకూలంగా తీర్పు తెచ్చుకో గలిగారు. నియోజకవర్గంలో నివసించేందుకు.. అక్కడ నుంచే రాజకీయాలు చేసుకునేందుకు హైకోర్టు పెద్దారెడ్డికి అనుమతి ఇచ్చింది. దీంతో ఇప్పటి వరకు ఎదురు చూసిన కేతిరెడ్డి అభిమానులు.. సంబరా లు చేసుకుంటున్నారు. అయితే.. ఇవి కూడా టీడీపీ నాయకులను కవ్వించేలా ఉంటున్నాయన్న విమ ర్శలు వస్తున్నాయి.అంటే.. కేతిరెడ్డి ఎంట్రీతో మళ్లీ తాడిపత్రి రాజకీయాలు తాటతీసే స్థాయికి చేరుకున్నాయి. నియోజకవర్గం లో ఆయన ఎంట్రీ తో మరిన్నిఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. దీంతో తాజాగా తాడిపత్రిలో 144 సెక్షన్ విధించారు. ఇక, కేతిరెడ్డి ఎంట్రీ నేపథ్యంలో నిలువెత్తు ఫ్లెక్సీలను అభి మానులు ఏర్పాటు చేశారు. అయితే.. ఈ పరిణామాలను జేసీ వర్గీయులు నిశితంగా గమనిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడు ఏం జరుగుతుందన్నది ఉత్కంఠగానే ఉంది.

## డాలర్‌కు షాక్ ఇచ్చిన రూపాయి లాభాల్లో రికార్డు



**అమెరికా:**భారతీయ రూపాయి శుక్రవారం అమెరికన్ డాలర్‌పై తన సత్తా చాటింది. దేశీయ స్టాక్ మార్కెట్లు మంచి లాభాలతో దూసు కుపో తుండటం, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతుండటం, అలాగే భారత్ , అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉండటంతో రూపాయి విలువ ఒక్కసారిగా పెరిగింది.ఇంకా చెప్పాలంటే, ఏప్రిల్ నెలలో మన దేశం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లను సాధించింది. ఏకంగా రూ.2.37 లక్షల కోట్లు వసూలు కావడం నిజంగా గొప్ప విషయం. ఇది గత సంవత్సరం కంటే 12.6 శాతం ఎక్కువ. ఈ భారీ వసూళ్లు మన ఆర్థిక వ్యవస్థ ఎంత బలంగా ఉందో తెలియజేస్తున్నాయి. దీనివల్ల పెట్టుబడిదారుల్లో మరింత నమ్మకం పెరిగింది.అంతేకాదు, విదేశీ పెట్టుబడిదారులు కూడా మన దేశంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఏప్రిల్ 30, 2025న విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఏకంగా రూ.50.57 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. మన దేశీయ పెట్టుబడిదారులు కూడా ఏమీ తక్కువ తినలేదు. వారు ఏకంగా రూ.1,792.15 కోట్ల విలువైన షేర్లను కొన్నారు. ఇది మన ఆర్థిక వ్యవస్థకు మరింత బలాన్నిచ్చింది. ప్రస్తుతం అమెరికా, చైనా మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు కూడా సానుకూలంగా ఉండటంతో రూపాయి విలువ మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.ఈ అన్ని కారణాల వల్ల శుక్రవారం రూపాయి ఒక్కసారిగా 69 పైసలు పెరిగి, ఒక డాలర్‌కు రూ.83.85 వద్ద ట్రేడ్ అయింది. అంతకు ముందు రోజు ముగింపు ధర రూ.84.54గా ఉంది. రోజంతా రూపాయి విలువ రూ.83.76 నుంచి రూ.84.0025 మధ్యలో కదలాడింది. మొత్తానికి చూసుకుంటే..మన దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుండడం, పెట్టుబడులు బాగా వస్తుండటంతో రూపాయి తన పరుగును కొనసాగిస్తోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలం పుంజుకోవడం మన దేశ ఆర్థిక భవిష్యత్తుకు చాలా మంచి సంకేతంగా పరిగణించవచ్చు.

## ఆలయం వద్ద తొక్కిసలాట 6గురు దుర్మరణం



**గోవా:**పర్యాటక ప్రాంతమైన గోవాలో ఘోరం చోటు చేసుకుంది. ఇక్కడి ఒక దేవాలయంలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఆరుగురు దుర్మణం పాలు కాగా.. యాభై మంది గాయ పడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా మారింది. ఈ విషాదకర ఉదంతం శిర్గావ్ లోని లైరాయ్ ఆలయంలో చోటు చేసుకుంది. ఆరుగురు మరణించటంతో పాటు యాభై మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో.. మృతుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు.గోవాలోని శ్రీలైరాయ్ ఆలయంలో ఈ రోజు నుంచి వార్షిక జాతర మొదలైంది. లైరా దేవి ఆలయంలో ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పంచమి రోజున జాతర వైభవంగా జరుగుతుంది. దీనికి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. గోవా నలుమూలల నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చారు.ఈ ఆలయంలో దశాబ్దాలుగా ఒక ఆచారం ఉంది. నిప్పుల మీద నడిచే ఈ ఆచారానికి ఈ తెల్లవారుజామున పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. దీంతో.. రద్దీ ఒక్కసారిగా అమాంతం పెరిగింది. భక్తుల మధ్య చోటు చేసుకున్న తొక్కిసలాటతో గందరగోళ పరిస్థితులు చోటు చేసుకున్నాయి.దీంతో.. ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరణించిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. అత్యవసర సేవల సిబ్బంది.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. జాతర సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు వస్తారన్న విషయం తెలిసినప్పటికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయకపోవటం కూడా ఈ విషాదానికి కారణంగా చెబుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో వారికి స్వీట్ వార్నింగ్ ఇచ్చిన మంత్రి




**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభు త్వం ఇల్లు లేని నిరుపేదల కోసం ఇల్లు కట్టిం చాలన్న లక్ష్యంతో ఇంది రమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసి ందే. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపే దలకు గృహ నిర్మా ణాలను చేపట్టింది. అర్హులైన వారికి ఈ పథకం వర్తించాలని భావించి సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసింది. ఇక ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి శరవేగంగా పనులు జరిగేలా చూస్తోంది.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలుఇక ఈ క్రమంలోనే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకం పైన రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పథకం నిజమైన అర్హులకు మాత్రమే వర్తించాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అందుకే లబ్దిదారుల ఎంపిక నేరుగా వారి వద్దకే వెళ్లి చేసినట్టు ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎక్కడ ఎటువంటి తప్పు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఇంజనీర్ లది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.న్యాక్ లో శిక్షణ పూర్తి చేసుకున్న 390 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు రిజిస్ట్రేషన్ శాఖలో పదోన్నతి లభించగా, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆయన రిజిస్ట్రేషన్ శాఖలో పదోన్నతి పొందిన ఇంజనీర్లు గృహనిర్మాణశాఖ కు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.తప్పు జరిగితే కఠిన చర్యలుఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో తప్పు జరిగింది అని తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఈ మేరకు త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్ ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఎక్కడైనా తప్పు జరిగినట్టు తెలిస్తే ఎవరైనా సరే తక్షణం ఆ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం నిరుపేదలకు అందించే ఏ పథకం అయినా పారదర్శకంగా అమలు జరగాలని చూస్తున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజలకు రేషన్ రెడీ చేసుకోమని పాక్ ప్రభుత్వం ఆర్డర్లు



**న్యూఢిల్లీ:**పహల్గాంలో అమాయక పర్యాటకులను దారుణంగా చంపేసిన ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధం వస్తుందేమో అనే భయం అందరిలోనూ నెలకొంది. ఆ దెబ్బకు గట్టిగా బదులివ్వాలని ఇండియా కూడా రెడీ అవుతుంది. సైనిక చర్య తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలోనే ఇండియా చాలా స్ట్రాంగ్ డెసిషన్లు తీసు కుంటూ పాకిస్తాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ బోర్డర్‌లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎల్వోసీ దగ్గర పాక్ సైనికులు పదే పదే కవ్వింపు చర్యలకు దిగుతు న్నారు. కుప్వారా, బారాముల్లా, పూంచ్, అక్నూర్, నౌషేరా సెక్టార్లలో పాక్ బలగాలు చేస్తున్న ఆగడాలను ఇండియా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. ఇక ఇండియా తమపై యుద్ధానికి వస్తుందనే భయంతో పాకిస్తాన్ ఒకవైపు తన సైన్యాన్ని సిద్ధం చేసుకుంటూనే మరోవైపు అక్కడి ప్రజలకు కూడా కొన్ని ముఖ్యమైన సూచనలు చేస్తోంది.పాక్ ప్రజలకు ఏం చెప్పారంటే?పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ఇండియా దాడి చేస్తుందనే భయంతో పాక్ అక్కడి ప్రజలకు సైనిక శిక్షణ ఇస్తోంది. అంతేకాదు, పీఓకేలో బంకర్లను కూడా రెడీ చేస్తున్నారు. ఏ క్షణమైనా ఇండియా దాడి చేసే అవకాశం ఉందని అక్కడి ప్రజలకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, మందులు సిద్ధం చేసుకోవాలని పాకిస్తాన్ ప్రభుత్వం ఆర్డర్ వేసింది.మదర్సాలపై దాడి చేస్తారని టెన్షన్‌ఇంకా, యుద్ధానికి కూడా రెడీగా ఉండాలని అక్కడి ప్రజలకు చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఉగ్రవాదుల శిక్షణ శిబిరాలకు అడ్డాగా మారిందని ఇండియా భావిస్తోంది. అందుకే ఆ మదర్సాలపై ఇండియా టార్గెట్ చేస్తుందని పాకిస్తాన్ భయపడుతోంది.చిన్న పిల్లలకు కూడా ఆయుధ శిక్షణపాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని దాదాపు వెయ్యి మదర్సాలను పది రోజుల పాటు మూసేశారు. పీఓకేలో పిల్లలకు కూడా పాకిస్తాన్ ఆయుధ శిక్షణ ఇస్తోంది. ఇది నిజంగా చాలా ఆందోళన కలిగించే విషయం. ఏదేమైనా భయం గుప్పిట్లో ఉన్న పాకిస్తాన్ యుద్ధం వస్తుందనే టెన్షన్‌లో పీఓకేలోని తమ ప్రజలకు కీలక ఆదేశాలు జారీ చేసింది.

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా తీసుకుంటున్న చర్యలు పాకిస్తాన్‌ను బాగా భయపెడుతున్నాయి. తమ భూభాగంపై ఇండియా దాడి చేస్తుందేమో అనే భయంతో అక్కడి ప్రభుత్వం ప్రజలను సిద్ధం చేస్తోంది. రెండు నెలలకు సరిపడా రేషన్ సిద్ధం చేసుకోమని చెప్పడం, బంకర్లు తవ్వించడం, సైనిక శిక్షణ ఇవ్వడం చూస్తుంటే, పాకిస్తాన్ నిజంగానే యుద్ధం వస్తుందని భయపడుతున్నట్లుంది. మరోవైపు, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను ఉగ్రవాదుల స్థావరంగా ఇండియా భావిస్తోంది. ఒకవేళ ఇండియా సైనిక చర్యకు దిగితే, ఆ ప్రాంతంలోని ఉగ్ర శిబిరాలను టార్గెట్ చేసే అవకాశం ఉంది. అందుకే పాకిస్తాన్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. అయితే, చిన్న పిల్లలకు ఆయుధ శిక్షణ ఇవ్వడం అనేది చాలా ప్రమాదకరమైన విషయం. ఇది ఉగ్రవాదాన్ని మరింత పెంచే అవకాశం ఉంది.

# సరదా కోసం కొండెక్కితే కోట్ల నిధి దొరికింది



**హైదరాబాద్ :**ప్రకృతి ఒడిలో ఆహ్లాదంగా గడుపుదామని పర్వతం పైకి హైకింగ్‌కు వెళ్లిన ఇద్దరు ఔత్సాహికులకు ఊహించని అదృష్టం వరించింది. చెక్ రిపబ్లిక్‌లోని ఈశాన్య పర్వత ప్రాంతాల్లో వారికి కోట్లాది రూపాయల విలువైన నిధి లభించింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం ఈ ఘటన వెలుగు చూసింది.చెక్ రిపబ్లిక్‌లోని సుందరమైన పోడ్కర్కోనోసి పర్వతాల్లో ఇటీవల ఇద్దరు పర్యాటకులు హైకింగ్ చేస్తూ వెళ్లారు. అలా వెళు ్ఠండగా వారికి ఒక ప్రాంతంలో 598 బంగారు నాణేలు, విలువైన ఆభరణాలు, పొగాకు సంచులు కనిపించాయి. ఒక్కసారిగా అన్నింటినీ చూసిన ఆ పర్యాటకులు ఆశ్చర్యంతో నివ్వెరపోయారు.వెంటనే వారు ఈ విషయాన్ని అధికారులకు తెలియజేశారు. ప్రస్తుతం ఈ నిధి మొత్తం ఈస్ట్ బొహెమియన్ మ్యూజియంలో భద్రపరచబడింది. ఈ అద్భు తమైన ఆవిష్కరణ ఫిబ్రవరి నెలలో జరిగినప్పటికీ, మ్యూజియం అధికారులు తాజాగా ఈ విషయాన్ని వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న బంగారు నాణేలు సుమారు 1808 కాలం నాటివిగా గుర్తించారు. ఈ నాణేలు ఫ్రాన్స్, బెల్జియం, ఒట్టోమాన్ సామ్రా జ్యం వంటి వివిధ ప్రాంతాలకు చెందినవిగా నిర్ధారించారు. వీటిని 1921 తర్వాత, బహుశా సుమారు వంద సంవత్సరాల క్రితం ఏదైనా అనిశ్చిత పరిస్థితుల్లో భూమిలో దాచిపెట్టి ఉండ వచ్చని అధికారులు భావిస్తున్నారు.మ్యూజియం ఉన్నతాధికారి ఒకరు ఈ విషయంపై మాట్లాడుతూ, "హైకర్స్ ఆ సంపదను మాకు చూపించినప్పుడు నేను తీవ్రంగా ఆశ్చర్యపోయాను. వీటిని ఇంకా సమగ్రంగా విశ్లేషించాల్సి ఉంది. అయితే, ప్రాథమిక అంచనా ప్రకారం, ఈ విలువైన లోహాల విలువ దాదాపు రూ.2.87 కోట్లు (340,000 డాలర్లు) ఉండవచ్చు" అని తెలిపారు. విలువైన వస్తువులను నిధుల రూపంలో భూమిలో దాచిపెట్టడం అనేది చరిత్రపూర్వ కాలం నుంచి ఉన్న ఆచారమేనని, అనిశ్చిత పరిస్థితుల్లో భద్రత కోసం దాచి, తర్వాత తీసుకోవాలనే ఉద్దేశంతో ఇలా చేసి ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీలు ఈ నిధిని దాచి ఉండవచ్చనే వాదన కూడా ప్రచారంలో ఉంది.కాగా చెక్ రిపబ్లిక్ చట్టాల ప్రకారం, ఇలాంటి నిధులు లభించినప్పుడు, వాటి విలువలో పది శాతం వరకు నిధిని కనుగొన్న వ్యక్తులకు లభించే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రకృతిని ఆస్వాదిద్దామని వెళ్లిన వారికి ఈ విధంగా కోట్లలో నిధి లభించడం నిజంగా అపూర్వమైన సంఘటన అని చెప్పవచ్చు.

# తెలియదు.. మరచిపోయా.. గుర్తులేదు లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి



**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజ్ కేసిరెడ్డిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు రెండో రోజు ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో ఏ8 చాణక్యను సైతం ప్రశ్నిస్తున్నారు. ఏ1 కేసిరెడ్డిని వారం రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం జైలు నుంచి తమ కస్టడీకి తీసుకున్న సిట్ కేసిరెడ్డిని అన్ని విధాలుగా విచారిస్తోంది.లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి అన్నీ తానై దందా నడిపినట్లు సిట్ పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే తనకేం తెలియదని, స్కాంతో తనకు సంబంధం లేదని కేసిరెడ్డి వాదిస్తున్నట్లు సమాచారం. అయితే పోలీసులు తమ వద్ద ఉన్న ఆధారాలు, కాల్ డేటా, బ్యాంకు లావాదేవీల స్టేట్‌మెంట్లను చూపి కేసిరెడ్డితో మాట్లాడిస్తున్నారు. పోలీసుల ప్రశ్నలకు నిందితుడు కేసిరెడ్డి సరైన రీతిలో సమాధానాలు చెప్పడం లేదని అంటున్నారు.ఇక ఇదే సమయంలో ఏ8 చాణక్యను సైతం పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నిందితులు ఇద్దరిని కలిపి విచారిస్తున్నారా? లేక వేరువేరుగా ప్రశ్నిస్తున్నారా? అనే విషయమై స్పష్టత రావాల్సివుంది. కస్టడీలో కేసిరెడ్డి చెప్పే సమాచారం కేసు విచారణకు కీలకంగా మారుతుందని సిట్ అధికారులు చెబుతున్నారు. స్కాం ఎలా చేసింది? డబ్బు ఎలా తీసుకుని, ఎక్కడికి చేర్చింది? అనే విషయాల చుట్టూనే ఎక్కువ ప్రశ్నలు అడుగుతున్నట్లు చర్చించుకుంటున్నారు. అయితే కేసిరెడ్డి మాత్రం అందరు నిందితులు చెబుతున్నట్లే తెలియదు, మరచిపోయా, గుర్తులేదు అన్న పదాలనే వల్లె వేస్తున్నట్లు చెబుతున్నారు.మరోవైపు కేసిరెడ్డి విచారణ అప్డేట్స్ కోసం కేసులో మిగిలిన నిందితులు, ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కేసిరెడ్డి నోరు విప్పితే పెద్ద వికెట్లకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందని చర్చించుకుంటున్నారు. ప్రధానంగా మాజీ సీఎం జగన్ ప్రభుత్వంలో ఆయన కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, ఓఎస్డీగా పనిచేసిన క్రిష్ణమోహన్ రెడ్డి, భారతీ సిమెంట్స్ ప్రతినిధి బాలాజీ గోవిందప్పను అరెస్టు నుంచి మినహాయించలేమని కోర్టు తేల్చిచెప్పడంతో వారి పరిస్థితి ఏంటన్న చర్చ జరుగుతోంది. మొత్తానికి కేసిరెడ్డి విచారణ జరుగుతుండగానే మిగిలిన నిందితులను అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

# పాక్‌కు దిమ్మతిరిగే షాక్ దిగుమతులపై భారత్ పూర్తి నిషేధం



**న్యూఢిల్లీ:**పహల్గాంలో టూరిస్టుల మీద ఉగ్రవాదులు దాడి చేసిన సంగతి తెలిసిందే. దానితో ఇండియాకు పాకిస్తాన్ కు మధ్యలో మంటలు రాజుకున్నాయి. అప్పటినుంచే మనోళ్లు పాక్‌తో అన్ని దౌత్య సంబంధాలు తెంచుకున్నారు. ఇప్పుడు తాజాగా ఇంకో పెద్ద షాక్ ఇచ్చారు. పాకిస్తాన్ నుంచి వచ్చే ఏ ఒక్క వస్తువునూ దిగుమతి చేసుకోకూడదని తెగేసి చెప్పేశారు. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ దీనికి సంబంధించి ఒక ఆర్డర్ కూడా పాస్ చేసింది. మన దేశ భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. పాకిస్తాన్ నుంచి మన దేశానికి వచ్చే అన్ని రకాల సరుకులపై ఈ నిషేధం వర్తిస్తుందట."పాకిస్తాన్‌లో తయారయ్యే లేదా అక్కడి నుంచి ఇండియాకు వచ్చే ఏ ఒక్క వస్తువును కూడా డైరెక్ట్‌గా కానీ, ఇన్ డైరెక్ట్‌గా కానీ దిగుమతి చేసుకోం. ఇదివరకే పర్మిషన్ ఉన్నా సరే, ఫ్రీగా వచ్చేవి అయినా సరే పాకిస్తాన్ నుంచి ఏమీ రానివ్వం. ఈ రూల్ ఇప్పుడే అమల్లోకి వస్తుంది. మళ్లీ చెప్పేంత వరకు ఇట్లానే ఉంటుంది. ఒకవేళ ఎవరికైనా ఏమైనా మినహాయింపులు కావాలంటే, ముందుగా ఇండియా గవర్నమెంట్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలి" అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ ఆర్డర్‌లో తేల్చి చెప్పింది.ఇండియా, పాకిస్తాన్ మధ్య జరిగే వ్యాపారానికి ఒకే ఒక దారి ఉండేది. అదే అటారీ-వాఘా బోర్డర్. దాన్ని కూడా ఎప్పుడో మూసేశారు. ఇక 2019లో పుల్వామాలో బాంబు పేలుడు జరిగినప్పటి నుంచే పాకిస్తాన్ నుంచి మనం చాలా తక్కువ వస్తువులు తెచ్చుకుంటున్నాం. పాక్ వస్తువులపై మన గవర్నమెంట్ ఏకంగా 200 శాతం ట్యాక్స్ వేసింది. కొన్ని రకాల మందులు, పండ్లు, నూనె గింజలు లాంటి కొన్నే తెచ్చుకుంటున్నాం. లెక్కల ప్రకారం చూసినా ఈ దిగుమతులు చాలా తక్కువే. 2024-25లో ఇండియా నుంచి పాకిస్తాన్‌కు దాదాపు 447.65 మిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి కాగా, అక్కడి నుంచి మనం తెచ్చుకున్నది కేవలం 0.42 మిలియన్ డాలర్ల విలువైన సరుకులు మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా ఇండియా చేసే బిజినెస్‌లో ఇది కేవలం 0.1 శాతం మాత్రమే.ఈ బిజినెస్ విలువ తక్కువే అయినా పాకిస్తాన్‌లోని కొన్ని కంపెనీలు మాత్రం ఇండియాకు చేసే ఎగుమతుల మీదనే బతుకుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహాల మిశ్రమాలు, మినరల్ ఫ్యూయల్స్, నూనె పదార్థాలు, కొన్ని రకాల పిండి పదార్థాలు, గమ్, ఎంజైమ్స్, రంగులు, మసాలా దినుసులు లాంటివి మనం తెచ్చుకునే వాటిలో ఉన్నాయి. ఇప్పుడు ఇండియా వాటిని కూడా బంద్ చేయడంతో పాక్‌లో ఆ బిజినెస్‌లు మూతపడే ప్రమాదం ఉంది. ఇంకోవైపు, పాకిస్తాన్ జెండా ఉన్న ఓడలు ఇండియా పోర్టుల్లోకి రావడానికి కూడా మన గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వలేదు. ఈ రూల్ కూడా ఇప్పుడే అమల్లోకి వస్తుందని చెప్పారు. అంతేకాదు, ఇండియా ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని తేల్చి చెప్పారు. అంటే ఇక మీదట సముద్రం ద్వారా కూడా వాళ్లకి మనకి ఎలాంటి సంబంధం ఉండదు.

# గండం గట్టెక్కింది శ్రీవారి సన్నిధిలో విజయసాయిరెడ్డి



**తిరుమల:**వైసీపీ మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించు కున్నారు. ఉదయాన్ని సతీసమేతంగా శ్రీవెంకటేశ ్వరస్వామిని దర్శించుకున్న సాయిరెడ్డి దేవుడికి తలనీలాలు సమర్పించారు. ఆకస్మాత్తుగా రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన సాయిరెడ్డి ప్రస్తుతం లిక్కర్ స్కాంలో నిందితుడిగా అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ పోలీసులు నిందితులను వరుసగా అరెస్టు చేస్తుండగా, సాయిరెడ్డి విషయంలో ప్రస్తుతం ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. ఈ పరిస్థితుల్లో ఆయన శ్రీవారిని దర్శించుకోవడం చర్చనీయాం శమవు తోంది.ఆపద మొక్కులు వాడని శ్రీవారిపై భక్తులకు నమ్మకం. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో తనను గండెం నుంచి గట్టెక్కించాలని మాజీ ఎంపీ కూడా మొక్కులు చెల్లించుకు న్నారా? అనే చర్చ జరుగుతోంది. ఎన్నడూ లేనట్లు సాయిరెడ్డి ఆకస్మాత్తుగా శ్రీవారిని దర్శించుకోవడం, తలనీలాలు సమర్పించడం గమనార్హం. లిక్కర్ స్కాంలో 5వ నిందితుడిగా సాయిరెడ్డిని పోలీసులు గుర్తించారు. అయితే విచారణలో తాను పూర్తిగా పోలీసులకు సహకరిస్తానని సాయిరెడ్డి చెబుతుండటంతో ఆయన అరెస్టు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు.ప్రస్తుతం లిక్కర్ స్కాంలో ఏ1 కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డితో సహా పలువురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో కీలక నిందితుడిగా పోలీసులు అనుమానిస్తున్న రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం ముందస్తు బెయిల్ పై ఉన్నారు. మిగితా నిందితుల అరెస్టుకు సిట్ వేగంగా కదుపుతుండగా, సాయిరెడ్డి కనీసం ముందస్తు బెయిలుకు కూడా దరఖాస్తు చేయలేదు. ఈ పరిస్థితుల్లో సిట్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తి రేపుతోంది.ఇలాంటి పరిస్థితుల్లో సాయిరెడ్డి తిరుమల రావడం చర్చనీయాంశమవుతోంది. రాజకీ యాలకు బైబై చెప్పిన సాయిరెడ్డి మళ్లీ రాజకీయాల్లోకి వస్తారని కొద్దిరోజులుగా ప్రచారం జరిగింది. ఆయన బీజేపీ తరఫున రాజ్యసభకు వెళతారని కూడా చర్చ నడిచింది. అయితే ఆయన స్థానంలో అనూహ్యంగా బీజేపీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా సత్యనారాయణను ఎంపిక చేశారు. దీంతో విజయసాయిరెడ్డి భవిష్యత్తుపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇక ఈ రోజు తిరుమలలో భక్తుల రద్దీ తీవ్రంగా ఉంది. మొత్తం 74 వేల 344 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# ‘ఆత్మాహుతికి బాంబు ఇవ్వండి.. పాకిస్థాన్ వెళ్తా’

**: సంచలనంగా మంత్రి వ్యాఖ్యలు**



**జమ్మూకాశ్మీర్:**జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టుల పై జరిగిన హృదయ విదారక ఉగ్రదాడితో భారత్-పాకిస్తాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా బలంగా వస్తున్నాయి. ఈ క్రమంలో కర్ణాటక మంత్రి బీజడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ చేసిన కొన్ని తీవ్రమైన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాక్‌పై పోరాటానికి ఆత్మాహుతి బాంబు ఇస్తే తాను సిద్ధంగా ఉన్నానంటూ ఆయన సంచలన ప్రకటన చేశారు.“పాకిస్తాన్ ఎప్పటికీ భారతదేశానికి శత్రుదేశమే. ఆ దేశంతో మనకు ఎలాంటి సంబంధాలు భవిష్యత్ లో కూడా ఉండకూడదు. ప్రధానమంత్రి మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా గనుక అంగీకరిస్తే, ఆ దేశంపై యుద్ధం చేసేందుకు నేను రెడీ. ఆత్మాహుతి దాడి కోసం నాకు ఒక బాంబు ఇవ్వండి” అంటూ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ అన్నారు. అంతకుముందు కూడా ఆయన పహల్గాం దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత హేయమైన చర్య అని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరా డటానికి మనమందరం ఏకం కావాలని ఆయన పిలుపుని చ్చారు.ఇది ఇలా ఉంటే పాక్ భూభాగంపై భారత్ జరిపిన సర్జికల్ స్ట్రైక్స్‌పై కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జీత్ సింగ్ చన్నీ అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ దాడులకు సంబంధించిన ఆధారాలు చూపించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. దీనిపై ఢిల్లీ మంత్రి మజీంద్ సింగ్ సిర్సా తీవ్రంగా స్పందించారు. “మన వైమానిక దళం, సైన్యం కెపాసిటీని కాంగ్రెస్ నాయకులు తక్కువగా అంచనా వేస్తున్నారు. ఆ పార్టీ నాయకులు, గాంధీ కుటుంబం ఆలోచనా విధానం ఏమిటో అర్థమవుతోంది. సర్జి కల్ స్ట్రైక్స్‌పై ఆధారాలు కావాలంటే వారంతా పాకిస్తాన్‌కు వెళ్లి స్వయంగా పరిశీలించుకోవచ్చు” అని ఆయన ఘాటుగా బదులు ఇచ్చారు. బీజేపీ నుంచి విమర్శలు రావడంతో చ రణ్‌జీత్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. తాను ఆధా రా లు అడగలేదని వివరణ ఇచ్చారు.జమ్మూ కాశ్మీర్‌లోని ఉరి సెక్టార్‌లో ఆర్మీ బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్స్‌పై 2016 సెప్టెంబరులో ఉగ్రవాదులు దాడి చేశారు. ఆ ఘటనలో 19 మంది మన జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతీకారంగా అదే నెలలో భారత సైన్యం లైన్ ఆఫ్ కంట్రోల్ దాటి పీఓకేలోని టెర్రరిస్ట్ లాంచ్ ప్యాడ్లపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. ఉగ్రవాదులు భారత్‌పై దాడి చేసేందుకు కుట్ర చేస్తున్నట్లు సమాచారం ప్రకటించింది.

# దూసుకెళ్లిన పసిడి ధరలు తగ్గుతున్నాయి ఎందుకు



**హైదరాబాద్:**పది గ్రాముల బంగారం రూ.లక్ష అయ్యే రోజు వస్తుందా? వస్తే అదెప్పుడు? అన్న ప్రశ్నలకు ఎవరూ సూటిగా సమాధానం చెప్పలేని వేళ.. అనూహ్య రీతిలో వారాల వ్యవధిలో సరికొత్త గరిష్టాలకు దూసుకెళ్లటం.. అనూహ్యంగా రూ.లక్ష మార్క్ ను దాటేసిన వైనం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఇప్పట్లో రూ.లక్ష మార్కును దాటేయటం అంత తేలికైన విషయం కాదన్న అంచనాలు తప్ప అన్నది తేలిపోయింది. ఇదంతా ఒక ఎత్తు అయితే.. నాలుగైదు రోజులుగా.. ఆకాశమే హద్దుగా దూసుకెళ్లిన బంగారం ధరలు.. ఇప్పుడు వెనకంజ వేయటమే కాదు.. అనూహ్య రీతిలో తగ్గుతున్న వైనం ఆసక్తికరంగా మారింది.ఎందుకిలా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. శుక్రవారం పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,510కు పడిపోయింది. అంటే.. మొన్నటి రికార్డు ధరలతో తాజా ధరల వ్యత్యాసం పది గ్రాములకు రూ.7వేలు కావటం గమనార్హం. మన వద్దే కాదు.. గ్లోబల్ ట్రెండ్ కూడా బంగారం నేల చూపులు చూస్తోంది. గత వారం గ్లోబల్ మార్కెట్ లో ఔన్స్ బంగారం 3500.05 డాలర్లుగా ఉంటే.. గురువారం ఒక్క రోజులో 2.2 శాతం తగ్గి.. 3216.14 డాలర్ల వద్ద ముగిసింది.ఈ ధరల్ని చూస్తే.. గత వారానికి ఇప్పటికి తేడా కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుందని చెప్పాలి. ఇంతకూ ఇంతలోనే బంగారం ధరలు తగ్గటానికి కారణాలేంటి? అన్న ప్రశ్నకు సమాధానాల్ని వెతికితే..- ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గగటంతో సురక్షిత ఆస్తులకు డిమాండ్ పెరుగుతుండటం- దక్షిణ కొరియా.. జపాన్.. భారత దేశంతో వాణిజ్య ఒప్పందాల గురించి ట్రంప్ సానుకూల సూచనలు చేయటం- చైనా ఒప్పందం మీదా ట్రంప్ సానుకూల వ్యాఖ్యలుమొన్నటి వాణిజ్య ఉద్రిక్తతల వేళ.. బంగారానికి మించిన మదుపు ఉండదన్నట్లుగా వాణిజ్య వర్గాలు స్పందించాయి. దీంతో.. పసిడి ధర భగ్గుమంది. అయితే.. వణికించే అమెరికా సుంకాల్ని నివారించేందుకు వీలుగా పలు దేశాలు చాలా మంచి ఆఫర్లను అందించినట్లుగా అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ వ్యాఖ్యానించారు. అయితే.. ఈ రేసులో భారత్ ముందు ఉండటం.. ఈ తరహా ఒప్పందాన్ని కుదుర్చుకున్న మొదటి దేశంగా నిలవటం గమనార్హం. తాజా పరిణామాల నేపథ్యంలో రానున్న రోజుల్లో బంగారం ధర తగ్గేందుకు వీలుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే.. ఈ అంచనా మార్కెట్ వర్గాలకు చెందిందే అన్న విషయాన్ని మరవొద్దు. ఈ అంచనాలు ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకునే మారుతుంటాయి.


# గ్యాంగ్ స్టర్ గా మారిన ప్రభుత్వ ఉద్యోగి బెంగళూరులో దారుణం

**బెంగళూరు:**దేశ ఆర్థిక రాజధానుల్లో ఒకటిగా వెలుగొందుతున్న బెంగళూరు నగరం, నేడు ప్రజా భద్రత.. పాలనపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతున్న ఒక భయంకరమైన సంఘటనతో ఉలిక్కిపడింది. బృహత్ బెంగళూరు మహానగర పాలికె వంటి కీలక ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఏకంగా ఒక గ్యాంగ్‌స్టర్‌తో చేతులు కలిపి, ఒక సామాన్య పౌరుడి ఇంట్లో చొరబడి, దారుణమైన హత్యాయత్నానికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చిన ఆరోపణలు నగర పౌరులను దిగ్భ్రాంతికి గురి చేశాయి.అవలహళ్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కురుడసోన్నెహళ్లి గ్రామంలో ఈ అమానవీయ ఘటన చోటుచేసుకుంది. మహదేవపుర %దీదీవీ% జోన్‌లో విధులు నిర్వహిస్తున్న శృతి అనే మహిళా ఉద్యోగి, స్థానికంగా రౌడీ షీటర్‌గా పేరున్న లాంగు మచ్చు డోనా నేతృత్వంలోని ఓ ముఠాతో కలిసి ఈ నేరానికి పాల్పడినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. గత కొంతకాలంగా బాధితుడు ప్రభు.. దాడికి పాల్పడిన వ్యక్తుల మధ్య నడుస్తున్న ఆస్తి వివాదమే ఈ దాడికి ప్రధాన కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది.- రాత్రి వేళ దారుణం: ఇంట్లో చొరబడి దాడివివరాల్లోకి వెళితే, సంఘటన జరిగిన రాత్రి, శృతి , లాంగు మచ్చు డోనా గ్యాంగ్‌తో కలిసి ప్రభు ఇంట్లోకి బలవంతంగా చొరబడ్డారు. ఆస్తి వివాద నేపథ్యంలో వచ్చిన ఈ దాడి తీవ్రంగా ఉంది. దుండగుల దాడిలో ప్రభు తీవ్రంగా గాయపడ్డారు. కేవలం శారీరక గాయాలే కాకుండా, తన ఇంట్లోకి దుండగులు చొరబడి దాడి చేయడం వల్ల ఆయన మానసికంగా కూడా తీవ్రంగా




కృంగిపోయినట్లు బాధితుడి సన్నిహితులు తెలిపారు. తన స్వంత ఇంటిలోనే ఒక సామాన్య పౌరుడికి భద్రత కరువైందనే వాస్తవం ఈ ఘటన ద్వారా మరోసారి బట్టబయలయ్యింది.- ప్రభుత్వ ఉద్యోగి పాత్రపై తీవ్ర విమర్శలుఈ మొత్తం వ్యవహారంలో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే, ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వ సంస్థ పనిచేస్తున్న ఉద్యోగి స్వయంగా ఇలాంటి తీవ్రమైన నేరంలో పాలుపం చుకోవడం. ఇది కేవలం వ్యక్తిగత నేరం మాత్రమే కాదు, ప్రభుత్వ వ్యవస్థలలోకి నేర ప్రవృత్తి ఎలా చొచ్చుకుపోతోందో, అధికారిక హోదాను దుర్వినియోగం చేయడానికి కొందరు ఎంతమాత్రం వెనుకాడటం లేదో తెలియజేస్తుంది. ప్రజలకు సేవ చేయాల్సిన సంస్థలో పనిచేసే ఉద్యోగి గ్యాంగ్‌స్టర్లతో కలిసి దాడికి తెగబడటం సంస్థాగత సమగ్రతను తీవ్రంగా దెబ్బతీసింది.పర్యవసానాల భయం లేకుండా నేరస్థులు ఎంత నిర్లజ్జగా వ్యవహరిస్తున్నారో, రాజకీయ లేదా అధికారిక పలుకుబడి కలిగిన వ్యక్తుల అండతో స్థానిక గూండాలు ఎంతగా రెచ్చిపోతున్నారో కూడా ఈ సంఘటన స్పష్టం చేస్తోంది. చట్టాన్ని అమలు చేయాల్సిన వ్యవస్థలలోనే కొందరు వ్యక్తులు నేరాలకు పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా మద్దతు ఇస్తున్నారనే అనుమానాలకు ఈ ఘటన బలాన్నిస్తుంది.- పోలీసుల పనితీరుపై ప్రశ్నలుఇంతటి దారుణం జరుగుతున్న సమయంలో స్థానిక పోలీసుల పనితీరుపై కూడా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఒక మున్సిపల్ ఉద్యోగి , రౌడీషీటర్ కలిసి ఒక పౌరుడిపై దాడికి పాల్పడుతున్నప్పుడు, పోలీసులు ఎందుకు సత్వరంగా స్పందించలేకపోయారు. ఈ ఘటనను ఎందుకు ముందుగానే నిలువరించలేకపోయారని ప్రజల నుండి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. స్థానిక పోలీసులు ఇలాంటి సంఘటనలను అడ్డుకోవడంలో విఫలమయ్యారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.- దిగజారుతున్న శాంతిబ ద్రతలు: తక్షణ చర్యలు అవసరంఈ సంఘటన బెంగళూరు నగరంలో శాంతి భద్రతల పరిస్థితి ఎంత దిగజారిపోయిందో తెలియజేస్తుంది. రాత్రి వేళల్లో సరైన పెట్రోలింగ్ లేకపోవడం, స్థానిక గూండాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా తమ కార్యకలాపాలు సాగించడం, నేరాలు చేసినా శిక్ష పడదనే ఒక సాధారణ వాతావరణం నేరాల సంఖ్య పెరగడానికి కారణ మవుతోంది.ప్రభుత్వ ఉద్యోగి శృతి, గ్యాంగ్‌స్టర్ లాంగు మచ్చు డోనా ఈ దాడిలో పాల్గొన్న ఇతర ముఠా సభ్యుల ఒదరిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.


# ఏపీలో కూటమి ప్రభుత్వం కలసి విశాఖకు అద్భుత వరాన్ని ఇచ్చాయి



**విశాఖ:**కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో కూటమి ప్రభుత్వం కలసి విశాఖకు అద్భుత వరాన్ని ఇచ్చాయి. సిటీ ఆఫ్ డెస్టినీగా పేరు గడించిన వైజాగ్ లో ఎన్నో పరిశ్రమలు సంస్థలు ఉన్నాయి. ఇక కొత్తగా రావాల్సినవి కూడా వస్తున్నాయి. ఇప్పటికే విశాఖ సాగర తీరం వద్ద లులూ మార్ట్ వచ్చింది. ఇపుడు మరో మాల్ కి ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి వేదికగా శ్రీకారం చుట్టారు. యూనిటీ మాల్ గా దానిని విశాఖలో నిర్మిస్తున్నారువిశాఖలో బీచ్ రోడ్డులో రుషికొండకు కిలోమీటర్ దూరంలో మధురవాడ కొండ వాలు ప్రాంతంలో ఈ యూనిటీ మాల్ ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అయిదు ఎకరాల భూమిని కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం 172 కోట్లను 50 ఏళ్ల కాలానికి వడ్డీ లేని రుణంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్ట్ కోసం మంజూరు చేస్తోంది. దాంతో విశాఖలో మరో అద్భుతమైన ప్రాజెక్ట్ రూపుదిద్దుకోనుంది ఇక ఈ ప్రాజెక్ట్ లో అనేక ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి.దీనిని జీ ప్లస్ 4 గా నిర్మించనున్నారు. ఇందులో మొదటి రెండు అంతస్తులలో ఏకంగా అరవై నుంచి అరవై అయిదు దాకా షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో ఆయా ప్రాంతాలకు ఉన్న భౌగోళిక గుర్తింపు కింద దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఉత్పత్తుల అమ్మకాలను ఈ షాపులలో చేయనున్నారు.ఇక మూడవ అంతస్తుని టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దనున్నారు. ఇక్కడ నుంచి చూస్తే కనుక ఎదురుగా సముద్రం కనిపిస్తుంది. అలా సీ వ్యూని ఏర్పాటు చేయనున్నారు . దాంతో విశాఖకు వచ్చే పర్యాటకులకు ఇది మరో కొత్త టూరిజం స్పాట్ గా ఉండబోతోంది.ఆ మీదట నాలుగవ అంతస్తులో కన్వెన్షన్ హాల్, రెండు మినీ థియేటర్లని ఏర్పాటు చేయనున్నారు . అలాగే రిటైల్ స్టోర్లు, ఫుడ్ అండ్ బెవరేజ్ ఔట్‌లెట్లు, వినోద సదుపాయాలు, ఫిట్‌నెస్ సెంటర్లు, బ్యాంకు శాఖలు, ఫర్నిచర్ స్టోర్లు ఇలా ఈనాటి జనరేషన్ కి ఏమి కావాలో అన్నీ అక్కడ ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా ఈ యూనిటీ మాల్ ని తీర్చిదిద్దనున్నారు. ఈ మాల్ పైన వచ్చే ఆదాయం ఆధారంగా కేంద్రం ఇచ్చిన రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా తీర్చేసి దానిని విశాఖకు శాశ్వత ఆస్తిగా మార్చనుంది.ఈ యూనిటీ మాల్ కి సంబంధించిన టెండర్ల ప్రక్రియ సైతం పూర్తయింది. 2026 మార్చి నాటికి యూనిటీ మాల్‌ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. దీంతో సిటీ ఆఫ్ డెసిటీకి ఇది మరో కలికితురాయి గా నిలవనుంది.

# పిడుగులతో భారీ వర్షాలు ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక

**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒక వైపు వడగాల్పుల తో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అదే సమయంలో వర్షాలు కురుస్తున్నాయి. ఈ సమయంలో వాతావరణ శాఖ బిగ్ అప్డేట్ ఇచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఇదే సమయంలో ఉష్ణోగ్రతల తీవ్రత పెరగనుంది. దీంతో, పలు జిల్లాలకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.ద్రోణి ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర-దక్షిణ ద్రోణి ఇప్పుడు ఆగ్నేయ రాజస్థాన్, పొరుగు ప్రాంతాలపై నున్న ఉపరితల ఆవర్తనం నుండి గుజరాత్, మహారాష్ట్ర, అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. ఆంధ్ర ప్రదేశ్, యానంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణ, నైరుతి గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతా వరణం



శాఖ పేర్కొంది. ఈ ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది.ఈ జిల్లాల్లో పిడుగులతోపాటు గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అలర్ట్ జారీ చేసింది. ఇటు, తెలంగాణలో కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఏడు ఉమ్మడి జిల్లాల్లో 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ద్రోణి కారణంగా తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. దీంతో, ఉదయం వేళ వేడి తీవ్రత.. సాయంత్రం సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఫలితంగా శనివారం, ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల వెల్లడించింది.

## మరో రెండ్రోజుల్లో స్కైప్ శాశ్వతంగా మూత




**హైదరాబాద్:**ఒకప్పుడు వీడియో కాలింగ్ అనగానే ఠక్కున గుర్తుకు వచ్చే పేరు స్కైప్. కానీ, మరో రెండు రోజుల్లో ఈ ఉచిత వీడియో కాల్ వేదిక చరిత్ర పుటల్లో కలిసిపోనుంది. కరోనా సమయంలో బాగా ఉపయోగపడినా ఆ తర్వాత జూమ్, గూగుల్ మీటింగ్స్, వాట్సాప్ వంటి పోటీ దారుల రాకతో స్కైప్ క్రమంగా వినియోగదారులను కోల్పో యింది. దీంతో మైక్రోసాఫ్ట్ ఈ వేదికను పూర్తిగా మూసివేయాలంటూ నిర్ణయించుకుంది. మే 5, 2025 నుంచి స్కైప్ సేవలు నిలిచిపోనున్నాయి.22 ఏళ్ల ప్రస్థానం ముగిసినట్టేస్కైప్ గత 22 ఏళ్లుగా మార్కెట్‌లో ఉన్నప్పటికీ ఇప్పుడు తగినంత మంది వినియోగదారుల ఆదరణ లేకపోవడంతో స్కైప్ మూతపడే స్థితికి చేరుకుంది. మెసేజింగ్ , వీడియో కాల్స్‌తో సహా అన్ని కమ్యూనికేషన్ వేదికలను ఒకే చోటకి చేర్చాలనే లక్ష్యంతో మైక్రోసాఫ్ట్ తమ వినియోగదారులను టీమ్స్‌కు మారాలని విజ్ఞప్తి చేసింది.టీమ్స్‌లోకి మారడం సులభంమైక్రోసాఫ్ట్ స్కైప్ వినియోగదారులు టీమ్స్‌కు మారడానికి చాలా నెలల సమయం ఇచ్చింది. అంతేకాదు, స్కైప్ ఐడీతోనే టీమ్స్‌లోకి లాగిన్ కావచ్చని చెప్పి.. మారే ప్రక్రియను సులభతరం చేసింది. స్కైప్‌లోని చాట్ హిస్టరీ, కాంటాక్ట్‌లను కూడా టీమ్స్ లోకి బదిలీ చేస్తామని హామీ ఇచ్చింది.పెయిడ్ సర్వీసులు బంద్స్కైప్ క్రెడిట్, స్కైప్ కాలింగ్ వంటి వివిధ ప్రోగ్రామ్‌ల కింద ఉన్న అన్ని పెయిడ్ సబ్‌స్క్రిప్షన్‌లను మైక్రోసాఫ్ట్ నిలిపివేసింది. వినియోగదారులు తమ సబ్‌స్క్రిప్షన్ గడువును పూర్తి చేసుకోవాలని, ఆ తర్వాత అన్ని పెయిడ్ సర్వీసులను నిలిపేస్తున్నట్లు తెలియజేసింది.టీమ్స్ మరింత అడ్వాన్స్‌డ్‌స్కైప్ కంటే మెరుగ్గా పనిచేస్తున్న అనేక ఇతర వేదికలు ఉన్నప్పటికీ అధునాతనమైనదని చేసింది.

## మేనత్తను దోచేసి.. పోలీసులకు అడ్డంగా బుక్

**కర్ణాటక :**ఊహకు అందని రీతిలో జరుగుతున్న నేరాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది కర్ణాటక రాష్ట్రం. గతంలో నేరాలతో ముడి పడిన ఉదంతాలు తక్కువగా ఉండేవి. ఇటీవల కాలంలో సంచలన నేరాలు కర్ణాటక రాష్ట్రంలో తరచూ జరుగుతు న్నాయి. తాజాగా అలాంటి ఉదంతమే ఒకటి చోటు చేసుకుంది. పెద్ద వయస్కురాలైన మేనత్తకు సాయం చేస్తున్నట్లు




నటించి..ఆమెను దోచేసిన షాకింగ్ వైనం వెలుగు చూసింది. అతగాడి పాడు పనిని పోలీసులు గుర్తించటంతో అందరూ అవాక్కు అయిన పరిస్థితి.కర్నాటకలోని అంజుటగి గ్రామానికి చెందిన 70 ఏళ్ల నింబవ్వ అనే పెద్ద వయస్కురాలికి నింగప్ప అనే మేనల్లుడు ఉన్నాడు. బంధువుల ఇంటికి బైక్ మీద తీసుకెళ్లిన ఇతగాడు.. తిరిగి వచ్చే వేళలో బండిలో పెట్రోల్ అయిపోయిందని.. దగ్గర్లో ఉన్న పెట్రోల్ బంకు వద్దకు వెళ్లి తీసుకొస్తానని చెప్పి రోడ్డు పక్కన బైక్ ఆపేశాడు. మేనత్తను అక్కడే ఉండమన్నాడు.పెట్రోల్ సీసా తీసుకొని వెళ్లిన అతడు.. కొద్దిదూరం వెళ్లిన తర్వాత తనతో తెచ్చుకున్న దుస్తుల్ని మార్చేసుకొని.. ముఖానికి రుమాలు కట్టుకొని.. మళ్లీ వెనక్కి వచ్చాడు. మేనత్తను కత్తితో బెదిరించి.. కంట్లో కారం జల్లి ఆమె నగల్ని దోచుకున్నాడు. కాసేపటికి ఏమీ ఎరగనట్లుగా తిరిగి వచ్చాడు. దొంగతనం గురించి తెలుసుకున్నట్లుగా నటించి..ఆమెను తీసుకొని పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్ ఇచ్చాడు.ఈ క్రమంలో పోలీసులకు అనుమానం వచ్చి అతడ్ని ప్రశ్నించగా.. సంబంధం లేని సమాధానాలు ఇవ్వటంతో అతగాడిని తమదైన శైలిలో విచారించారు. దెబ్బకు తాను చేసిన పాడు పనిని అంగీకరించాడు. దీంతో.. నింబవ్వతో సహా అందరూ షాక్ కు గురైన పరిస్థితి. ఈ ఉదంతం స్థానికంగా సంచలనంగా మారింది.

## 25 ఏళ్ల వరకు నో డ్రైవింగ్ లైసెన్స్ మైనర్లు దొరికారంటే జరిగేది ఇదే



**హైదరాబాద్:** భారతదేశంలో 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు వాహనం నడపడం చట్టవిరుద్ధం. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చిక్కితే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులకు ఏడాది పాటు లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానా, జైలు శిక్ష కూడా ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. అంతేకాకుండా 25 ఏళ్ల వయసు వచ్చే వరకు మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉండదు.1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం,18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు గలవారు వాహనం నడపడం కరెక్ట్ కాదు. మైనర్ డ్రైవింగ్ చేస్తే వాహనం రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయవచ్చు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధికారులు ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, మైనర్ల డ్రైవింగ్‌ను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని పోలీసులు సూచిస్తున్నారు.

## ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయింది



**మహబూబ్‌నగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇవాళ(శనివారం) మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు.మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమిటెషన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటుగా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

## ఇళ్లు అద్దెకు కావాలంటూ వచ్చి..ఏం చేశారంటే




**హైదరాబాద్, మే 3:** నగరంలో దొంగలు రెచ్చిపోతున్నారు. ఎప్పుడూ ఒకేలా కాకుండా దొంగతనం చేయడంలో కూడా రూటు మారుస్తున్నారు దుండగులు. సాధా రణంగా ఇంట్లో ఎవరూ లేనిది చూసు కుని, రాత్రి సమయాల్లో దొంగలు దొంగతనానికి పాల్పడుతుంటారు. బ్యాంకుల్లో, ఏటీఎంలలో, ఒంటరిగా ఉన్న వ్యక్తుల ఇళ్లలో దొంగతనం చేస్తుంటారు. ఎప్పుడూ ఒకే ఫార్మాట్‌లో కాకుండా వెరైటీగా దొంగతనం చేయాలని భావించారు సదరు దుండగులు. ఇందు కోసం పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. అనుకున్నదే తడువుగా తమ ప్లాన్‌ను అమలు చేశారు కూడా. ఇంతకీ దొంగలు ఏ రకంగా దొంగతనానికి పాల్పడ్డారో ఇప్పుడు చూద్దాం.సికింద్రాబాద్‌లో ఒంటరిగా ఉన్న మహిళ నుంచి భారీగా బంగారాన్ని అపహరించారు దుండగులు. ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే దొంగలు దర్జాగా వచ్చి మరీ దొంగతనం చేశారు. వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పార్సిగుట్టలో పి.పారిజాత అనే మహిళ ఒంటరిగా జీవిస్తోంది. తాను ఉంటున్న ఇంట్లో మరో పోర్షన్ అద్దెకు ఇవ్వాలని భావించిన మహిళ టూలెట్ బోర్డు పెట్టింది. ఇదే ఆమె పాలిట శాపంగా మారినట్లైంది. ఇంట్లో ఉన్న మహిళ దగ్గరకు ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చారు. మహిళ ముందు అమాయకంగా నటించిన ఇద్దరు యువకులు తమకు ఇళ్లు అద్దెకు కావాలని అడిగారు. అలాగే ఇళ్లు చూస్తామంటూ ఆమెను నమ్మించి లోపలకు వచ్చారు. అప్పుడే వాళ్ల అసలు రూపాన్ని మహిళకు చూపించారు.

తెలంగాణ
తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం



## గొర్రెల స్కామ్ కేసు నిందితుడు మొయినుద్దీన్ ఇంట్లో ఏసీబీ సోదాలు




**గచ్చిబౌలి:**రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు మొయినుద్దీన్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగదు బదిలీలకు సంబంధించిన సమా చారాన్ని ఏసీబీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. గొర్రెల కుంభకోణంపై 2023 డిసెంబరులో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసిన తర్వాత.. కుమారుడు ఇక్రముద్దీన్‌తో కలిసి మొయినుద్దీన్ దుబాయ్ పారిపోయాడు. తొలుత 2.10కోట్ల అక్రమాలు జరిగాయంటూ కేసు నమోదు కాగా.. తదుపరి విచారణలో ఇది రూ.700 కోట్ల కుంభకోణమని అధికారులు తేల్చారు.అప్పట్లోనే వారిపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేయగా.. దుబాయ్ నుంచి మొయినుద్దీన్‌ను రప్పించడానికి ఏసీబీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఏసీబీ అధికారులు సెర్చ్ వారెంట్‌తో కోకాపేటలో ఉన్న మొయినుద్దీన్ ఇంటికి వెళ్లగా.. ఆయన భార్య అభ్యంతరం వ్యక్తం చేశారు. చివరకు సెర్చ్ వారెంట్ చూపిన తర్వాత ఏసీబీ అధికారులను ఆమె అనుమతించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మొయినుద్దీన్ భార్యకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం.

## ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు కర్రీ, సాంబార్ సరిగా చేయలేదని



**బాగల్కోట్:**తినే తిండికోసం ఓ వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను చంపేశాడు. అది కూడా కర్రీ, సాంబార్ సరిగా లేదని ఆమెను పొట్టన పెట్టుకున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని బాగల్కోట్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూ సింది. పోలీసులు తెలిసిన వివరాల మేరకు.. కర్ణాటక, బాగల్కోట్ జిల్లా, ముగలఖోడకు చెందిన బీరప్ప పూజారీ కొన్నేళ్ళ క్రితం బెల్గాం జిల్లా, వాడగోల గ్రామంలోని బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటూ ఉండేవాడు. అక్కడ అతడికి శక్తిత అనే యువతితో పరిచయం అయింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది.వీరి ప్రేమ సంగతి ఇంట్లో వాళ్లకు తెలిసింది. ఒకే కులానికి చెందిన వారు కావటంతో వీరి పెళ్లికి ఇరు కుటుంబాల వారు ఒప్పుకున్నారు. గత సంవత్సరం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. అప్పటినుంచి వీరిద్దరూ ముగలఖోదలోనే ఉంటున్నారు. పెళ్లయిన కొన్ని నెలల పాటు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. తర్వాతి నుంచి ఇద్దరి మధ్యా చిన్న చిన్న గొడవలు అవుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 29వ తేదీన కర్రీ, సాంబార్ విషయంలో భార్యా భర్తల మధ్య గొడవ మొదలైంది. కర్రీ, సాంబార్ సరిగా లేదని బీరప్ప భార్యను తిట్టాడు. దీంతో గొడవ మొదలైంది.ఆ గొడవ కొద్ది సేపటికే తారాస్థాయికి చేరింది. భార్య మాటకు మాట సమాధానం చెప్పటంతో బీరప్ప తట్టుకోలేకపోయాడు. ఆమెను కిందపడేసి గుండెలపై కూర్చొన్నాడు. తర్వాత గొంతు నులిమి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శక్తిత మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మర్డర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. అయితే, కర్రీ, సాంబార్ కోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు. బీరప్పకు వేరే మహిళలతో సంబంధం ఉన్నట్లు సమాచారం అందింది. ఈ కారణంతో ఇద్దరికీ గొడవ అయినట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లోంచి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కార్వార్‌లో భారత నౌకాదళం గర్జన..



**కర్ణాటక :**భారత్ పాక్ కు తన శక్తిని అన్ని విధాలుగా చాటి చెప్పందుకు రెడీ అయింది. ఇప్పటికే భూమిపై, ఉపరితలంలో తన సత్తా ఏంటో రుచి చూపించిన భారత్, ఇప్పుడు సముద్రంలోనూ పాక్‌కు తన బలమెంతో చూపించబోతోంది. భారత నౌకాదళం మే 7, 2025న కర్ణాటకలోని కార్వార్ తీరం నుంచి అరేబియా సముద్రంలో భారీ క్షిపణి ప్రయోగాన్ని నిర్వహించనుంది. ఈ విన్యాసం ఉదయం 8:30 నుంచి సాయంత్రం 6:30 వరకు కార్వార్ నుంచి దాదాపు 390 కిలోమీటర్ల దూరంలో సముద్రంలో జరగనుంది. దీని కోసం నౌకాదళం 'నోటీస్ టు ఎయిర్‌మెన్' కూడా జారీ చేసింది.ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దారుణమైన ఉగ్రదాడి తర్వాత భారతదేశం తన భద్రతా వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేసింది. ఈ క్షిపణి ప్రయోగం కేవలం సాధారణ శిక్షణలో భాగం మాత్రమే కాదు.. పాకిస్తాన్‌కు ఒక క్లియర్ కట్ హెచ్చరిక కూడా. భారత్ ఇప్పుడు అన్ని రంగాల్లోనూ రెడీగా ఉందని.. అది భూమి కావచ్చు లేదా సముద్రం కావచ్చు, ఎక్కడైనా తమను ఎదుర్కోవడానికి తాము సై అంటున్నామని చెబుతోంది.

## అదే ఫెయిల్యూర్ ఫార్ములా వైసీపీ పరిస్థితి మారదా



**నరసారావుపేట:**గత ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవానికి ఎన్నో కారణాలు ఉన్నాయని చెబుతారు. అయితే ప్రధానంగా అసెంబ్లీ ఇన్ చార్జులు, ఎమ్మె ల్యేలను వేరే నియోజకవర్గాలకు మార్చడ ేమే ఎన్నికల్లో బొక్కా బోర్లా పడిందని ఎక్కువగా నమ్ము తారు. ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జిలపై ప్రజా వ్యతిరేకత అధిగమించేందుకు అప్పట్లో ఎ వైసీపీ మార్పు మంత్రం జపించింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం కొందరు ఎమ్మెల్యేలను మార్చకపోవడమే అనే విశ్లేషించారు. దీంతో అప్పటి అధికార పక్షం వైసీపీ ముందుగా అప్రమత్తమైంది. ప్రజావ్యతిరేకత అంటూ తొలుత 11 మందితో ప్రారంభించిన మార్పు.. దాదాపు 80 నియోజకవర్గాల్లో సమూలంగా ప్రక్షాళించింది. దీంతో పార్టీ క్యాడరు, నియోజకవర్గ పరిస్థితులు కూడా తెలియకుండానే చాలా మంది ఎమ్మెల్యేలుగా పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ కారణంగానే ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయి కేవలం 11 స్థానాలకు పరిమితమవ్వాల్సివచ్చిందని ఇప్పటికీ చెబుతుంటారు.వైసీపీని తీవ్రంగా దెబ్బతీసిన మార్పు ఫార్ములాపై ఆ పార్టీ అధిష్టానం ఇప్పటికీ పాఠం నేర్చుకోలేదని తాజా వ్యవహారాలు నిరూపిస్తున్నాయని అంటున్నారు. మార్పు మార్పు అంటూ ఎన్నికల ముందు ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి.. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు.. పార్లమెంటు స్థానానికి సంబంధమే లేని అభ్యర్థులను ఎంపీలుగా, ఆ నియోజకవర్గానికి సంబంధమే లేని వారిని ఎమ్మెల్యేలుగా పోటీకి పెట్టడంతో తీవ్ర నష్టం జరిగిందని అంటున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి అనిల్ ను మూడు జిల్లాలు దాటించి పల్నాడులోని నరసారావుపేట ఎంపీగా పోటీ చేయించడం,చెబుతారు.

# సింధు నదిపై భారత్ డ్యామ్ కడితే కూల్చేస్తాం పాక్



**న్యూఢిల్లీ:**సింధు నదిపై భారత్ డ్యామ్ నిర్మించేందుకు ప్రయత్నిస్తే, ఎలాంటి కట్టడాలనైనా ధ్వంసం చేస్తామని పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను రెచ్చగొట్టేలా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులను మరింత పెంచేవిగా ఉన్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఖవాజా ఆసిఫ్ ఈ విధంగా స్పందించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ నదిపై డ్యామ్ కడితే పాకిస్తాన్ చర్యలు ఎలా ఉంటాయని ప్రశ్నించగా "ఒకవేళ భారత్ ఆ పని చేస్తే ఎలాంటి కట్టడాలనైనా పాక్ ధ్వంసం చేస్తుంది" అని ఆయన బదులిచ్చారు. ఇండియా దాడికి పాల్పడితే అందుకు రెట్టింపు స్థాయిలో బదులిస్తామని ఇటీవల ఆసిఫ్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ నందు జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ నుండి రెచ్చగొట్టే వ్యాఖ్యలు వస్తున్నాయి. సింధు జలాల ఒప్పందం ప్రకారం.. తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్‌కు పూర్తి హక్కులు ఉండగా, పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్తాన్‌కు ఎక్కువ హక్కులు ఉన్నాయి. అయితే, పశ్చిమ నదులపై పరిమితంగా జలవిద్యుత్ ప్రాజెక్టులను నిర్మించుకునే హక్కు భారత్‌కు ఉంది.సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంపై పాకిస్తాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. నీటిని ఆపడం లేదా మళ్లించడం అనేది యుద్ధ చర్యగా భావిస్తామని పాకిస్తాన్ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన తాజా వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య వైరాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. సింధు నదిపై డ్యామ్‌ల నిర్మాణం అనేది ఆర్థికంగా, పర్యావరణపరంగా పెద్ద సవాలుతో కూడుకున్నది. ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలతో నీటి ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకోవడం భారత్‌కు సాధ్యం కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయినప్పటికీ, భారత్ సింధు జలాల ఒప్పందంలోని తన హక్కులను పూర్తిగా వినియోగించుకోవాలని, పశ్చిమ నదులపై అనుమతించబడిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని యోచిస్తున్నట్లు సంకేతాలు వస్తున్నాయి.మొత్తంగా, పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనను, ఒకరిపై ఒకరు చేసు కుంటున్న ఆరోపణలను ప్రతిబింబిస్తున్నాయి. ఈ పరిస్థితి సింధు నది జలాల భాగస్వామ్యంపై భవిష్యత్తులో చూడాలి.

# ఏపీలో సీనియర్ సిటిజన్ కార్డులు వృద్ధులకు వరమిచ్చిన కేంద్రం




సీనియర్ సిటిజన్ కార్డు.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 60 ఏళ్లు నిండిన వృద్ధులు అందరూ దీని గురించే చర్చిస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సేవలు పొందడం కోసం 60 ఏళ్ళు నిండిన వృద్ధుల కోసం గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్ కార్డును ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇంతకాలం పెద్దగా ప్రాచుర్యం లేని ఈ కార్డు పైన ఇటీవల కాలంలో వృద్ధుల నుండి దరఖాస్తులు వెల్లువగా మారాయి.సీనియర్ సిటిజన్ కార్డుతో ప్రయోజనాలుఅసలు ఏమిటి సీనియర్ సిటిజన్ కార్డు.. ఈ కార్డు తీసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఇది వృద్ధులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.
కొన్ని రకాల ప్రభుత్వ ప్రయోజనాలు, రాయితీలు పొందడానికి ఉపయోగపడే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డు సీనియర్ సిటిజన్ కార్డు. ఇక ఈ కార్డును పొందడానికి రాష్ట్ర ప్రభుత్వ వెబ్సైట్లో లేదా సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి.
దరఖాస్తు ఫారాన్ని పూరించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను దానికి జోడించాలి. ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వయసు ధ్రువీకరణ పత్రం, బ్లడ్ గ్రూప్ తదితర వివరాలను ఇచ్చి దరఖాస్తును సమర్పించాలి. అప్లై చేసిన తర్వాత దరఖాస్తును పరిశీలించి, దరఖాస్తులో ఉన్న అన్ని వివరాలను వెరిఫై చేసి సీనియర్ సిటిజన్ కార్డును జారీ చేస్తారు. ఈ కార్డు తో అనేక ప్రయోజనాలు ఉన్నాయి.సీనియర్ సిటిజన్ కార్డుతో లాభాలివేసీనియర్ సిటిజన్ కార్డుతో రైల్వే ప్రయాణంలో రాయితీలు పొందొచ్చు. రైళ్లలో ప్రయాణం చేసే 60 ఏళ్లు పైబడిన వారికి రైళ్ళలో రాయితీలు లభిస్తాయి. ఇక కొన్ని బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక పథకాలను అందించి, వారికి రాయితీలను కూడా ప్రకటిస్తాయి. వాటిని కూడా ఉపయోగించుకోవడానికి ఈ కార్డుతో వీలవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక రాయితీలు, సేవలు అందుతాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కార్డులను డిజిటల్ గా ఇచ్చేందుకు చర్యలుఆరోగ్య మరియు వైద్య సేవలలో రాయితీలకు ఈ కార్డు ఉపయోగపడుతుంది. సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం తీసుకువచ్చే పథకాలు సీనియర్ సిటిజన్లకు ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయి. ఇక ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కార్డులను డిజిటల్ గా అందించడానికి చర్యలు చేపట్టారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్తగా సర్వీస్ ని తీసుకువచ్చి ఈ కార్డును పొందేందుకు వీలు కల్పిస్తున్నారు.మీసేవ కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాల్లోనూ ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పించారు. ఈనెల 1వ తేదీ నుంచి ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ సర్వీస్ తో 50 వేలకు పైబడి సీనియర్ సిటిజన్లు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 85 నుండి 90 శాతం వరకు కార్డులు కూడా అందుకున్నారు.

# తిరుపతి లోకల్స్‌కు అలర్ట్ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ



**తిరుమల:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గురువారం నాడు 57,863 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 31,030 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.04 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లన్నీ భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 24 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు.శ్రీవారి దర్శనం స్థానికుల కోటా టోకెన్లను మే 4వ తేదీ అంటే ఆదివారం జారీ చేయనున్నారు టీటీడీ అధికారులు. ప్రతి నెలా మొదటి మంగళవారం (మే 6వ తేది) స్థానికులకు కల్పించే దర్శనంలో భాగంగా మే 4వ తేది ఆదివారం నాడు స్థానిక దర్శన కోటా టోకెన్లను విడుదల చేయనున్నారు.తిరుపతి స్థానికులకు మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల స్థానికులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో వాటిని అందజేస్తారు. మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన తెల్లవారు జామున 5 గంటల నుండి శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు.తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన స్థానికులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాల్సి ఉంటుంది. స్థానికులకు ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించాలంటూ టీటీడీ పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.కాగా-స్థానికులు శ్రీవారిని దర్శించుకునే 6వ తేదీ నాడే తిరుమలలో శ్రీ పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు ప్రారంభం కానుండటం విశేషం. 6 నుండి 8వ తేదీ వరకు ఈ ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయోత్సవ మండపంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి.మూడు రోజుల పాటు జరుగనున్న ఈ వేడుకల్లో తొలిరోజు శ్రీ మలయప్పస్వామివారు గజవాహనం, రెండవ రోజు అశ్వవాహనం, చివరి రోజు గరుడ వాహనంపై వేంచేపు చేస్తారు. ఉభయ నాంచారులు ప్రత్యేక పల్లకీల్లో పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఆ తరువాత కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తారు.శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు సందర్భంగా మే 6 నుండి 8వ తేదీ వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలకు పురాణ ప్రాశస్త్యం ఉంది. 5,000 సంవత్సరాల కిందట అంటే కలియుగం తొలినాళ్లలో సాక్షాత్తు వైకుంఠం నుండి శ్రీమహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరునిగా భూలోకానికి తరలివచ్చారు.ఆ సమయంలో నారాయణవనాన్ని పరిపాలిస్తున్న ఆకాశరాజు తన కుమార్తె అయిన శ్రీ పద్మావతిని శ్రీవేంకటేశ్వరునికిచ్చి వివాహం చేశారు. ఆకాశరాజు వైశాఖశుద్ధ దశమి శుక్రవారం పూర్వ ఫల్గుణి నక్షత్రంలో నారాయణవనంలో కన్యాదానం చేసినట్లుగా శ్రీ వేంకటాచల మహాత్మ్యం గ్రంథం తెలుపుతోంది.ఆనాటి పద్మావతీ శ్రీనివాసుల కల్యాణోత్సవ ముహూర్తానికి గుర్తుగా ప్రతి వైశాఖ శుద్ధ దశమినాటికి ముందు ఒక రోజు, తరువాత ఒక రోజు కలిపి మొత్తం మూడు రోజుల పాటు పద్మావతీ పరిణయోత్సవాన్ని టీటీడీ నిర్వహిస్తోంది. 1992 నుంచి ఈ ఉత్సవం జరుగుతోంది. ఆనాటి నారాయణవనానికి ప్రతీకగా తిరుమల నారాయణగిరి ఆనవాయితీ.

# ఏటీఎంలో డబ్బులు డ్రా చేస్తున్నారా ఇది తెలుసుకోండి



**హైదరాబాద్, మే 3:** ఏటీఎంలలో డబ్బులు డ్రా చేసే వారినే లక్ష్యంగా చేసుకుని కొత్త రకం మోసానికి తెరలేపారు కొందరు దుండగులు. డబ్బు డ్రా చేసేందుకు వచ్చిన వ్యక్తులకు మాయ మాటలు చెప్పి డబ్బులు రాకుండా చేయడం.. ఆపై వారు వెళ్లిపోగానే ఆ డబ్బును ఈ కేటుగాళ్లు తీసేసుకోవడం చకచకగా జరిగిపోయేవి. ఇలా ఒకటి కాదు రెండు దాదాపు 12 సార్లు ఇదే విధంగా వినియోగదారులను మోసం చేసి డబ్బును కాజేశారు. అయితే తాము డబ్బును విత్ డ్రా చేయన్నప్పటికీ తమ అకౌంట్‌లో నుంచి డబ్బులు కట్ అయినట్లు మెసేజ్‌లు రావడంతో వినియోగదారులు అవాక్కయ్యారు. ఈ విషయాన్ని పోలీ సులకు తెలపడంతో ఆ దుండగుల భరతం పట్టారు పోలీ సులు. ఇంతకు ఏం జరిగిందో ఈ స్టోరీలో చదవండి.బ్యాంకు సెలవు రోజును ఎంచుకుని భద్రతా సిబ్బంది లేని ఏటీఎంలను లక్ష్యంగా చేసుకుని కొత్త తరహా దొంగతనాలకు తెరలేపిన అంతర్రాష్ట్ర దొంగలను తిరుమలగిరి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఏటీఎంల వద్ద వీరు ఏ విధంగా దొంగతనం చేశారనే వివరాలను తిరుమలగిరి ఏసీపీ రమేష్ ఏబీ ఎన్-ఆంధ్రజ్యోతికి తెలియజేశారు. ఏటీఎంల వద్ద వినియోగదారులను మోసం చేసి డబ్బులు కాజేసిన నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన అతిక్ అహ్మద్, మహమ్మద్ డానిష్‌గా గుర్తించారు. వీరు వృత్తిరీత్యా డ్రైవర్లుగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యూపీకి చెందిన ఈ ఇద్దరు దుండుగులు ముంబైలో నివాసం ఉంటున్నారని, ముంబైలోనే ఈ తరహా దొంగతనానికి ప్రణాళిక రచించినట్లు ఏసీపీ తెలిపారు.ఈనెల 27న ఆర్టీఏ కార్యాలయం సమీపంలోని ఎస్బీఐ బ్యాంక్ వద్ద ఉన్న ఏటీఎంలో నగదు ఉపసంహరణ కోసం వచ్చే వినియోగదారులను తప్పుదోవ పట్టించి నగదును అపహరించినట్లు తెలిపారు. ఏటీఎంలలో నగదును విత్ డ్రా చేసే సమయంలో డిస్పెన్సర్‌కు టేపు అతికించి డబ్బులు రాకుండా ఇరుక్కుపోయేలా చేశారు దుండగులు. ఇవేమీ తెలియని వినయోగదారులు ఎప్పటి లాగే ఏటీఎంకు వచ్చి డబ్బులు విత్‌డ్రా చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఎంత చేసినా డబ్బులు వెళ్లిపోయారు.

# సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామంలో 'శంకరనేత్రాలయ' కంటి వైద్య శిబిరం

**కొండారెడ్డి పల్లి:**శంకర నేత్రాలయ సంస్థ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన, కొండారెడ్డి పల్లిలో వారి తల్లి తండ్రుల జ్ఞాపకార్థం, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఇది తెలంగాణాలో శంకరనేత్రాలయ సంస్థ నిర్వహించిన 20వ కంటి శిబిరం. శంకరనేత్రాలయ అమెరికా అధ్యక్షులు బాలారెడ్డి ఇందుర్తి పటిష్ట నాయకత్వంలో, సీఎం రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కృష్ణ రెడ్డి ప్రోత్సాహంతో ఎంతో విజయవంతంగా జరిగిన ఈ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఇందుర్తి గణపతి రెడ్డి కూడా కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకరనేత్రాలయ సంస్థకు, ఈ కార్యక్రమంలో సహాయం అందించిన ప్రతి ఒక్కరిని అభినందించారు.ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఈ శిబిరంలో 1888 మంది రోగులను పరీక్షించి 184 మందికి కంటి శుక్ల వ్యాధులు నివారణ శస్త్ర చికిత్సాలు అక్కడికక్కడే, శంకరనేత్రాలయ వారి ప్రత్యేకంగా నిర్మించిన, మొబైల్ ఆపరేషన్ బస్సులలో విజయవంతంగా నిర్వహించారు. ఎనుముల రాజశేఖర్ రెడ్డి, ఎనుముల వేమా రెడ్డి ఎంతో సమర్ధవంతంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించి, ఉచిత భోజన సదుపాయాన్ని కూడా కల్పించారు.ఎంతో విజయవంతంగా జరిగిన ఈ శిబిరానికి మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ గిరీష్ రావు, శంకరనేత్రాలయ అమెరికా కార్యనిర్వాహక వర్గ సభ్యులైన శ్యామ్ అప్పాలి, మూర్తి రేకపల్లి, వంశీ ఏరువరం, శంకరనేత్రాలయ హౌస్టన్ ట్రస్టీ నారాయణ రెడ్డి ఇందుర్తి తమ పూర్తి సహాయ సహకారాలను అందించారు. వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలపారు.అంకితభావంతో పదిరోజుల పాటు జరిగిన ఈ శిబిరాన్ని, పలువురు ప్రముఖులు సందర్శించి, శంకరనేత్రాలయ సిబ్బందిని అభినందించారు.పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, తెలంగాణా పశుసంవర్ధక శాఖ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ సంఘ అధ్యక్షులు కేవీఎన్ రెడ్డి, తెలంగాణా అకాడమీ అఫ్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) సీఈఓ రాఘవేందర్ సుంకిరెడ్డి, అనూష ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ జలంధర్ రెడ్డి, ఈ శిబిరాన్ని సందర్శించి, శంకరనేత్రాలయ వారు చేస్తున్న సేవలను కొనియాడారు.కొండారెడ్డి పల్లి, పరిసరప్రాంత గ్రామప్రజలు, శంకరనేత్రాలయ సంస్థ అందించిన సేవలు ఎంతో విలువయినవని, తమ జీవితాలలో సరికొత్త వెలుగు నింపిందంటూ తమ కృతజ్ఞతలు తెలియచేశారు. గతంలో మాచారం, అచంపేట్, డిండిచింతపల్లి, పోల్కంపల్లి, వెల్దండ, ఆమనగల్, నంది వడ్డేమాన్ గ్రామాలలో నిర్వహించిన కాంపుల ద్వారా కూడా ఎంతో మంది లబ్ధి పొందారు. భవిష్యత్తులో మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేసి పేదవారిని ఆదుకోవాలని, ప్రభుత్వపరంగా కూడా శంకరనేత్రాలయ సంస్థ చేస్తున్న ఈ ప్రజాహిత కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 05 మే 2025



# ఆసియా కప్ డౌట్.. బంగ్లాదేశ్ టూర్ ఔట్ క్రికెట్ పై పెహల్గాం ఎఫెక్ట్

మొన్నటికి మొన్న జరిగిన చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ వెళ్లేది లేదని చెప్పింది టీమ్ ఇండియా. దీంతో మన జట్టు దుబాయ్ లో మ్యాచ్ లు ఆడింది. అయితే, పెహల్గాం దాడి తర్వాత భారత్–పాక్ క్రికెట్ అనే మాటే వినిపించేదేమో అనే పరిస్థితి నెలకొంటోంది. వాస్తవానికి ఈ ఏడాది మరోసారి టీమ్ ఇండియా–పాకిస్థాన్ తలపడాల్సి ఉంది. దీనికి వేదిక ఆసియా కప్ కానుంది. అయితే, అసలు ఈ ఆసియా కప్ నిర్వహణే అనుమానంలో పడింది. పెహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ పైనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ఆ దేశంతో సమీప భవిష్యత్ లో క్రికెట్ సంబంధాలు ఉండవని తేలిపోయింది. అంతేకాదు.. ఇప్పటివరకు ఐసీసీ టోర్నీల్లో లీగ్ దశలో భారత్–పాక్ మ్యాచ్ లు జరుగుతున్నాయి. ఇకపై నాకౌట్ లో మాత్రమే ఈ రెండు జట్ల మ్యాచ్ నిర్వహించేలా చూస్తున్నారు.




మరోవైపు ఐసీసీ టోర్నీలలోనూ పాక్ తో మ్యాచ్ ల విషయమై దృష్టిపెట్టాలని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఐసీసీని కోరారు. అందుకనే ఆసియా కప్ లో భారత్ ఆడడం కష్టమేనని, టోర్నీని వాయిదా వేస్తారని అంటున్నారు.

ఆసియా కప్ ను దుబాయ్ వంటి న్యూట్రల్ (తటస్థ) వేదికపై నిర్వహిస్తారు. ఈసారి షెడ్యూల్ ను ప్రకటించాల్సి ఉంది. దీనికిముందు టీమ్ ఇండియా.. బంగ్లాదేశ్ లో పర్యటించాల్సి ఉంది. అసలు బంగ్లాకు వెళ్తేనే కదా..?
వచ్చే ఆగస్టులో టీమ్ ఇండియా మూడు వన్డేలు, మూడు టి20ల కోసం బంగ్లాదేశ్ వెళ్లాల్సి ఉంది. కానీ, ఈ టూర్ కూడా క్యాన్సిల్ కావడం ఖాయం అంటున్నారు. కారణం.. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత యూనస్ భారత్ లోని ఈశాన్య రాష్ట్రాల గురించి చేసిన వ్యాఖ్యలు. పైగా బంగ్లాదేశ్ పాకిస్థాన్ కు మద్దతుగా వ్యవహరిస్తోందనే ఆరోపణలున్నాయి. గత ఏడాది ఆగస్టులో బంగ్లా ప్రధాని షేక్ హసీనా ఆ దేశాన్ని వీడి భారత్ కు వచ్చి ప్రవాసంలో ఉంటున్న సంగతి తెలిసిందే. అసలే భారత్ పట్ల కాస్త ద్వేషం ఉన్న యూనస్ వంటివారు.. ఇప్పుడు మరింత కడుపు మంటతో రగులుతున్నారు. అందుకే బంగ్లాదేశ్ టూర్ అవసరమా? అని బీసీసీఐ భావిస్తోందని సమాచారం

# మాల్దీవ్ విందులు సన్ రైజర్స్ దారుణ ఓటమి చిందులు

పది మ్యాచ్ లలో మూడు ఓటములు.. పాయింట్ల పట్టికలో కింది నుంచి రెండో స్థానం.. రన్ రేట్ కూడా అత్యంత దారుణం.. ఛేజింగ్ లో దమ్ము లేదు.. మొదట బ్యాటింగ్ లో చార్మ్ లేదు..నిరుడు మైదానంలో దిగితే 300 కొడతారనే హైప్.. ఈసారి కిందా మీద పడినా 200 కొట్టలేని దుస్థితి.. గెలిచిన మూడు మ్యాచ్ లు కూడా బలహీన జట్లపైనే.. ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో ఇదీ సన్ రైజర్స్ హైదారాబాద్ పరిస్థితి. నిరుడు రన్నరప్ జట్టు ఇదేనా? అనే డౌట్.గ్రౌండ్ లో ప్రదర్శన అలా ఉంటే.. గ్రౌండ్ బయట..? ఏప్రిల్ 25న చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ లో గెలిచాక ఇక ఐపీఎల్ టైటిల్ సాధించామని అనుకున్నారేమో..? సన్ రైజర్స్ జట్టును మాల్దీవ్స్ టూర్ కు పంపారు. అక్కడ బీచ్ లలో ఆటగాళ్లు ఎంజాయ్ చేశారు. తీరా శుక్రవారం గుజరాత్ తో మ్యాచ్ లో చూస్తే దారుణంగా ఓడిపోయారు. దీనికిముందు హైదరాబాద్ లో పబ్ లలో తిరుగుతూ కనిపించారు సన్ రైజర్స్ ఆటగాళ్లు.విహారం, వినోదం, విందులను ఎవరూ కాదనరు.. ఎప్పుడూ క్రికెట్ అనే పరిస్థితి నుంచి రిలాక్స్ కోసం ఇలాంటివి ఉండాల్సిందే. కానీ,



జట్టు తీవ్ర కష్టాల్లో ఉన్నప్పుడు టూర్లు చేసి, మైదానంలో దారుణ ప్రదర్శన కనబరిస్తేనే విమర్శలు వస్తాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతం అలాంటి విమర్శలనే ఎదుర్కొంటోంది. జట్టు కూర్పే బాగోలేదా?సన్ రైజర్స్ ఆటగాళ్ల ఎంజాయ్ మెంట్ ను పక్కనపెడితే జట్టు కూర్పు కూడా విమర్శలకు తావిస్తోంది.

టాప్ ఆర్డర్ (ఓపెనర్లు, వన్ డౌన్) ముగ్గురూ ఎడమ చేతి బ్యాటర్లే. మంచి ఆటగాళ్లే అయినా లెఫ్ట్–రైట్ కాంబినేషన్ చూడాలి కదా? ఇక బౌలింగ్ లోనూ పదును లేదు. టీమ్ ఇండియా సీనియర్ పేసర్ మొహమ్మద్ షమీ తేలిపోయాడు. అతడి కంటే హర్షల్ పటేల్ మెరుగ్గా బౌలింగ్ చేశాడు. ఇక సమర్థుడైన స్పిన్నర్ లేనే లేదు. జీషన్ అన్సారీని తీసుకొచ్చినా అతడు ఇంకా కొత్తవాడే. కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ మంచి బౌలర్ అయినప్పటికీ.. ఈసారి ఐపీఎల్ లో రాణించలేదు.సీజన్ మధ్యలో ఆటగాళ్లను టూర్ తీసుకెళ్లడం కూడా సరైనది కాదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. పోనీ, విరామం, వినోదం తర్వాత ఆటగాళ్లు రెచ్చిపోతారు అనుకుంటే.. అదేమీ జరగలేదు. ఫలితంగా గుజరాత్ చేతిలోనూ ఓడిపోయి ప్లే ఆఫ్స్ రేసు నుంచి దాదాపు ఔట్ అయ్యారు.ఆడేసుకుంటున్న సోషల్ మీడియా సన్ రైజర్స్ మైదానంలో సరిగా ఆడకపోవడాన్ని తేలిగ్గానే తీసుకున్న అభిమానులు.. మైదానం బయట వారి తీరును తట్టుకో లేకున్నారు. ఫలితంగా ట్రోల్స్– మీమ్స్ తో సోషల్ మీడియాలో ఆడేసుకుంటున్నారు.

# గ్రౌండ్ లో అంపైర్లతోనే లొల్లి ఐపీఎల్ లో కెప్టెన్ పై వేటు

తన ఔట్ సందర్భంగానూ వాగ్వాదం.. తమ జట్టు ఫీల్డింగ్ సందర్భంగానూ వాగ్వాదం.. ఇదేదో తోటి ఆటగాళ్లతో కాదు.. అంపైర్లతో.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఓ కెప్టెన్ నిర్వాకం. దీంతో ఈ సీజన్ లో తొలిసారిగా ఓ వేటు పడనున్న కెప్టెన్ గా అతడి పేరు వినిపిస్తోంది. గతంలో ఓవర్లు నిదానంగా వేసినందుకు (స్లో ఓవర్ రేట్) మ్యాచ్ నిషేధం ఎదుర్కొనాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ రూల్ లేకున్నా.. వేరే నిబంధనల కింద ఆ కెప్టెన్ పై సస్పెన్షన్ విధించే అవకాశం కనిపిస్తోంది.టీమ్ ఇండియా యువ బ్యాట్స్ మన్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్ మన్ గిల్ శుక్రవారం సన్ రైజర్స్ హైదరాబాద్ తో మ్యాచ్ లో మంచి జోష్ లో ఉండగా రనౌట్ అయ్యాడు. ఇన్నింగ్స్ 13వ ఓవర్ లో ఇది జరిగింది. తనను ఔట్ ఇచ్చినందుకు ఫీల్డ్ అంపైర్ తో పాటు బౌండరీ లైన్ వద్ద ఉన్న అంపైర్ తోనూ గిల్ వాగ్వాదానికి



దిగాడు. సన్ రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఎల్బీడబ్ల్యూ కోసం 14వ ఓవర్ లో అప్పీల్ చేయగా అంపైర్ ఇవ్వలేదు. డీఆర్ఎస్ లో అంపైర్స్ కాల్ అని రావడంతో గిల్ తీవ్ర అసహనానికి గురయ్యాడు.ఈ రెండు ఘటనలూ గిల్ పై వేటు పడుతుందా? భారీ జరిమానా కూడా విధిస్తారా? అనే చర్చను రేకెత్తిస్తున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.8 ప్రకారం మాత్రం గిల్ పనిష్మెంట్ తప్పించు కోలేడు.ఆర్టికల్ 2.8 ప్రకారం.. అంపైర్ల నిర్ణయంపై తీవ్ర నిరసన తెలపడం, వారి నిర్ణయం ఇష్టం లేకుంటే ఆట ఆపేందుకు ప్రయ త్నించడం, క్రీజు వీడడం, నిరసనలో భాగంగా తలను తీవ్ర స్థాయిలో ఊపడం, ఎల్బీడబ్ల్యూగా ప్రకటించినప్పుడు ఇన్ సైడ్ ఎడ్జ్ తీసుకుందని చెప్పేలా చూపడం, క్యాచ్ పట్టినప్పుడు బంతి బ్యాట్ కు కాకుండా ప్యాడ్లు, భుజానికి తాకిందని మళ్లీ మళ్లీ చెప్పడం, అంపైర్ నుంచి దూకుడుగా టోపీ లాక్కోవడం, అంపైర్ నిర్ణయంపై తీవ్రస్థా యిలో చర్చించడం తప్పదాలు. వీటిలో రెండు సెక్షన్లు మాత్రం గిల్ కు సరిపోయే చాన్సుంది.

# మీ ఫోన్ రిపేర్ సాధ్యమేనా మంత్రిత్వ శాఖ త్వరలో కీలక నిర్ణయం తీసుకోబోతోంది




**న్యూఢిల్లీ:** కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ త్వరలో కీలక నిర్ణయం తీసుకోబోతోంది. స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లకు రిపేరబిలిటీ సూచీ (ఇండెక్స్)ని తప్పనిసరి చేయబోతోంది. దీని ప్రకారం వీటిని తయారు చేసి అమ్మే కంపెనీలు ఇక తప్పనిసరిగా రేటింగ్ రూపంలో వాటి రిపేరబిలిటీ ఇండెక్స్‌ను సూచించాలి. ఇది ప్రస్తుతం ఇంధన సామర్థ్యానికి సంబంధించి ఏసీలు, బల్బులు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లకు అమలు చేస్తున్న రేటింగ్స్ రూపంలో ఉంటుంది. తాము కొన్న స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, కంప్యూటర్లు, ఇతర కీలక ఎలక్ట్రానిక్ పరికరాలకు సరైన రిపేర్ సదుపాయాలు లభించడం లేదని వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో కేంద్ర ప్రభుత్వం ఈ చర్య తీసుకోబోతోంది. దీంతో వినియోగదారులు ఈ వస్తువులను కొనే ముందే ఈ ఇండెక్స్ ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకుంటారని భావిస్తున్నారు.దీనికి సంబంధించి కేంద్ర వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి భారత్ ఖేరా నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఇప్పటికే ఒక నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం త్వరలోనే రిపేరబిలిటీ ఇండెక్స్‌కు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేస్తుందని మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే చెప్పారు. ముందు స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లకు ఈ సూచీని అమలు చేసి తర్వాత ల్యాప్‌ట్యాపలు, డెస్క్ టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలన్నిటికి విస్తరిస్తారని ఆమె తెలిపారు. ఆయా వస్తువులకు సంబంధించిన రిపేరబిలిటీ ఇండెక్స్‌ను ప్రతి కంపెనీ తన విక్రయ కేంద్రం, ప్యాకింగ్, వెబ్‌సైట్ల ద్వారా తెలియజేయాల్సి ఉంటుంది.
రేటింగ్ ఇలాఎలక్ట్రానిక్ పరికరాల్లోని కీలక విడిభాగాలైన డిస్‌ప్లే స్క్రీన్లు, బ్యాటరీలు, కెమెరా అసెంబ్లీలు, చార్జింగ్ పోర్టులు, స్పీకర్లను రిపేర్ చేయడానికి ఉన్న అవకాశం, అందుబాటులో ఉండే విడిభాగాలు, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ విదానాల ఆధారంగా ఈ రిపేరబిలిటీ ఇండెక్స్ రేటింగ్స్ ఉంటాయి. ఏదైనా ఒక సర్వీస్ సంతృప్తికరంగా ఉంటే ఐదు పాయింట్లు, మధ్యస్థంగా ఉంటే మూడు పాయింట్లు ఇస్తారని భారత్ ఖేరా తెలిపారు. అమెరికా, ఈయూ, ఫ్రాన్స్‌తో సహా అనేక దేశాలు ఇప్పటికే ఈ రిపేరబిలిటీ ఇండెక్స్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. ఇప్పుడు భారత్ కూడా ఈ విధానానికి సిద్ధమవుతోంది.

# ఏ కారణాల వల్ల ఆరోగ్య బీమా క్లెయిమ్ తిరస్కరిస్తారు

తరచుగా ప్రజలు ఆరోగ్య బీమాను కొనుగోలు చేసిన తర్వాత బీమా కంపెనీ వారి చికిత్స ఖర్చు మొత్తాన్ని భరిస్తుందని అనుకుంటారు. కానీ ఆ వాదన తిరస్కరించబడినప్పుడు, ఇబ్బంది, కోపం రెండూ పెరుగుతాయి. బీమా కంపెనీలు ఉద్దేశపూర్వకంగా క్లెయిమ్‌లను తిరస్కరిస్తాయా అనే ప్రశ్న తలెత్తుతుంది? అయితే ఇది ప్రతిసారీ జరగదు. నిజానికి చాలా సందర్భాలలో కొంచెం జాగ్రత్తగా ఉంటే క్లెయిమ్ తిరస్కరణను నివారించవచ్చు. అందుకే ఆరోగ్య బీమా క్లెయిమ్‌లు తిరస్కరించడానికి గల కారణాలు, మీరు దానిని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.ముందుగా ఉన్న వ్యాధులను బహిర్గతం చేయకపోవడం:'అత్యంత మంచి విశ్వాసం' సూత్రం ఆరోగ్య బీమా ప్రపంచంలో వర్తిస్తుంది. దీని అర్థం బీమాను కొనుగోలు చేసేటప్పుడు పాలసీదారుడు, బీమా కంపెనీ ఇద్దరూ పూర్తి నిజాయితీతో సమాచారాన్ని పంచుకోవాలి. కానీ చాలా మంది మధుమేహం, అధిక రక్తపోటు లేదా గుండె సమస్యలు వంటి ముందుగా ఉన్న పరిస్థితులను వెల్లడించరు. ఇలా చేయడం ద్వారా బీమా కంపెనీ మీ క్లెయిమ్‌ను తిరస్కరించవచ్చు. దీన్ని నివారించడానికి మార్గం చాలా సులభం. పాలసీని కొనుగోలు చేసేటప్పుడు ఏదైనా అనారోగ్య సమస్య మీకు చిన్నదిగా అనిపించినా, మీ పూర్తి వైద్య చరిత్రను వెల్లడించండి. ఇది మీ క్లెయిమ్‌ను సురక్షితంగా ఉంచుతుంది.
పాలసీ నిబంధనలను సరిగ్గా చదవకపోవడం:తరచుగా ప్రజలు పాలసీని కొనుగోలు చేసేటప్పుడు దాని నిబంధనలు, షరతులను జాగ్రత్తగా చదవరు. మీరు తరువాత క్లెయిమ్ చేసినప్పుడు చికిత్స బీమా పరిధిలోకి రాలేదని లేదా దానిపై వర్తించే వెయిటింగ్ పీరియడ్ ఉందని మీరు కనుగొంటారు. చాలా పాలసీలలో శస్త్రచికిత్సలకు (హెర్నియా, కంటిశుక్లం వంటివి) 2–3 సంవత్సరాలు వేచి ఉండే సమయం ఉంటుంది. దీన్ని




నివారించడానికి పాలసీ అన్ని నిబంధనలు, షరతులను జాగ్రత్తగా చదవండి. మీకు ఏమీ అర్థం కాకపోతే, ఏజెంట్‌ను లేదా బీమా కంపెనీని అడగండి.సకాలంలో బీమా పాలసీని పునరుద్ధరించకపోవడం:మీ పాలసీ ల్యాప్స్ అయితే బీమా కంపెనీ మీ క్లెయిమ్‌ను తిరస్కరించవచ్చు. కొన్నిసార్లు ప్రీమియం చెల్లించడానికి చివరి తేదీ ఎప్పుడు అనేది ప్రజలు మర్చిపోతారు. దీని వలన వారి కవరేజ్ గడువు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ పాలసీని ఆటో–పే మోడ్‌లో ఉంచాలి. చెల్లింపులు సకాలంలో జరిగేలా మీరు రిమైండర్‌లను కూడా సెట్ చేయవచ్చు.తప్పు లేదా అసంపూర్ణ పత్రాలను అందించడం:క్లెయిమ్ ప్రక్రియ సమయంలో అవసరమైన పత్రాలు లేకపోవడం వల్ల మీ క్లెయిమ్ నిలిపివేయవచ్చు లేదా తిరస్కరించబడవచ్చు. చాలా సార్లు ప్రజలు ఆసుపత్రి బిల్లులు, వైద్య నివేదికలు లేదా డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌ను సురక్షితంగా ఉంచుకోరు. దీని కారణంగా క్లెయిమ్ ఆమోదించరు. దీన్ని నివారించడానికి కొన్ని విషయాలను పాటించాలి.అన్ని మెడికల్ రిపోర్ట్‌లను సురక్షితంగా ఉంచండి.ఆసుపత్రి బిల్లు, డిశ్చార్జ్ కాపీని తీసుకోండి.బీమా కంపెనీకి అవసరమైన అన్ని పత్రాలను సకాలంలో సమర్పించండి.పాలసీ కింద కవర్ కాని చికిత్సప్రతి ఆరోగ్య బీమా పాలసీ కొన్ని అనారోగ్యాలు, చికిత్సలను కవర్ చేస్తుంది. మరికొన్నింటిని కాదు. ఉదాహరణకు, కాస్మెటిక్ సర్జరీ, దంత చికిత్స, సంతానోత్పత్తి చికిత్సలు మొదలైనవి సాధారణంగా కవర్ చేయవు. మీరు అలాంటి చికిత్స కోసం క్లెయిమ్ చేస్తే, అది తిరస్కరించవచ్చు.ఈ సమస్యను నివారించడానికి మీ పాలసీలోని 'చేర్పులు' 'మినహాయింపులు' జాబితాను జాగ్రత్తగా చదవండి.

# కోహ్లీ ధోనీ.. ఇదే చివరి మ్యాచ్ అవుతుందా..



వరుస విజయాలతో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఈ రోజు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో తలపడుతోంది వర్షం ఈ మ్యాచ్‌కు అడ్డంకిగా మారుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మ్యాచ్ జరిగి ఆర్సీబీ విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో అగ్ర స్థానానికి చేరడమే కాకుండా ప్లే ఆఫ్స్ కోసం బెర్త్‌ను కూడా ఖరారు చేసుకుంటుంది.ఇరు జట్లలో కీలక ఆటగాళ్లు ఎంత మంది ఉన్నా ధోనీ, కోహ్లీ పైనే అందరి కళ్లూ ఉంటాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈ సీజన్ తర్వాత ధోనీ ఐపీఎల్ నుంచి రిటైర్ అవుతాడని వార్తలు వస్తున్నాయి. అదే కనుక జరిగితే ధోనీ, కోహ్లీ కలిసి ఆడే చివరి మ్యాచ్ ఇదే అవుతుంది. దీంతో క్రికెట్ ఫ్యాన్స్ ఈ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆర్సీబీకి కోహ్లీ కచ్చితంగా కీలక ఆటగాడు. దేవ్‌దత పడిక్కళ్, రజత్ పటిదార్ మిడిలార్డర్‌లో కీలక పరుగులు చేస్తున్నారు. ఇక, గత మ్యాచ్‌లో ఆల్ రౌండర్ కృనాల్ పాండ్యా మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు.బెంగళూరు బౌలింగ్ విభాగం అత్యంత పటిష్టంగా కనబడుతోంది. హేజల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ లైన్ అండ్ లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేస్తూ పరుగులు నియంత్రిస్తున్నారు. ఇక, సుయాశ్ శర్మ, కృనాల్ పాండ్యా కూడా స్పిన్‌తో ఆకట్టుకున్నారు. మరోవైపు చెన్నై ఆటగాళ్లు ఎవరూ పెద్దగా రాణించడం లేదు. గత మ్యాచ్‌లో సామ్ కరన్ ఓ హాఫ్ సెంచరీ సాధించాడు. శివమ్ దూబే కూడా పరుగులు చేస్తున్నాడు. బౌలింగ్‌లో నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్ ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే ప్లే ఆఫ్స్ అవకాశాలను దూరం చేసుకున్న చెన్నై ఈ మ్యాచ్‌లో కొత్త వాళ్లకు ఛాన్స్ ఇచ్చే అవకాశాలు కనబడుతున్నాయి.

## గెలిస్తే మళ్లీ టాప్ ప్లేస్‌కు.. చెన్నైపై ఆర్సీబీ జోరు కొనసాగేనా



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లో అంచనాలకు మించి రాణిస్తోంది. వరుస విజయాలతో టాప్ త్రీలో కొనసాగుతోంది. ఈ రోజు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో తలపడుతోంది ఈ మ్యాచ్‌లో కూడా ఆర్సీబీ విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో అగ్ర స్థానానికి చేరడమే కాకుండా ప్లే ఆఫ్స్ కోసం బెర్త్‌ను కూడా ఖరారు చేసుకుంటుంది. ఇలాంటి కీలకమైన మ్యాచ్‌లో ఆర్సీబీని చెన్నై టీమ్ కాకుండా వర్షం భయపెడుతోంది. ఈ రోజు మ్యాచ్ వర్షం వల్ల దాదాపుగా రద్దయ్యే ప్రమాదం ఉందని వార్తలు వస్తున్నాయి.వర్షం వల్ల మ్యాచ్ రద్దయితే ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకునేందుకు ఆర్సీబీ మరికొంత సమయం వెయిట్ చేయకతప్పదు. గత రెండ్రోజులుగా బెంగళూరు నగరం వర్షంతో తడిసి ముద్దవుతోంది. ఈ రోజు కూడా సాయంత్రం నాలుగు గంటల నుంచి పది గంటల వరకు వర్షం కురిసే అవకాశాలు 50 శాతం కంటే ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఒకవేళ వర్షం అవకాశం ఇస్తే చెన్నైపై గెలవడం బెంగళూరుకు పెద్ద కష్టం కాదు. పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న బెంగళూరు ఈ మ్యాచ్‌లో కనుక గెలిస్తే మళ్లీ టాప్ ప్లేస్‌కు చేరుతుంది.ఐపీఎల్ చరిత్రలో బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు ఇప్పటివరకు 35 సార్లు తలపడ్డాయి. వాటిల్లో 21 సార్లు చెన్నై గెలపొందింది. 13 సార్లు బెంగళూరు గెలిచింది. ఒక్క మ్యాచ్ రద్దయింది. ఈ సీజన్‌లో ఈ రెండు జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో చెన్నైపై ఆర్సీబీ ఏకంగా 50 పరుగుల తేడాతో గెలుపొందింది. కాగా, చిన్నస్వామి స్టేడియంలో ఈ రెండు జట్లు ఇప్పటివరకు 11 సార్లు తల పడ్డాయి. రెండు జట్లు చెరో ఐదు సార్లు విజేతలుగా నిలిచాయి. ఒక్క మ్యాచ్ రద్దయింది. మరి, ఈ రోజు మ్యాచ్ జరిగాలని బెంగళూరు అభిమానులు వేయి దేవుళ్లకు మొక్కుకుంటున్నారు.

## రోజు రూ.80కే రీఛార్జ్ ప్లాన్ డేటాతోపాటు అన్ లిమిటెడ్ కాలింగ్




ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇంటర్ నెట్ మొబైల్ లేకుండా ఉన్న వారు చాలా తక్కువ అని చెప్పవచ్చు. గ్రామాల్లో సైతం అనేక మంది స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో మొబైల్ వినియోగదారులను ఆకట్టుకునేందుకు టెలికాం కంపెనీలు అనేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జియో రూ.895 దీర్ఘకాలిక రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. అధిక విలువ, సౌకర్యవంతమైన ఉపయోగం, దీర్ఘకాలిక సేవలను కలిగిన ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులు ఏడాది పొడవునా నిరంతర కనెక్టివిటీని ఆస్వాదించవచ్చు. చౌక ధరలో అధిక ప్రయోజనాలు అందించే ఈ ప్లాన్, గ్రామీణ, శాశ్వత కనెక్టివిటీ కోరుకునే వినియోగదారులకు మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.ఈ ప్లాన్ రోజువారీ ఖర్చు ప్రకారం చూస్తే సుమారు రూ. 2.66 మాత్రమే, అంటే నెలకు రూ. 80 కంటే తక్కువ. ఇది కాలింగ్, తక్కువ డేటా ఉపయోగించే వినియోగదారులకు ఇది అనుకూలంగా ఉంటుంది.వృద్ధులకు చాలా ప్రత్యేకంఈ ప్లాన్ వృద్ధుల కోసం ఎక్కువ సౌకర్యంగా ఉంటుంది. ఎందుకంటే ఇది వారికి తరచుగా రీచార్జ్ చేయాల్సిన అవసరాన్ని తొలగిస్తుంది. అలాగే, కాలింగ్, %హామీ% వంటి అవసరాలను సంతృప్తి పరుస్తుంది.ఈ ప్లాన్ ద్వారాఈ ప్లాన్ ప్రత్యేకంగా జియోఫోన్ వినియోగదారుల కోసం అందుబాటులో ఉంది. ఇతర స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఈ ప్లాన్‌ను ఉపయోగించలేరు. అయితే, వారు జియోఫోన్‌లోకి మారితే ఈ ప్లాన్‌ను ఉపయోగించుకోవచ్చు.నోట్: ఆంధ్రజ్యోతి జియో ప్లాన్ తీసుకోవాలని సూచించదు. సమాచారం మాత్రమే అందిస్తుంది. మీకు ఆసక్తి ఉంటే ఆన్?లైన్ లేదా ఆఫ్?లైన్ విధానంలో దీని కోసం సంప్రదించి, నిర్ణయం తీసుకోవచ్చు.

## ఇక అమెరికాలో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే



**న్యూఢిల్లీ:** అమెరికా మార్కెట్లో ఇకపై మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే ఎక్కువగా దర్శనమి వ్వనున్నాయి. ఈ ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అధిక వాటా భారత్ నుంచి దిగుమతి చేసుకోనున్నట్లు యాపిల్ సీఈఓ టిమ్‌కుక్ వెల్లడించారు. అమెరికాలో విక్రయించే అధిక శాతం ఐప్యాడ్, మ్యాక్, యాపిల్ వాట్, ఎయిర్‌పాడ్స్‌ను వియత్నాం ప్లాంట్ల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర మార్కెట్లలో విక్రయించే ఐఫోన్లను మాత్రం చైనా నుంచి సమీకరించనున్నట్లు ఈ మార్చితో ముగిసిన రెండో త్రైమాసిక ఫలితాల విడుదల అనంతరం అనలిస్ట్ కాల్ కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల అనిశ్చితి నేపథ్యంలో యాపిల్ ఈ నిర్ణయం తీసుకుంది. సుంకాలతో జూన్ క్వార్టర్‌లో 90 కోట్ల డాలర్ల (రూ.7,650 కోట్లు) మేర భారం పడవచ్చని కంపెనీ అంచనా వేసింది.

## ఇంట్రాడేలో 81,000 పైకి సెన్సెక్స్




ముంబై: ప్రామాణిక ఈక్విటీ సూచీలు శుక్రవారం స్వల్పంగా లాభపడ్డాయి. ట్రేడింగ్ తొలి గంటలో సెన్సెక్స్ 935 పాయింట్లు ఎగబాకి 81,177.93 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందంపై ఆశలు, ఏప్రిల్ నెల జీఎస్టీ వసూళ్లు సరికొత్త ఆల్‌టైం రికార్డు స్థాయికి చేరడం, విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు కొనసాగడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలు ఇందుకు దోహదపడ్డాయి. అయితే, ఈక్విటీ మదుపరులు మళ్లీ లాభాల స్వీకరణకు దిగడంతో సూచీ ప్రారంభ లాభాలను నిలుపుకోలేకపోయింది. చివరికి 259.75 పాయింట్ల వృద్ధితో 80,501.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ప్రారంభ ట్రేడింగ్‌లో ఒక శాతానికి పైగా పెరిగి 24,589 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసినప్పటికీ, ఆఖరికి 12.50 పాయింట్ల స్వల్ప లాభంతో 24,346.70 వద్ద ముగిసింది.అవాంటెల్ రూ.80 కోట్ల సమీకరణ: రైట్స్ ఇష్యూ ద్వారా రూ.80.90 కోట్లు సమీకరించనున్నట్లు లిమిటెడ్ ప్రకటించింది.

సోమవారం,
05 మే 2025

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మెగాస్టార్ చిరంజీవితో సినిమా నయనతార రెమ్యునరేషన్ ఎంతో తెలుసా



కోలీవుడ్ స్టార్ నటి, లేడీ సూపర్ స్టార్ నయనతారకు దక్షిణ భారతదేశంలో విపరీతమైన డిమాండ్ ఉంది. ఓ వైపు స్టార్ హీరోల సినిమాలు చేస్తూనే మరో వైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు చేస్తోందీ అందాల తార. నయనతారను 'లేడీ సూపర్ స్టార్' అని పిలవడానికి కారణం ఆమె పోషించిన పాత్రలే అని చెప్పవచ్చు. తాజాగా ఈ ముద్దుగుమ్మ దక్షిణ భారతదేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా మారిందని సమాచారం. భారీ బడ్జెట్ చిత్రాలకు నయనతార సుమారు 10 కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటుంది. గతంలో షారుఖ్ ఖాన్ జవాన్ సినిమాలో నటించినందుకు ఆమె ఇదే స్థాయిలో పారితోషికం అందుకుంది. ఇప్పుడు కూడా దీనిని కొనసాగిస్తోందీ అందాల తార. అయితేఇది ఇప్పుడు దాదాపు రెట్టింపు అయ్యిందని తెలుస్తోంది. ప్రస్తుతం నయనతార మెగాస్టార్ చిరంజీవితో ఒక సినిమా చేయనుందని తెలుస్తోంది. ఈ పాత్ర కోసం ఆమె తన కెరీర్‌లో అత్యధిక పారితోషికం అందుకుంటోందని తెలుస్తోంది.చిరంజీవి సినిమా కోసం నయనతార 18 కోట్ల రూపాయలు అడిగిందని సమాచారం.

ఈ సినిమాలో ఆమె పాత్రకు ప్రాధాన్యంతో పాటు నిడివి ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. అందుకే నయన్ అంత పెద్ద మొత్తాన్ని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీని గురించి నిర్మాతలు ప్రస్తుతం లేడీ సూపర స్టార్ తో చర్చలు జరుపుతున్నారు. ఒక వేళ ఇదే నిజమైతే, ఆమె దక్షిణ భారతదేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటి నయనతారే అవుతుంది .ప్రియాంక చోప్రా భారత దేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా గుర్తింపు పొందింది. రాజమౌళి-మహేష్ బాబు సినిమాకు ఆమె 30 కోట్ల తీసుకుంటోందని తెలుస్తోంది. ఇక దీపిక, అలియా, కంగనా రనౌత్ కూడా 15-20 కోట్ల రూపా యల రెమ్యు నరేషన్ తీసుకు ంటున్నట్లు సమాచారం.

ఆ తర్వాతి స్థానంలో నయనతార ఉందని చెబుతున్నారు. అయితే దక్షిణాన మాత్రం నయన తారే టాప్ లో ఉంటోందని టాక్.

# థియేటర్లలో ఒక్క టికెట్ కూడా అమ్ముడుపోని తెలుగు స్టార్ హీరో సినిమా




సినిమా తీస్తున్నామంటే 24 విభాగాలపై దర్శకుడికి పూర్తి అవగాహన ఉండాలి. ప్రతి సన్నివేశాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి. మనల్ని నమ్మి నిర్మాత డబ్బులు పెట్టుబడిగా పెడుతున్నాడంటే అతను దేవుడితో సమానం. అతనికి రూపాయికి మరో రూపాయిని లాభంగా తీసుకు రావడానికి కష్టపడాలి. డబ్బు మనదికాదులే సినిమా ఎలా తీసినా చెల్లుబాట వుతుందనుకుంటే అంతకుమించిన తప్పిదం మరొకటి ఉండదు. సినిమాను కూడా ఎలా పడితే అలా తీస్తామంటే కెరీర్ కూడా లేకుండా పోతుంది. ఇటువంటి సంఘటనలు తెలుగు సినీ పరిశ్రమలో తరుచుగా చోటుచేసుకుంటూనే ఉంటాయి. తాజాగా ఇటీవల విడుదలైన రెండు సినిమాలు కూడా కనీసం ఒక్క టికెట్ కూడా అమ్ముడుపోకుండా ఘోరమైన ఫ్లాప్ ను మూటకట్టుకున్నాయి.అంచనాలు భారీగా ఉండేవికానీ..విజయ్ దేవరకొండ - మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన ఫ్యామిలీస్టార్ సినిమాను వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానరుపై దిల్ రాజు నిర్మించారు. పరశురామ్ దర్శకుడు. గీతగోవిందం తర్వాత పరశురామ్ - విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో సినిమా కాబట్టి అంచనాలు భారీగా ఉండేవి. విడుదలైన తర్వాత సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఈ సినిమా ఐదోరోజు థియేటర్లలో ఒక్క టికెట్ కూడా అమ్ముడుపోలేదు. దీనికి దర్శకుడే పూర్తి బాధ్యత వహించాలి. కథ చెప్పేటప్పుడు ఒకటి.. చెప్పిన తర్వాత మరోలా ప్రమాదంలో పడుతుంది.

# పుష్ప లాంటి సినిమాలు చాలా వచ్చాయ్.. కింగ్ నాగార్జున షాకింగ్ కామెంట్స్



తెలుగు సినిమా ఖ్యాతిని మరింత పెంచిన సినిమాల్లో అల్లు నటించిన పుష్ప కూడా ఉంటుంది. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రెండు పార్టులుగా వచ్చిన ఈ మూవీ.. పాన్ ఇండియా లెవెల్లో భారీ హిట్ అందుకుంది. బన్నీ ఈ చిత్రంతో బాలీవుడ్ ప్రేక్షకులను కూడా పలకరించారు. ఎటువంటి అంచనాలు లేకుండా బాలీవుడ్ లో రిలీజైన పుష్ప-1 ఘన విజయాన్ని సాధించింది. ఒక్క బాలీవుడ్ లోనే ఏకంగా రూ.100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ క్రమంలో పుష్ప-2 పై కూడా హిందీ ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.వారి అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా వచ్చిన పార్ట్ 2.. విడుదలైన రోజు నుంచే పుష్ప రాజ్ బాక్సాఫీస్ వద్ద తన హవాని చూపించింది. ఒక్క బాలీవుడ్ లోనే వందల కోట్ల రూపాయలను కలెక్ట్ చేసింది. హౌస్ ఫుల్ థియేటర్లతో వరల్డ్ వైడ్ గా పుష్ప-2 1800 కోట్లు వసూలు చేసింది. దీంతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయారు. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'వేవ్స్' సమ్మిట్ లో ఈ సినిమా గురించి కింగ్ నాగార్జున షాకింగ్ కామెంట్స్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.వేవ్స్ సమ్మిట్ 2025లో పాల్గొన్న నాగార్జున మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులకు 'పుష్పరాజ్', 'రాకీ భాయ్' లాంటి పాత్రలు కొత్తగా అనిపించకపోవచ్చని అన్నారు. కానీ బాలీవుడ్ ప్రేక్షకులకు అవి సరికొత్త అనుభవం అన్నారు. అలాంటి పాత్రలు చూసినప్పుడు వారు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. కథను నిజాయితీగా చెప్పినప్పుడు అది ఎక్కడైనా వర్కౌట్ అవుతుంది. బాహుబలి ఇందుకు అద్భుత ఉదా హరణ అని తెలిపారు. కేవలం హీరోల ఎలివేషనే కాదు బలమైన కథలతోనే ఆయా చిత్రాలు విజయాలు సాధించాయని చెప్పుకొచ్చారు. నాగార్జునతో పాటు అమీర్ ఖాన్, కరీనా కపూర్, విజయ్ దేవరకొండ సహా పలువురు నటీనటులు ఈ వేడుకకు హాజరయ్యారు.ఇక ఇప్పటికే పుష్ప-3 ర్యాంపేజ్ కూడా రాబోతున్నట్లు ప్రకటించింది చిత్ర యూనిట్. ఈ విషయంపై దర్శకుడు సుకుమార్, హీరో అల్లు అర్జున్ మాత్రం పూర్తి స్థాయిలో వివరణ ఇవ్వలేదు. కానీ బన్నీ ఫ్యాన్స్ మాత్రం పుష్ప-3 షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందా.. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా చేస్తున్నారు.

# ఆమె రాకతో మా ఇంట్లో కొత్త కళ వచ్చింది



నటి శ్రీలీల ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఓ పాప ఫొటో ఎంతగా వైరల్ అయిందో తెలిసిందే. చిన్న పిల్లతో ఉన్న ఫొటో పెట్టి 'మా కుటుంబంలోకి కొత్త వ్యక్తి వచ్చేసింది' అని క్యాప్షన్ పెట్టారు. ఇప్పటికే శ్రీలీల ఇద్దరు దివ్యాంగులను దత్తత తీసుకుని వారి ఆలనా పాలనా చూస్తోంది. సోషల్ మీడియాలో మరోపాప ఫొటో చూసేసరికి అంతా మరో పాపను దత్తత తీసుకొందా? లేక ఎవరీ పాప అంటూ సెర్చ్ చేయడం మొదలుపెట్టారు. అయితే తాజాగా ఆ పాప ఎవరో చెబుతూ శ్రీలీల మరో ఫొటో పోస్ట్ చేశారు. ఆమె తన సోదరి కుమార్తె అని చెప్పారు " సోదరి కుమార్తె మా ఇంటికి కొత్త కళ తీసుకొచ్చింది. ముఖ్యంగా పిన్నిలో మరింత జోష్ నింపింది" అని పేర్కొన్నారు.వరుస చిత్రాలతో బిజీగా ఉంది శ్రీలీల. మరో పక్క డాక్టర్ చదువుతోంది. టాలీవుడ్‌లో వరుస సినిమాలతో అలరిస్తోన్న శ్రీలీల బాలీవుడ్‌లోనూ అవకాశం అందుకుంది. కార్తిక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఈ ఏడాది దీపావళికి ముందుకు రానుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న 'పెద్ది'లో శ్రీలీల ఓ ప్రత్యేక గీతంలో కనిపించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# పహల్గాం దాడి తన వ్యాఖ్యలపై విజయ్ దేవరకొండ క్లారిటీ



టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల జరిగిన 'రెట్రో' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలపై కొందరు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలపై విజయ్ దేవరకొండ క్లారిటీ ఇచ్చారు. ఎవరినీ బాధ పెట్టడం తన ఉద్దేశం కాదన్నారు. మనమంతా ఐక్యంగా ఉండాలని చెప్పారు.'నేను 'రెట్రో' ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలు కొందరి మనోభావాలను దెబ్బతీసినట్లు నా దృష్టికి వచ్చింది. దీనిపై క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నాను. ఏ వర్గాన్నీ, ఏ తెగనూ బాధ పెట్టడం నా ఉద్దేశం కాదు. వారిని నేను ఎంతో గౌరవిస్తాను. భారతదేశంలోని ప్రజలంతా ఒక్కటేనని భావిస్తాను. మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి. ఐక్యంగా నిలబడాలి' అని విజయ్ దేవరకొండ అన్నారు.ఇంకా, 'నేను ఏ సమూహంపైనా ఉద్దేశపూర్వకంగా ఎప్పుడూ వివక్ష చూపలేదు. వారందరూ నా కుటుంబసభ్యులు, నా సోదరులే అని అనుకుంటాను. నేను చేసిన వ్యాఖ్యల వల్ల ఎవరైనా బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నాను. శాంతి గురించి మాట్లాడటమే నా ఏకక లక్ష్యం' అని విజయ్ దేవరకొండ తన ప్రకటనలో స్పష్టం చేశారు.చారిత్రక, నిఘంటు దృష్టి కోణంలోనే నేను ఆ పదాన్ని ఉపయో గించాను. వందల ఏళ్ల కిందట సమాజం, ప్రజలు గుంపులుగా వ్యవస్థీకృతమై ఉండే వాళ్లని నా ఉద్దేశం. అలాంటి సమయంలో రెండు వర్గాల మధ్య తరచూ ఘర్షణలు చోటు చేసుకునేవి. అంతేకానీ, ఇప్పుడున్న షెడ్యూల్ ట్రైబ్స్‌ని ఉద్దేశించి నేను వ్యాఖ్యలు చేయలేదు. బ్రిటీష్ వారు భారతదేశాన్ని పాలించడం మొదలుపెట్టిన తర్వాత ఇలా వర్గీకరణ అనేది జరిగింది. అలా జరిగి కనీసం 100 సంవత్సరాలు కూడా పూర్తి కాలేదని విజయ్ దేవరకొండ పేర్కొన్నారు.విజయ్ దేవరకొండ రెట్రో ప్రీరిలీజ్ కార్యక్రమంలో మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిపై మండిపడ్డారు. ఉగ్రవాదులకు బ్రెయిన్ ఉండదని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే వందల ఏళ్ల క్రితం ట్రైబ్స్ కొట్టుకున్నట్లు అంటూ దాడినుద్దేశించి వ్యాఖ్యానించారు. అయితే, గిరిజనులను విజయ్ అవమానించారంటూ తెలంగాణ ట్రైబల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది కిషన్ రాజ్ చౌహాన్, ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# వెంకీతో మరో సినిమాకు శ్రీకారం..



హిట్ 1, హిట్ 2 సినిమాలతో సక్సెస్‌ఫుల్ జర్నీ కొనసాగిస్తున్నారు దర్శకుడు శైలేష్ కొలను ఇప్పుడు 'హిట్ 3'తో మరో హిట్ తన ఖాతాలో వేసుకొన్నాడు. అయితే మధ్యలో వెంకటేశ్‌తో చేసిన 'సైంధవ్' డిజాస్టర్ అయింది. వెంకటేష్‌కి 75వ సినిమా ఇది. ఈ సినిమా పరాజయం శైలేష్ పరుగులకు బ్రేక్ వేసింది. అయితే.. త్వరలోనే వెంకీతో మరో సినిమా చేస్తానని, ఎలాగైనా హిట్ కొడతానని నమ్మకంతో చెబుతున్నాడీ దర్శకుడు. 'శైంధవ్' ఫ్లాప్ తర్వాత వెంకటేష్ తనకు మానసికంగా అండగా నిలిచారని, ఇద్దరి మధ్య బాండింగ్ పెరిగిందని, మెంటర్‌గా మారారని చెప్పారు.ప్రతీ విషయంలోనూ వెన్నుదన్నుగా నిలిచారని అలాంటి హీరోకి హిట్ ఇవ్వలేకపోయానన్న బాధ బాగా ఉందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు శైలేష్. అందుకే వెంకీతో ఓ సినిమా తీసి హిట్ కొట్టి పాత లెక్క తీర్చుకుంటానని అంటున్నారు. తాజాగా హిట్ -3 సక్సెస్‌గా ఆడుతోంది. దీంతో వెంకటేష్ నుంచి పిలుపు రావచ్చని ఆశిస్తున్నాడు దర్శకుడు. శైలేష్ వరుసగా యాక్షన్ థ్రిల్లర్లు, ఇన్వెస్టిగేషన్ డ్రామాలే తీస్తున్నాడు. ప్రస్తుతం ఆ జానర్‌కు కాస్త బ్రేక్ ఇవ్వాలనుకొంటున్నాడట. ఆయన రొమాంటిక్ కామెడీ జోనర్‌లో ఓ కథని సిద్ధం చేయాలనుకొంటున్నారట. వినోదాత్మక చిత్రాలంటే వెంకటేశ్ గుర్తొస్తారు. అందుకే వెంకీ కోసం కామెడీ టచ్ ఉన్న కథని రాసుకొంటే కాంబో సెట్ అయినట్లు అవుతుంది.

# తెలుగు హీరోలకి ముస్లీం పాత్రలు ఎందుకు రాయరు యంగ్ హీరో



తెలుగు చిత్ర పరిశ్రమలో విభిన్న పాత్రల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు 'కమల్ కామరాజు'. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన గోదావరి సినిమాలో ఒక పాత్రలో కనిపించాడు కమల్. ఆ తర్వాత ఆవకాయ్ బిర్యానీ సినిమాలో హీరోగా నటించి.. పలు సినిమాల్లో ముఖ్యపాత్రలు పోషించారు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ నటించిన 'అర్జున్ రెడ్డి' చిత్రంలో కూడా మంచి నటనతో మెప్పించాడు. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తున్న ఈయన.. రీసెంట్ గానే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ టాలీవుడ్ లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ముస్లిం పాత్రలు ఎందుకు రాయరు..?శేఖర్ కమ్ముల కి అనీష్ కురివిల్లి మంచి ఫ్రెండ్, అనీష్ కూడా దర్శకుడుగా ఆవకాయ్ బిర్యానీ అనే సినిమాను చేశాడు. ఈ సినిమాలో కమల్ హీరోగా నటించిన. దీంట్లో కమల్ ముస్లిం వ్యక్తి. ఒక డిగ్రీ ఫెయిల్ అయిన కుర్రోడు ఆటో నడుపుకుంటూ తన డిగ్రీ కోసం కష్టపడుతూ ఉంటాడు. అంతేకాకుండా ఊరు బాగుండాలి అభివృద్ధి జరగాలి అని కోరుకుంటాడు. ఈ సినిమాలో బిందు మాధవి హీరోయిన్ గా నటించింది. ఒక ఈ సినిమా మినహాయిస్తే తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో అసలు హీరోలకు ముస్లిం పాత్రలు ఎందుకు రాయరు అని రీసెంట్ గా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ప్రశ్నలు లేవనెత్తాడు కమల్ కామరాజు.కమల్ కామరాజు ఏమన్నారంటే.. తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోలకు ముస్లిం పేర్లు పెట్టరని వ్యాఖ్యానించారు. ఎందుకు ముస్లిం పేర్లు హీరోలకు పెట్టడం లేదని ప్రశ్నించారు. తమిళ, మళయాలం భాషలలో హీరోలకు ముస్లింల పేర్లు పెడతారని.. ఒక్క తెలుగులోనే రామో.. గీమో అని పెడతారని చెప్పుకొచ్చారు. ఎందుకంటే మన అవగాహన శక్తి అంతే ఉందని ఘాటుగా రెస్పాండ్ అయ్యారు. వీళ్ల అవగాహన శక్తి ఎంత ఉందో.. అంతలోనే సినిమా తీసేస్తారని తెలిపారు. ఒక డబ్బాలో రాళ్లు వేసి.. ఊపుతూ సౌండ్ వస్తుంది కదా అని ఊపుతూనే ఉంటారు. లేదు వేరే డబ్బాలో వేస్తే.. వేరే సౌండ్ వస్తుంది కదా.. అలా ట్రై చేద్దాం అంటే.. ఇక్కడ సౌండ్ వస్తుంది కదా అని అదే డబ్బాలో రాళ్లు వేసి కొడుతూనే ఉంటారని ఉదాహరించారు. హీరోలకు ముస్లింల పేర్లు పెట్టరు కానీ.. సైడ్ క్యారెక్టర్స్‌కి పెడుతుంటారని అన్నారు. తెలుగులో ఎందుకు పెట్టడం లేదంటే ఇక్కడ మాత్రమే రైటర్స్ ఓ వర్గానికి సంబంధించిన వారు ఉన్నారని చెప్పారు. దీంతో ఆయన చేసిన కామెంట్స్ హాట్ డిస్కషన్ కి తెర లేపాయి.సినిమాల్లోకి ఎంట్రీ.. స్వతహా గానే ఇంటీరియర్ డిజైనర్ చెప్పారు.

# అప్పుడే ఓటీటీకి.. అజిత్ లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ ఎందులో.. ఎప్పటి నుంచంటే ఇప్పుడైనా చూస్తారా




గత నెలలో థియేటర్లలోకి వచ్చి తెలుగు ప్రేక్షకులను తీవ్రంగా నిరాశ పర్చిన చిత్రం గుడ్ బ్యాడ్ అగ్లీ తమిళ స్టార్ అజిత్ కుమార్ హీరోగా నటించిన ఈ చిత్రానికి విశాల్‌కు మార్క్ అంటోని వంటి బ్లాక్ బస్టర్ అందించిన అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించగా ప్రముఖ తెలుగు అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. త్రిష కథానాయికగా నటించింది. తెలుగు కమెడియన్ సునీల్, మలయాళ బ్యూటీ ప్రియా ప్రకాశ్ వారియర్ కీలక పాత్రలు చేశారు. ఏప్రిల్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం తమిళ నాట బంపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ కి వచ్చేందుకు రెడీ అయింది.కథ విషయానికి వస్తే.. పెద్ద అండర్ వరల్డ్ డాన్ అయిన ఎ.కె. ఫ్యామిలీ కోసం కొన్ని నేరాలపై అరెస్ట్ అయి చాలా కాలంగా జైల్లో ఉంటాడు. భార్య ఆ విషయాలేవి కుమారుడు విహాన్‌కు తెలియకుండా దాచి పెడుతుంది. ఓ రోజు విహాన్ తండ్రిని చూడాల్సిందే అని బలవంతం చేయడంతో జైల్లో ఉన్న ఏకే కుటుంబాన్ని కలవడం కోసం బయట ఇ ప్రపంచంలో అడుగు పెడతాడు. ఇదే అదునుగా భావించిన ఇతర గ్యాంగులు అప్రమత్తమై ఏకే ఫ్యామిలీని టార్గెట్ చేయగా ఏకే కుమారుడు విహాన్ వాల్లుకు చిక్కుతాడు. ఈ నేపథ్యంలో ఏకే అవతలి గ్యాంగ్స్ నుంచి కుమారుడిని, ఫ్యామిఈని ఎలా రక్షించుకున్నాడు, నాత కక్షలు ఎలా తీర్చుకున్నాడనే కత కథనాలతో ఈ సినిమా సాగుతుంది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656